నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
సోమవారం
1-4-2024
పేజీలు 17
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

## సింహగిరిపై మహా యజ్ఞం అద్భుతం అమోఘం

**స్వామివారి సుదర్శననారసింహ మహా యజ్ఞం విజయవంతం**

**5 వ రోజు దిగ్విజయంగా స్వామి వారి సుదర్శన నరసింహ మహా యజ్ఞం**

**ఇఓ . ఎస్. శ్రీనివాసు మూర్తి -చివరి రోజు కనుల విందుగా శ్రీ సుదర్శన నారసింహ మహా యజ్ఞం -వేదమంత్రాలతో పులకించిన సింహగిరి**

**పరవశించిన భక్తకోటి**



**విశాఖపట్నం, మార్చి 31 మేజర్‌న్యూస్:** భక్త కోటి ఆరాధ్య దైవం, సింహాచలం శ్రీ వరాహాలక్ష్మి నృసింహస్వామి ఆలయంలో 5 వ రోజు శ్రీ సుదర్శన నారసింహ మహా యజ్ఞం అంగరంగ వైభవంగా అద్భుతంగా జరిగింది. ఆదివారం వేలాది మంది భక్తులు యజ్ఞంలో పాల్గొని స్వామి ని వేదర్శించుకున్నారు. ఒక వైపు సర్వాభరణాలతో ఉత్సవ మూర్తులు గోవిందరాజు స్వామి శ్రీదేవి భూదేవి లను ఒక పల్లకిలో6 అధిష్టింపజేసిఓ పల్లకిలో శ్రీ సుదర్శన చక్ర పెరుమాళ్ ను ఉత్తర రాజగోపురం ఎదురుగా ఉన్న యజ్ఞశాలకు తిరువీధిగా తీసుకొచ్చారు మరొక వెతికిపై స్వామివారి ఉత్సవ మూర్తిలను అదిష్టంపజేశారు గోపూజ నిర్వహించారు వేద మంత్రాలతో మృధు మధుర మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తముగా పూజాది కార్యక్రమాలు జరిపించారు. ఆలయ స్థానాచార్యులు టి రాజగోపాల్ తన ప్రవచనాలతో భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు అర్చకులు భక్తులకు గోత్రనామాలతో పూజలు జరిపించి వారికి యజ్ఞ ప్రసాదం, భోజన సదుపాయం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు సుదర్శన నరసింహా మహాయజ్ఞంలో పాల్గొన్నారు యజ్ఞంలో పాల్గొన్న ఉభయ దాతలకు దేవస్థానం తరపున శాలువ రవిక కళ్యాణము లడ్డు అరకిలో పులిహోర ప్రసాదము అప్పన్న స్వామి రాగి ప్రతిమ అందజేశారు ప్రత్యేకంగా భోజనం సదుపాయాలను కల్పించారు భక్తులంతా స్వర్ణ కవచ అలంకరణ లో ఉన్న సింహాద్రినాధుడు ను దర్శించుకుని సేవించుకున్నారు. యజ్ఞం మహా పూర్ణాహుతిలోభక్తులు పాల్గొన్నారు ఆలయ ఈవో ఎస్ .శ్రీనివాస్ మూర్తి ఆధ్వర్యంలో మిగతా 3లో

## భీమిలిలో సైకిలెక్కిన
# వైసీపీ ప్రజాప్రతినిధులు

**ఆలస్యంగా పసిగట్టి పార్టీ నుంచి వేటేయాలని సిఫార్సు**

**-భీమిలి వైసీపీలో ముసలం...రాజు కుంటున్న రాజకీయం**



**విశాఖపట్నం, మార్చి 31, మేజర్‌న్యూస్** :భీమిలి నియోజక వర్గంలో సమీకరణాలు శర వేగంగా మారిపో తున్నాయి. నిన్న మొన్నటి వరకూ వైసీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాస్‌కు అనుకూలం గానే కదిలిన ఆ నియోజక వర్గ మండల, గ్రామ స్థాయి పజాప్రతినిధులంతా ఇప్పుడు సైకిలెక్కేశారు. ఈ విషయాన్ని ఆలస్యంగా పసిగట్టిన వైసీపీ నేతలు ఇప్పుడు వారందరినీ సస్పెండ్ చేయాలంటూ అధిష్టానానికి ఆదివారం ఫిర్యాదు చేశారు. దీంతో ఆ నియోజక వర్గంలో రాజకీయం రసవత్తరంగా మారింది. ఎవరికి వారే యమునా తీరు అన్నట్టుగా వ్యవహరిస్తుండడంతో ముఖ్య నేతలు తల పట్టుకుంటున్నారు. గంటా శ్రీనివాస రావుకు టీడీపీ టికెట్ ఖాయమైన తర్వాతే భీమిలి రాజకీయం మిగతా 2లో

## ఫామ్ లోకి వచ్చిన రిషబ్ పంత్

**-ఢిల్లీ క్యాపిటల్స్ భారీ స్కోరు**

**- 20 ఓవర్లలో 5 వికెట్లకు 191 పరుగులు చేసిన ఢిల్లీ**

**- 32 బంతుల్లో 51 పరుగులు చేసిన పంత్**

**- లక్ష్యఛేదనలో 7 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన చెన్నై**



విశాఖపట్నం, మార్చి 31 మేజర్‌న్యూస్‌రోడ్డు ప్రమాదంలో గాయ పడి దాదాపు 15 నెలల విరామం తర్వాత మళ్లీ మైదానంలో అడుగు పెట్టిన రిషబ్ పంత్ ఇవాళ బ్యాట్ ఝుళి పించాడు. మిగతా 3లో

## ఓటుహక్కు పొందేందుకు
# ఇదే చివరి అవకాశం

**ఏప్రిల్ 1 నాటికి 18 ఏళ్లు నిండినవారంతా అర్హులే -ఈ నెల 14 లోగా ధరఖాస్తు చేయాలి : కలెక్టర్**



**విజయనగరంబ్యూరో, మార్చి 31, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం దేశమంతా ఎన్నికల సీజన్. పార్లమెంటుతోపాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతుండటంతో రాష్ట్రంలో ఎన్నికల వేడి తారాస్థాయికి చేరుకుంది. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించగా, మరికొద్ది రోజుల్లో నోటిఫికేషన్ వెలువడి నామినేషన్ల పర్వం ప్రారంభం అవుతుంది. మనల్ని పరిపాలించే పాలకులను ఎన్నుకొనే సువర్ణావకాశం ఇది. ఈ మహాక్రతువులో మనం మిగతా 2లో

## ప్రజా తిరస్కారంతోనే లోకేష్‌కి
# జెడ్ కేటగిరీ భద్రత

**- మంత్రి బొత్స సత్యనారాయణ**

**ఉత్తరాంధ్ర అభివృద్ధికివిశాఖ గ్రోత్ ఇంజిన్**

**- విశాఖ వైసీపీ ఎం పి అభ్యర్థి జాన్సి**



విశాఖపట్నం, మార్చి 31 మేజర్‌న్యూస్:విశాఖ లాసన్స్ బే కాలనీ లో గల విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గం వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొత్స ఝూన్సీ కార్యాలయంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఎం పి అభ్యర్థి బొత్స ఝూన్సీ సంయుక్త మీడియా సమావేశం ఆదివారం జరిగింది. మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, విశాఖ లోక్ సభ నుంచి తన సతీమణి జాన్సి పోటీ చేస్తున్నారు అని తెలిపారు. సి ఎం జగన్ ఐదేళ్ల పాలనలో హామీలు అన్ని అమలు చేశాం. టీడీపీ మాటలు తప్ప చేతలు లేవు. 25 పార్లమెంట్ స్థానాల్లో టీడీపీ ఎక్కువ టిక్కెట్లు ఓ సి లకు ఇచ్చారు.రాజ్యాధికారం లో బడుగులకు స్థానం ఇవ్వాలి అని కోరారు.టీడీపీ కూటమి అగ్ర వర్ణాలకు మాత్రమే టిక్కెట్లు ఇచ్చారు అని మండి పడ్డారు.జన సేన, బీజేపీ కూడా బీ సి లకు మొండి చెయ్యి చూపారు. వైసీపీ 68 శాతం బీసీ లకే టిక్కెట్లు ఇచ్చారు.ప్రజా స్వామ్యం లోఎవరైనా ఎక్కడేయినా పోటీ చేయొచ్చుఎన్నికల సంఘం ఎన్నికల్లో వాలంటీర్స్ ను భాగస్వామ్యం చెయ్యొద్దు అని చెప్పింది. కానీ,పెన్షన్లు కూడా వాలంటీర్స్ ఇవ్వడానికి వీలు లేదు అని టీడీపీ అధినేత మిగతా 2లో

## మీ ఓటుతో నన్ను
# గెలిపించండి

**- శ్రీకాకుళాన్ని అభివద్ధిలో నెం 1 నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా - జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్**



**శ్రీకాకుళం మార్చి 31, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలోని ప్రజలు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తల ఆశీ స్సులతో తనకు శ్రీకాకుళం నియోజకవర్గ కూటమి అసెంబ్లీ అభ్యర్థిగా అవకాశం లభించిందని, ఇదే ఆదరణ, ఆప్యాయతతో మిగతా 2లో

## 65 వార్డులో కార్పొరేటర్
# అండదండలతోనే అక్రమ నిర్మాణాలు

**-కన్నెత్తి చూడని సచివాలయం, జీవీఎంసీ ప్లానింగ్ అధికారులు**

**-సచివాలయం ప్లానింగ్ సెక్రటరీలకి కాసులు పంట**




**గాజువాక, మార్చి 31 మేజర్ న్యూస్ :**జీవీఎంసీ 65వ వార్డులో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఇటీవల కాలంలో ఈ వార్డులో నిర్మాణాలకు కార్పొరేటర్ అండదండలు పుష్కలంగా ఉన్నాయని వాదన గట్టిగా వినిపి స్తుంది. అందుకు నిదర్శనం ఈ అక్రమ నిర్మాణమే. వార్డు పరిధిమార్వెల్ స్కూల్ కు ఎదురుగా ప్రధాన రహదారికి ఆనుకుని అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా మూడంతస్తుల భవన నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నా ఇటు సచివాలయం సిబ్బంది గాని జీవీఎంసీ సిబ్బంది గాని పట్టించకపోవడం గమనార్హం.స్థానిక కార్పొరేటర్ కు, సచివాలయం, జీవీఎంసీ మిగతా 2లో

## 65 వార్డులో కార్పొరేటర్ అండదండలతోనే అక్రమ నిర్మాణాలు

**మొదటిపేజీ తరువాయి**

పట్టణ ప్రణాళిక అధికారులకు లక్షలాది రూపాయలు అందాయని వాదన కూడా గట్టిగానే వినిపిస్తుంది. ఈ అనధికార నిర్మాణానికి కార్పొరేటర్కు లక్షలాది రూపాయలు ఇచ్చామని బహిరంగనే నిర్మాణదారుడు చెప్పడం మరో విశేషం. కార్పొరేటర్ అండదండలతోనే జీ వీ ఎం సీ అధికారులు ఎవరు ఇటువైపు కన్నెత్తి కూడా చూడకుండా “మామూలుగా “ వ్యవహరిస్తున్నారు.

**లక్షల రూపాయల ప్రభుత్వ సొమ్ము కు గండి పడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.**

వార్డులో ఇటువంటి అక్రమ నిర్మాణాలకు, ప్రభుత్వ స్థలాల కబ్జాలకు కార్పొరేటర్ కొమ్ము కాస్తున్నారు అన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్న . ఈ వార్డులోని హౌస్ కమిటీ భూములు ఎక్కువగా ఉండటం వల్ల నిర్మాణాలకు అనుమతులు రాకపోయినా కార్పొరేటర్ అనుమతులు ఉంటే చాలు ఈ ఒక్క విషయంతో కార్పొరేటర్ లక్షల రూపాయలు దోచేస్తున్నారన్న ఆరోపణలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. జోన్ -6 టౌన్ ప్లానింగ్ అధికారులకు సచివాలయం సిబ్బందికి 65వ వార్డు అంటే ఎనలేని ప్రేమ. అడుగు అడుగుకి అక్రమా నిర్మాణాలు జరుగుతున్న పట్టించుకోక పోవడం పై పలు ఆరోపణలు ఎదుర్కొంటున్నప్పటికీ వార్డులో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోవడంపై పలువురు ప్రశ్నిస్తున్నారు . బహిరంగంగా అక్రమా నిర్మాణదారుడు, స్థలాల ఆక్రణ దారులు నోటి వెంట నేను కార్పొరేటర్ ని కలిసాను” ఆయనే అన్ని చూసుకుంటారు అని గట్టిగా చెపుతున్నారు. ఈ స్లోగన్ కు అర్థమేమిటో అధికారులే చెప్పాలి..? ఎన్నికల కూడా అమలులో ఉండటంతో వార్డు పరిధిలో ఈ అక్రమ నిర్మాణాలకు హద్దు అదుపు లేకుండా పోయింది. సచివాలయం ప్లానింగ్ సెక్రటరీకి వార్డు కార్పొరేటర్ ఇచ్చిన మామూలు, అనధికార కట్టడాలు వల్ల వచ్చే లక్షలాది రూపాయలు వారికి వచ్చే జీతాలు కంటే ఇవి ఎక్కువ అవడంతో కంటే ఇవి ఎక్కువ అవడంతో వార్డులో ఉన్న సచివాలయం ప్లానింగ్ అధికారులు ఎవరి మాట వినడం లేదు. ఈ వార్డుపై వస్తున్న ఆరోపణల పై జీవీఎంసీ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తే మరిన్ని విషయాలు తెలుస్తాయి ఎవరు ప్రజాసంఘాల నాయకులు ప్రజలు అంటున్నారు.

## మీ ఓటుతో నన్ను గెలిపించండి

**మొదటిపేజీ తరువాయి**

మీరు ఓటు వేసి గెలిపించాలని, తాను గెలిచిన తరువాత శ్రీకాకుళాన్ని అభివద్ధిలో నెం 1 నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి గొండు శంకర్ అన్నారు. నగరంలోని ఏడురోడ్ల కూడలిలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జనసేన పార్టీ ఆత్మీయ సమావేశంలో కూటమి అభ్యర్థి గొండు శంకర్ పాల్గొని మాట్లాడారు. రోజురోజుకూ నియోజకవర్గంలోని ప్రజల నుంచి తనకు వస్తున్న మద్దతు చూసి వైసీపీ నాయకులు భయపడుతున్నారని, అందుకే కూటమి నాయకుల, కార్యకర్తల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తోందని అన్నారు. అదే విధంగా తనకు మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, అప్పలసూర్యనారాయణలు తల్లిదండ్రులతో సమానమని వారి ఆశీస్సులు తనకు ఎప్పటికీ ఉంటుందని ఆశిస్తున్నానని స్పష్టం చేశారు. వలస నాయకుల పాలనలో శ్రీకాకుళం పూర్తిగా వెనుకబడి పోయిందని రహదారులు, తాగునీరు, సాగునీరు వంటి కనీస మౌళిక సదుపాయాలకు నోచుకోలేక పోయిందని చెప్పారు. శ్రీకాకుళం-ఆమదాలవలస రోడ్డంతా గోతుల మయంగా మారిందని, ప్రతీరోజూ ప్రజలు ఈ రోడ్డులో ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్టేడియం నిర్మాణానికి నోచుకోక క్రీడాకారుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందన్నారు. అహంకార పూరిత రాజకీయాలను కూకటివేళ్లతో పెకిలించాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యమైందని పేర్కొన్నారు. జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్‌కళ్యాణ్ సుసంకల్పంతో కూటమి ఏర్పడిందని, ఆయన నిర్ణయమే జనసైనికులకు శిరోధార్యమని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైతే ప్రజలకు మంచి జరుగుతుందని ఆశిస్తున్నారని అందుకే వారు కూటమిని స్వాగతిస్తున్నారని వివరించారు. ప్రజలను మభ్యపెట్టేందుకు వైసీపీ నాయకులు మరలా తమను గెలిపించాలని అవినీతి సొమ్ములు పట్టుకొని ప్రలోభాలకు గురి చేస్తారని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. నియోజకవర్గం అభివద్ధి బాటలో నడవాలంటే, ప్రజలకు కనీస మౌళిక వసతులు అందాలంటే గొండు శంకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, జనసేన నియోజకవర్గ నాయకులు చల్లా వెంకటేశ్వరరావు, కోరాడ సర్వేశ్వరరావు, నాయకులు కోరాడ హరగోపాల్, కోరాడ రమేష్, అంబటి లక్ష్మీరాజ్యం, మైలపల్లి నర్సింగరావు, గణగళ్ల మూర్తి, పాండ్రంకి రమేష్ నాయుడు, దొండపాటి నవీన్, మూర్తి, మాధవి, బుర్రి మధు తదితరులు పాల్గొన్నారు

## ఓటుహక్కు పొందేందుకు ఇదే చివరి అవకాశం

**మొదటిపేజీ తరువాయి**

కూడా భాగస్వాములు కావాలంటే, కేవలం ఓటుహక్కును కలిగిఉంటేచాలు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిది. అత్యంత విలువైన, అమూల్యమైన ఓటుహక్కును పొందడానికి ఇప్పటికీ అవకాశాన్ని కల్పిస్తోంది మన ఎన్నికల కమిషన్.

ఏప్రెల్ 1 నాటికి 18 ఏళ్లు నిండినవారంతా అర్హులే

దేశంలో 18 సంవత్సరాలు దాటిన భారత పౌరులందరికీ ఓటుహక్కు కల్పిస్తోందీ మన రాజ్యాంగం. దీనికి ధరఖాస్తు సమర్పించడం ఒక్కటే పౌరులు చేయాల్సిన పని. ఈ ఏడాది ఏప్రెల్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండినవారందరికీ ఓటు హక్కు పొందే అవకాశాన్ని కల్పించారు. వీరంతా ఈ నెల 14వ తేదీలోపల ధరఖాస్తు చేసుకోగలిగితే, త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం లభిస్తుంది. ఆ తరువాత ధరఖాస్తు చేసినా, ఈ ఎన్నికల్లో ఓటు చేసే అవకాశం మాత్రం ఉండదదు. కొత్త ఓటు కోసం, లేదా చిరునామా మార్పు కోసం ఈ నెల 14వ తేదీలోపల వచ్చే ధరఖాస్తులను మాత్రమే పరిశీలించడం జరుగుతుంది. వాటిని పదిరోజుల్లోగా పరిశీలించి, అర్హత ఉంటే ఓటర్ల జాబితాలో చేరుస్తారు. వీరికి మే 13న జరిగే ఎన్నికల్లో ఓటువేసే అవకాశం లభిస్తుంది. ఏప్రెల్ 14 తరువాత వచ్చే దరఖాస్తులను మాత్రం ఎన్నికల తరువాత మాత్రమే పరిశీలిస్తారు. వాస్తవానికి నామినేషన్లను దాఖలు చేసేవరకు ఓటు నమోదుకు ధరఖాస్తు చేసే అవకాశం ఉంది. అయితే వచ్చిన వాటిని పరిశీలించి, జాబితాల్లో చేర్చడానికి పదిరోజుల సమయం పడుతుంది కాబట్టి, ధరఖాస్తు చేయడానికి చివరితేదీ ఏప్రెల్ 14గా నిర్ణయించారు.

**ఎలా ధరఖాస్తు చేయాలి ?**

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ తుదిదశకు చేరుకుంది. ఎన్నికల షెడ్యూల్ కూడా వచ్చేసింది. అందువల్ల ప్రస్తుతం ఆన్‌లైన్ ద్వారానే కొత్తగా ఓటు నమోదుకు, చిరునామా మార్పునకు అవకాశం ఉంది. 18 ఏళ్లు నిండినవారు ఓటర్ హెల్ప్‌లైన్ యాప్, హెచ్‌టిటిపిఎస్‌:// విఓటిఇఆర్‌ఎస్‌. ఇసిఐ.జిఓవి.ఐఎన్ / వెబ్‌సైట్, హెచ్‌టిటిపిఎస్‌://సిఇఓఎఎన్‌డిహెచ్‌ఆర్‌ఏ. ఎన్‌ఐసి.ఐఎన్/ వెబ్‌సైట్ ద్వారా ఫారమ్ 6లో దరఖాస్తు చేయాలి. అలాగే చిరునామా, ఓటు బదిలీ మార్పు కోసం ఫారమ్ 8 ద్వారా ధరఖాస్తు చేయాల్సి ఉంటుంది. వచ్చిన దరఖాస్తులను పదిరోజుల్లో పరిశీలన పూర్తిచేసి, నిర్ణయం తీసుకుంటారు. కొత్తగా ఓటుహక్కు పొందినవారి పేర్లను అనుబంధ జాబితా ద్వారా, అలాగే చనిపోయినవారు, ఆబ్‌సెంటీస్, బదిలీ ఓటర్ల వివరాలను ఏఎస్‌డి జాబితాలో నమోదు చేసి, ఆయా పోలింగ్ కేంద్రాల ప్రిసైడింగ్ అధికారులకు అందజేస్తారు. ఇప్పఇకే ఓటు కోసం దరఖాస్తు చేసి, ఓటుహక్కు పొందిన వారికి ఇప్పటికే ఓటరు గుర్తింపు కార్డులను పంపించడం జరిగింది. మొదటి విడత 81,633, రెండో విడత 6,476 ఎపిక్ కార్డులను వారి చిరునామాకు పంపించారు.

**ఓటు ఉందోలేదో తెలుసుకోవడం ఎలా ?**

ఈ ఏడాది మార్చి 20వ తేదీ నాటికి జిల్లాలో సుమారు 15,47,922 మంది ఓటర్లు ఉన్నారు. కొత్త ఓటర్ల చేర్పింపు కొనసాగుతుండంతో, ఓటర్ల సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తోంది. జాబితాలో మార్పులు, చేర్పులూ కొనసాగుతున్నాయి. అయితే చాలా మందికి తమ ఓటుపై సందేహాలు ఉన్నాయి. తమ ఓటు ఎక్కడ ఉందో తెలుసుకొనేందుకు పలు మార్గాలు ఉన్నాయి. ఎన్నికల కమిషన్ ప్రకటించిన ఓటర్ల జాబితాల్లో తమ పేరును ఆన్‌లైన్ ద్వారా చూసుకోవచ్చు. బూత్‌ల వారీగా కూడా ఓటర్ల జాబితాలను ఇప్పటికే ప్రకటించడం జరిగింది. బిఎల్‌ఓల వద్దనున్న ఓటర్ల జాబితాలో కూడా తమపేరు తనిఖీ చేసుకోవచ్చు. అలాగే కలెక్టరేట్ లోని ఎన్నికల కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ ఫోన్ నంబర్లు 08922-797120, 08922-797124 ను సంప్రదించి తమ ఓటు వివరాలను తెలుసుకొనే అవకాశాన్ని జిల్లా యంత్రాంగం కల్పించింది.

**ఇదే చివరి అవకాశం : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి**

కొత్తగా ఓటుహక్కు పొందడానికి, అర్హత ఉన్నవారంతా ఈ నెల 14వ తేదీలోగా ఓటుకోసం ధరఖాస్తు చేసుకోవాలి. వాటిని పరిశీలించి 10 రోజుల్లో నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. వీరికి మాత్రమే వచ్చే ఎన్నికల్లో కొత్తగా ఓటువేసే అవకాశం లభిస్తుంది. ఓటు వజ్రాయుధం లాంటిది. అర్హత ఉన్నవారంతా ఓటు హక్కు పొందడమే కాకుండా, ఎన్నికల్లో ఖచ్చితంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలిరిల

## ప్రజా తిరస్కారంతోనే లోకేష్‌కి జెడ్ కేటగిరీ భద్రత

**మొదటిపేజీ తరువాయి**

చంద్ర బాబు నాయుడు తప్పు పట్టడం విడ్డూరంగా ఉందనిక్షుద్ర రాజకీయానికి కూటమి శ్రీకారం చుట్టింది. ఎన్నికల కోడ్ కి ముందే డి ఎస్ సి ప్రకటించడం జరిగింది. 6100 టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియకు కోడ్ వర్తించదు అని స్పష్టం చేశారు. కూటమి కోడ్ పేరిట పలు పనులను అడ్డుకోవడం విచిత్రంగా వుంది. దేశంలోమంచి జరిగితేనే ఓటు వేయండి అని చెప్పిన ఏకైక సి ఎం జగన్ అని కొనియాడారు. చంద్ర బాబు నాయుడు వర్గానికి మేలు కోసమే అమరావతిలో రాజధాని డ్రామా ఆడారు. దోపిడీ చేశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ సమస్య కేంద్రం చేతిలో వుంది. ప్లాంట్ రక్షణ పోరాటానికి వైసీపీ సంఘీభావం ప్రకటించారు అని గుర్తు చేశారు. జన సేన ఎందుకు కూటమిలో చేరాల్సి వచ్చింది అని ప్రశ్నించారు. ఇప్పుడు స్టీల్ ప్లాంట్ మీద ప్రజలకు ఏమి సమాధానం చెబుతారు అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారానికి ముందే కూటమి స్టీల్ ప్లాంట్ మీద ప్రకటన చేయాలి అని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజనకు పార్లమెంటు లో ఎవరు మద్దతు ఇచ్చారో ప్రజలు మర్చిపోలేదు. టీడీపీ హయాంలో 14 ఏళ్లు చంద్ర బాబు నాయుడు సి ఎం గా ఉన్నా సంక్షేమం శూన్యం. విశాఖ కు టీడీపీ హయాంలో చేసింది శూన్యం. వైసీపీ హయంలోనే ఫార్మా సిటీ, ఐ టి హబ్ వచ్చాయి అని తెలిపారు. ప్రజల తిరస్కరణ వల్లనే లోకేష్ కి కూడా చంద్ర బాబు నాయుడు లాగా జెడ్ కేటగిరీ భద్రత అవసరం అయ్యింది. తనకు గన్ మెన్ అవసరం లేదు. ఆత్మ రక్షణ కోసమే మూడు పార్టీల కూటమి తయారు అయ్యింది అన్నారు. ఐదేళ్ల కాలంలో ఒక్క డి ఎస్ సి కే ఎందుకు పరిమితం అయ్యారు అని ప్రశ్నించగా, 1998, 2000 ఏళ్లకు గాను 14,760 పెండింగ్ టీచర్ పోస్టుల భర్తీ జరిగింది. అందుకే మిగిలిన 6,100 టీచర్ పిస్తులతో డి ఎస్ సి ప్రకటించడం జరిగింది అన్నారు. వైసీపీ విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్సజాన్సి మాట్లాడుతూ, తాను గతంలో బొబ్బిలి, విజయ నగరం ఎం పి గా పోటీ చేసి విజయం సాధించినట్టు తెలిపారు. తన పుట్టిల్లు శ్రీ హరి పురం అని గుర్తు చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కి విశాఖ గ్రోత్ ఇంజిన్ వంటిది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రయత్నాలు పార్లమెంట్ లో అడ్డుకున్నను అన్నారు. స్టీల్ ప్లాంట్ సామర్థ్యం పెంచాలి ప్రభుత్వ రంగంలో కొనసాగించాలి అని డిమాండ్ చేశారు. విశాఖ లో తూర్పు నౌకా దళం వున్న దృష్ట్యా షిప్ యార్డు కి వర్కింగ్ ఆర్డర్స్ ఎక్కువగా ఇవ్వాలి అని కోరారు. తీర ప్రాంతంలో గల మత్స్య కారులు 50 ఏళ్ల వయసులో ఉపాధికి దూరంగా వుంటారు కాబట్టి, పెన్షన్లు కోసం పార్లమెంట్ లో పోరాటం చేశాను అని గుర్తు చేశారు. విశాఖ అభివృద్ధి కి విజన్ డాక్యుమెంట్ సి ఎం జగన్ విడుదల చేశారు అని గుర్తు చేశారు. కోస్టల్ కారిడార్ ఏర్పాటు జరుగుతుంది. వైఎస్సార్ హయాంలో విశాఖ మెడికల్ హబ్ గా అభివృద్ధి చేశారు. కొత్త వైద్య కళా శాలల నిర్మాణం జరుగుతుంది. విశాఖ పి ఐ టి పరిశ్రమ రంగం అభివృద్ధి చెందింది. రైల్వే జోన్ కలగా మిగిలిపోయిందని విచారం వ్యక్తం చేశారు. కోచ్ ఫ్యాక్టరీ, వోగన్స్ ఫ్యాక్టరీ మంజూరు చేయాలి. బీ హెచ్ పీ వి మూసి వేయ కుండా బెల్ లో విలీనం కోసం కృషి చేశాను. విశాఖ సమస్యలు పార్లమెంట్ లో ప్రస్తావిస్తాను. ఉత్తరాంధ్ర కి విశాఖ కేంద్ర బిందువుగా అభివృద్ధి చేస్తాను అని హామీ ఇచ్చారు. విశాఖను పరిపాలన రాజధానిగా సి ఎం జగన్ అభివృద్ధి చేస్తున్నారు అని కొనియాడారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు కాబట్టి అభివృద్ధి కి కేంద్రం, రాష్ట్రం సహకారం అందించాలి అని కోరారు. చిన్న తరహా పరిశ్రమలు అభివృద్ధి చేయాలి అని కోరారు. మీడియా సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు కూడా పాల్గొన్నారు.

## భీమిలిలో సైకిలెక్కిన వైసీపీ ప్రజాప్రతినిధులు

**మొదటిపేజీ తరువాయి**

శర వేగంగా మారిపో తుండడం గమనార్హం. జడ్పీటీసీ గాడు వెంకటప్పడు, సర్పంచ్ గాడు వెంకట నారాయణ, సచివాలయ కన్వీనర్ గాడు తాతినాయుడు, తాళ్లవలస ఉప అధ్యక్షుడు బుచ్చిరాజు తదితరులంతా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని వైఎస్‌ఆర్‌సీపీ భీమిలి మండల అధ్యక్షులు గాడు శ్రీను తో సహా దాదాపు 28 మంది సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ ఛైర్మన్లంతా సంతకం చేసిన లేఖను పార్టీ అధినేత సీఎం జగన్ మోహన్ రెడ్డికి పంపించారు. ఈ నియోజక వర్గంలోని ఒక్కో మండలంలోనూ వైసీపీ నేతలను టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు తన వైపు తిప్పుకోవడంలో సఫలీకృతులయ్యారు. ఈ కారణంగానే గ్రామాల్లో రాజకీయ రంగులు మారిపోతున్నాయి. టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావుకు ఆ నియోజక వర్గంలోని ప్రతీ గ్రామంలోనూ పలుకుబడి ఉంది. గతంలో ఆ నియోజక వర్గం నుంచి మంత్రిగా ప్రాతినిధ్యం వహించడంతో అక్కడి ఛోటా మోటా నేతలందరికీ గంటా పేరంటే ఓ ప్రత్యేకత ఉంటుంది. అందుకే గంటా ఆ నియోజక వర్గం నుంచి పోటీ చేస్తున్నారనగానే అటోమెటిక్‌గా ఆయన వైపు స్వచ్ఛందంగానో...మరే విధంగానైనా ఆకర్షితులవుతారు. ఆ కారణంగానే గత కొద్ది రోజులుగా భీమిలి నియోజక వర్గంలో రాజకీయ అలజడులు రేగుతున్నాయి. ప్రస్తుత వైసీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు, టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు ఇద్దరూ పూర్వాశ్రమంలో స్నేహితులు కావడంతో ఎవరి పట్టు ఏంటో ఇద్దరికీ తెలిసిందే. అయితే గంటా శ్రీనివాసరావు మాత్రం అవంతిను తేలికగా తీసుకుంటున్నారు. అందుకు అవసరమైన సరంజామాను ముందుగానే సిద్ధం చేసుకుని పట్టుబట్టి మరీ భీమిలి నియోజక వర్గం కావాలని కోరి మరీ ఆ నియోజక వర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఇంటి నుంచే చక్రం తిప్పుతున్న గంటా తీరును చూస్తుంటే టీడీపీ గెలిచేస్తుందన్నట్టుగా ఆ నియోజక వర్గంలో ప్రచారం ఊపందుకుంటోంది. వైసీపీ వేస్తున్న ఎత్తుగడలు ఎక్కడికక్కడ చిత్తు చేయడంలో గంటా వర్గం కాస్త స్పీడుగానే ఉంది.

# గోవిందరావును నేటి పాలకులు ఆదర్శంగా తీసుకోవాలి

**- సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దొరబాబు.**

అనకాపల్లి మార్చి 31, మేజర్ న్యూస్: స్వాతంత్ర సమరయోధుడు, సిపిఐ మాజీ శాసన సభ్యులు కామ్రేడ్ కోడుగంటి గోవిందరావు 101వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దొరబాబు మాట్లాడుతూ నేటి రాజకీయ నాయకులు కోడుగంటి గోవిందరావు ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలనకి వ్యతిరేఖంగా జరిగిన పోరాటంలో పాల్గొని జైలు జీవితం గడిపారన్నారు. సిపిఐ పార్టీ నుండి అనకాపల్లి నియోజీక వర్గానికి 4సార్లు శాసన సభ్యులుగా గెలిచి నీతివంతమైన సేవలు అందించిన మహనీయుడు గోవిందరావునీ నేటి పాలకుల ఆదర్శంగా తీసుకోవాలన్నారు.విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు అనే నినాదంతో జరిగే పోరాటంలో విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం రాజీనామా చేసిన గొప్ప పోరాటయోధుడుగా జిల్లా ప్రజలు కొనియాడుతున్నారని అన్నారు. నేటి



పాలకులు పోరాడి సాధించుకున్న స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయడానికి కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. కూటమి ఎంపి అభ్యర్థి సిఎం రమేష్ ఓట్లు కోసం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై మాయమాటలు, కట్టుకథలు చెప్పే పని ప్రారంభం చేశాడని విమర్శించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై మోడీ ఆడుతున్న నాటకంలో పాత్రధారి బీజీపీ ఎంపి అభ్యర్థి సిఎం రమేష్ అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మాజీ కౌన్సిలర్ తాకాసి వెంకటేశ్వరరావు, కోరీబిల్లి శంకరరావు, నారాలశెట్టి సత్యనారాయణ , విత్తనాల పోతురాజు, చిన్ని, వీరూ యదవ్, రమణ తదితరాలు పాల్గొన్నారు

## మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోవాలి

**- దిశా ఎస్ఐ రాములమ్మ**



అనకాపల్లి, మార్చి 31, మేజర్ న్యూస్: మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో దూసుకుపోవాలని దిశ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాములమ్మ అన్నారు. మండలంలోని బవులవాడ పంచాయతీ, దర్జీ నగర్ కాలనీలో శారదావేలీ డెవలప్మెంట్ సమితి ఆధ్వర్యంలో లూపిన్ ఫార్మా కంపెనీ మహిళలకు శిక్షణ ఇచ్చింది. శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఎస్ఐ రాములమ్మ హాజరై మాట్లాడారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా టైలరింగ్ శిక్షణ ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ప్రతి మహిళ ఆర్ధికంగా తన కాళ్లపై నిలుచోవాలని, భర్త సంపాదనకు తన వంతు ఆర్ధిక సహాయం అందిస్తే కుటుంబ పరిస్థితులు బాగుంటాయని అన్నారు. వంటింటికే పరిమితమైన మహిళ నేడు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని అన్నారు. ఏ మహిళకు అయిన ఏ సమస్య ఉన్న తమకు తెలియపరచాలని, జిల్లా పోలీస్ మీ భద్రతే మా భాద్యతని అండగా ఉంటుందని అన్నారు. అనంతరం శిక్షణ పూర్తి చేసిన 60 మహిళలకు సర్టిఫికెట్ లు అందచేసారు. ఈ కార్యక్రమంలో లూపిన్ కంపెనీ ప్రతినిధి రాజేష్ కేటీ, సంస్థ హెచ్ ఆర్ మేనేజర్ శ్రీనివాసరావు, కార్యదర్శి జోగినాయుడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫామ్ లోకి వచ్చిన రిషబ్ పంత్

మొదటిపేజీ తరువాయి

విశాఖలోనిఏసీఏ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్ జరుగుతోంది. టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 191 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది.ఓపెనర్లు పృథ్వీ షా (43), డేవిడ్ వార్నర్ (52) తొలి వికెట్ కు 93 పరుగులు జోడించి శుభారంభం అందించగా, కెప్టెన్ రిషబ్ పంత్ దూకుడుగా ఆడుతూ అర్థం సెంచరీ పూర్తి చేసుకున్నాడు. పంత్ 32 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సులతో 51 పరుగులు సాధించాడు. పతిరణ బౌలింగ్ లో భారీ షాట్ కు యత్నించి గైక్వాడ్ కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. మిచెల్ మార్ష్ 18 పరుగులు చేశాడు. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లలో పతిరణ 3 వికెట్లు తీయగా, ముస్తాఫిజూర్ రెహ్మాన్ 1, రవీంద్ర జడేజా 1 వికెట్ తీశారు. అనంతరం, 192 పరుగుల విజయలక్ష్యంతో బరిలో దిగిన చెన్నై సూపర్ కింగ్స్ 7 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఢిల్లీ క్యాపిటల్స్ పేసర్ ఖలీల్ అహ్మద్ అద్భుతంగా బౌలింగ్ చేసి సీఎస్కే ఓపెనర్లు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (1), రచిన్ రవీంద్ర (2)లను సింగిల్ డిజిట్ స్కోరుకే అవుట్ చేశాడు. ప్రస్తుతం చెన్నై స్కోరు 5 ఓవర్లలో 2 వికెట్లకు 23 పరుగులు. అజింక్యా రహానే (11 బ్యాటింగ్), డారిల్ మిచెల్ (6) క్రీజులో ఉన్నారు. చెన్నై సూపర్ కింగ్స్ విజయం సాధించాలంటే ఇంకా 90 బంతుల్లో 169 పరుగులు చేయాలి. చేతిలో 8 వికెట్లున్నాయి

## సింహగిరిపై మహా యజ్ఞం అద్భుతం అమోఘం

మొదటిపేజీ తరువాయి

ఆలయ ఉద్యోగులు భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించారు. అర్చక పరివారం, వేద పండితులు అధ్యాపకులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొని స్వామిని దర్శించి కున్నారు.

## గెలుపే లక్ష్యంగా భరత్ బైక్ ర్యాలీ.



అనకాపల్లి, మార్చి 31, మేజర్ న్యూస్: అనకాపల్లి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ అనకాపల్లి మండలం వేట జంగాలపాలెం గ్రామంలో బొట్టు యాకోబు ఆధ్వర్యంలో సుమారు 120 బైకులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెదిశెట్టి గోవింద, జిల్లా కో ఆర్డినేటర్ పలక రవి, గ్రామ సర్పంచ్ గున నాగరాజు, గ్రామ పార్టీ నాయకులు పడాల ఈశ్వరరావు, గుమ్మాల శ్రీను, సాలపు శంకర శ్రీను, పడాల గంగరాజు, బోద్దపు సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అద్వానీ. . .అఖండ భరత జాతి మెచ్చిన మహా మనీషి

**ఆయన నిబద్ధత నేటి తరానికి ఆదర్శం: ఆడారి కిషోర్ కుమార్**



విశాఖపట్నం, మార్చి 31, మేజర్న్యూస్: లాల్ కిషన్ అద్వానీ, ప్రపంచానికి పరిచయం చేయనక్కరలేని వీరు అఖండ భరత జాతి మెచ్చిన మహా మనీషి అని తెలుగుదేశం నాయకులూ ఆడారి కిషోర్ కుమార్ తెలిపారు. ఆదివారం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వయంగా అద్వానీ ఇంటికి వచ్చి ఈ పురస్కారాన్ని అందించడం ఆయనపట్ల జాతికి ఉన్న గౌరవం తెలియచేస్తోందన్నారు. భారత స్వాతంత్ర్యానికి పూర్వమే పాకిస్తాన్ లోని లాహెూర్ లో జన్మించిన అద్వానీ, భారత్ లోనే తన సంపూర్ణ జీవితాన్ని గడిపారన్నారు. జనసంఘ్ వ్యవస్థాపకుల్లో ఒకరు గా ఉండి, హిందూ జాతిని మేలుకొలిపేందుకు దేశ వ్యాప్తంగా రామ రథయాత్ర చేపట్టారన్నారు. దక్షిణాది లో అడుగు పెడితే అరెస్ట్ చేయిస్తామని తెలుగు రాష్ట్రాలు ప్రకటించినా విజయవంతంగా యాత్ర పూర్తిచేసిన ధైర్యశాలి అన్నారు. తదనంతరం 1980 లో ఏర్పడిన భారతీయ జనతా పార్టీ కి కేవలం 2 ఎంపీ సీట్లు మాత్రమే ఉన్న స్థాయి నుంచి నేడు 370 సీట్ల సంఖ్యా దాటందుకు సిద్ధంగా ఉండేలా పార్టీని తీర్చిదిద్దిన ఘనత అద్వానీదేనన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులూ వీరి సలహాలు సంప్రదింపులు చేసి, తమ కార్యాచరణకు మెరుగులు దిద్దుకున్న వారేనన్నారు. అలాంటి నాయకులూ నేడు 98 ఏళ్ళ వయసు పైబడడంతో వయోభారంతో ఉన్నందున భారత రాష్ట్రపతి నేరుగా వారి ఇంటికి వెళ్లి ఈ అవార్డు ని అందించడం అందరికి ఆనందం కల్గించిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ విభజన సమయంలో బిల్లు సరిగ్గా లేదని, దాన్ని సరిదిద్దామని చెప్పిన ఏకైక నేత అద్వానీ యేనన్నారు. నేటి తరం రాజకీయ ప్రతినిధులు అద్వానీ నుంచి ఒక నిబద్ధత నేర్చుకోవాలని ఆడారి కిషోర్ పిలుపునిచ్చారు. సమైక్య ఆంధ్ర ఉద్యమాల సమయంలో ఢిల్లీ వెళ్లిన సందర్భాల్లో అద్వానీ ని దర్శించడం తమ పూర్వ జన్మ సుకృతం అన్నారు

## పిల్లలని తల్లిదండ్రులు బాధ్యతగా పెంచాలి

**విద్యా సంస్థలు పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలి**




భీమునిపట్నం, మార్చి 31, మేజర్ న్యూస్ : శశి సంగివలస క్యాంపస్ నందు ఆదివారం 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు పరీక్ష రాసిన విద్యార్థిని విద్యార్థుల కొరకు ఐ. ఐ. టి., నీట్ విద్యపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదసకు రాష్ట్ర వ్యాప్తంగా 5000 మంది తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సదస్సులో శశి విద్యా సంస్థలు చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ 44 సంవత్సరాలుగా విద్య రంగం తమ సంస్థలు గల అనుభవంతో 2018 నుండి వైజాగ్ క్యాంపస్ నుండి సాధిస్తున్న విజయాలను, ఆ విజయాలకు కృషి చేస్తున్న తమ విద్యా ప్రణాళిక, అంకితభావం గల అధ్యాపకు బృందంతో సాధిస్తున్న ఫలితాలు గురించి వివరించారు. శశి విద్యా సంస్థల వైస్ ఛైర్మెన్ మేకా నరేంద్ర కృష్ణ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల అభిరుచులపై అవగాహన ఉండాలి అన్నారు. వారి ఇష్టానుసారం వారు ఏ కోర్స్ లలో రానిస్తారో గమనించి వారిని ఆ గ్రూపులో చేర్పించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలు బాధ్యతలు స్వీకరిస్తే, విద్యా సంస్థలు వారి భవితను తీర్చిదిద్దుతుందన్నారు. ఈ కార్యక్రమం లో శశి సెక్రటరీ %ద% కరెస్పాండెంట్ మేకా క్రాంతి సుధ, డైరెక్టర్ బూరుగుపల్లి రాధారాణి, తల్లిదండ్రులు భాగ్యలక్ష్మి, మరియు లక్ష్మి లు తమ పిల్లలు శశి విద్యాసంస్థల ప్రోత్సాహంతో ఏ విధంగా ర్యాంక్ లు సాధించారో వివరించారు. క్యాంపస్ ఇంచార్జ్ వి. శ్రీనివాసరెడ్డి విద్యా ప్రణాళికను వివరించారు.

## వృద్ధులు,వికలాంగులను ఇబ్బందులకు గురి చేయడం దుర్మార్గం

**- వలంటీర్లపై చంద్రబాబు, దత్తపుత్రుడి కుట్రలు సిగ్గు చేటు- చంద్రబాబుకు వృద్ధులు, వికలాంగుల ఉసురు తగలక తప్పదు - మాడుగుల వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి ఈర్లె అనురాధ ధ్వజం**



దేవరాపల్లి, మార్చి 31 మేజర్ న్యూస్ : వలంటీర్లను ఫించన్లు పంపిణీ చేయకుండా అడ్డుకొని వృద్ధులు, వికలాంగులను ఇబ్బందులకు గురి చేయడం అత్యంత దుర్మార్గమని మాడుగుల వైఎస్సార్సీపీ అసెంబ్లీ అభ్యర్థి ఈర్లె అనురాధ మండిపడ్డారు. నిమ్మగడ్డ రమేష్ ద్వారా చంద్రబాబు ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాయించి వలంటీర్లుతో ఫించన్లు పంపిణీ చేయకుండా నిలిపివేయంచడంపై ఆమె ఘాటుగా స్పందించారు. ఈ మేరకు తారువలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతీ గడపకు చేరుస్తున్న వలంటీర్ వ్యవస్థపై చంద్రబాబు, దత్తపుత్రుడు, పచ్చ మీడియా నీచ రాజకీయాలు చేయడం సిగ్గు చేటన్నారు. పచ్చ మూక అరాచకాలను రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని, తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. స్వచ్ఛంధ సంస్థ, మేధావి ముసుగులో నిమ్మగడ్డ రమేష్ చంద్రబాబు ప్రయోజనం చేకూర్చడమే ధ్యేయంగా ఎన్నికల కమిషన్కు పిర్యాదు. చేస్తున్నారన్నారు. నిస్వార్ధంగా సేవలందిస్తున్న వలంటీర్లపై కక్షపూరితంగా వ్యవహరించడంపై రాష్ట్ర ప్రజలు ఛీత్కరించుకుంటున్నారన్నారు. ఇంటి వద్ద ఫించన్ల పంపిణీని అడ్డుకున్న చంద్రబాబుకు వృద్ధులు, వికలాంగులు ఉసురు ఖచ్చితంగా తగులుతుందని ఆమె విమర్శించారు. ఇప్పటికైనా ఈసీ తన నిర్ణయాన్ని పునరాలోచన చేసి వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని ఆమె కోరారు

**IN THE HONOURABLE COURT OF M.A.CT/1st ADDL. DISTRICT COURT, VIZIANAGARAM**
**M.O.P.319/2023**

Between:
Seela Ramu & another .....Petitioners
And
S.Manmadha Rao & another
....... Respondents

**NOTICE**

**Respondent No.1**
S.Manmadha Rao, S/o Kurmayya, D.No.1-2/2, Venkampeta village, Palakonda post, Srikakulam Dist.

Take notice that the above petition filed by the petitioners against you and another claiming compensation for the death caused to the deceased in a motor vehicle accident is posted to **26.04.2024** for your appearance. You are hereby directed to appear before the above court on the above date by **10.30 a.m.** either in person or through an advocate failing which the matter will be heard in exparte.

**K.R.DASARADHI**
Advocate for the Petitioner
VIZIANAGARAM

17వ సూర్య
శ్రీకాకుళం

# 29మద్యం సీసాలు స్వాధీనం

**రేగిడి, మార్చి 31, మేజర్‌న్యూస్:** మండలం మజ్జి రాముని పేట జంక్షన్ వద్ద రేగిడి పోలీసులు ఆదివారం ఒక వ్యక్తి నుంచి 29మద్యం సీసాలు పట్టుకున్నారు.ఎన్నికల కోడ్ సందర్భంగా ఎస్ ఐ శ్రీనివాసరావు రోజూ నిఘా వేస్తున్న నేపథ్యంలో ఆదివారం 29మద్యం సీసాలతో పట్టుబడ్డారు.

ఈ మేరకు ఎస్ ఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి ఓటుతో మద్దతు ఇవ్వండి

### టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, మార్చి 31, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని కొత్త వీధి, నాయుడు వీధి, భవానిపురం, భైరాగివీధి ప్రాంతాలలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణమూర్తి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింట ప్రచారంలో రాష్ట్ర అభివృద్ధికి మీ ఓటుకు మద్దతు ఇవ్వండని, చంద్రబాబు పాలనతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవడానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ, సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ రమణమూర్తి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ బలగ ప్రవీణ్ కుమార్, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అచ్చం నాయుడుకు మాతృవియోగం



**శ్రీకాకుళం, మార్చి 31, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్య క్షులు కింజరాపు అచ్చన్నాయుడు మాతృమూర్తి, పార్లమెంట్ సభ్యులు కిం జరాపు రామ్మోహన్ నాయుడు నాన్నమ్మ శ్రీమతి కలావతమ్మ ఆదివారం (31.03.2024) మద్యాన్నం 2:30 గంటలకు స్వర్గస్తులైనారు. సోమవారం (01.04.2024) ఉదయం 8:00 గంటలకు నిమ్మాడ గ్రామంలో దహన సంస్కారాలు నిర్వహిస్తారు.

## మొదటి ఓటు ఫర్ సి.బి.ఎన్



**సారవకోట, మార్చి 31, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం సారవకోట పార్టీ కార్యాలయంలోమొదటి ఓటు ఫర్ సీబీయన్ అనే కార్యక్రమంలో భాగంగా జలుమూరు, సారవకోట మండల 18 సంవత్సరాలు నిండి 24 సంవత్సరాలు వయస్సు గల మొదటి ఓటు హక్కు పొందిన యువతి, యువకులు సమావేశం నిర్వహించి రాష్టంలో గల పరిస్థితులు, మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు యొక్క రాజకీయ అనుభవం మరియు టీడీపీ పార్టీ చేశిన అభివృద్ధి –సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ ప్రస్తుత వైసీపీ జగన్ రెడ్డి చేస్తున్న అరాచక పాలనాను వివరించిన పాల్గొన్న పార్లమెంట్ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు శాసన సభ అభ్యర్థి బగ్గు రమణమూర్తి ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిటీ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ యువ నాయకులు, బగ్గు సునీల్,సోషల్ మీడియా కన్వీనర్ బగ్గు అర్చన మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ వెలమల రాజేంద్ర నాయుడు, టీ ఎన్జి ఎస్లా యఫ్ అధ్యక్షులు బలగ ప్రహర్ష ,సీనియర్ నాయకులు సాదు చిన్నికృష్ణం నాయుడు ముకల్ల చిన్నయ్య మాస్టారు ఐటీడీపి కన్వీనర్ సురవరపు తిరుపతి రావు, దుంగ స్వామి బాబు ముఖ్య నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## అమ్మో హొటల్ భోజనం! యజమానుల మాయాజాలం

**- నాణ్యతలేని వంటకాలతో ఆరోగ్యం ఏమవుతుందో!**
**- నాణ్యతా ప్రమాణాలు పాటించని హొటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు**

**నరసన్నపేట, మార్చి 31, మేజర్‌న్యూస్:** నోరూరించే రుచికరమైన ఆహార పదార్థాలు తిందామని హొటల్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, రోడ్ సైడ్ బండ్లను ఆశ్రయిస్తున్న వారు అనారోగ్యం పాలవుతున్నారు. నిర్వాహకులు నాణ్యతకు పాత్ర ఇస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించవలసిన అధికారులు అటువైపే దృష్టి సారించడం లేదు. ప్రజా ఆరోగ్యం దెబ్బతింటుంది. నాణ్యతలేని ఆహార పదార్థాలతో వంటకాలు తయారుచేసి అధిక ధరలకు విక్రయించి దర్జాగా సొమ్ములు చేసుకుంటున్నారు. రోజుల తరబడి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలకు రకంకాల కలర్స్ సాసులు వినియోగించి కంటికి ఇంపుగా కలర్ ఫుల్ గా తయారు చేసి సరఫరా చేస్తున్నారు. శుభ్రతను గాలికి వదిలేసారు. పట్టణంలోని హొటల్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు రోడ్ సైడ్ బండ్లపై వ్యాపారాలను నిర్వహించేవారు, హొటల్స్ డాబాలు చికెన్ మటన్ వంటి మాంసాహారాలు వినియోగంలో 80 శాతం వరకు నిబంధనలకు పాతరేస్తున్నారు. నాణ్యతలేని ఆహార పదార్థాల కారణంగా మాంసాహార ప్రియులుఅనారోగ్యం పాలవుతున్నారు. నరసన్నపేట పట్టణంలో ఉన్న అన్ని హొటల్స్ లోను వాణిజ్య సిలిండర్ల వాడకం అసలే లేదు. ఒక అవసరాలకు ఉపయోగించే వినియోగదారుల సిలండ ర్లను వినియోగిస్తున్నారు. ఏది ఏమైనా వ్యాపారులకు కొమ్ము కాస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడు కుంటున్న అధికారు లు ఇప్పటికైనా స్పం దించి దాడులు నిర్వ హించా లని విజ్ఞప్తి చేస్తు న్నారు పట్ట ణంలో



రోడ్డు పక్కనే మాంసం విక్రయం నరసన్నపేట పట్ట ణంలో మాంసం విక్రయదారులు రోడ్డు పక్కన విక్రయాలు చేస్తూ నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు ఇచ్చారు. రోడ్ సైడ్ కాలువ ప్రక్కన నాణ్యతలేని మాంసాన్ని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పర్యవేక్షించవలసిన అధికారులుకేజీ మాంసంతో సరిపెట్టుకుంటున్నారు. మాంసం విక్రయించే కబేలాలు లేకపోవడంతో గొర్రెల మేకల ఆరోగ్యంతో సంబంధం లేకుండా కొన్నిసార్లు చనిపోయిన వాటిని కూడా విక్రయించేఘనులు వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. ఏదేమైనా సగటు వినియోగదారుడు భారీగా మోసపోవడం మాత్రం జరుగుతూనే ఉంది. వినియోగదారులను, ప్రజా ఆరోగ్యాన్ని పర్యవేక్షించవలసిన వారు మాత్రంనిమ్మకు నీరుఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

## పదవీ విరమణ పొందిన సహాయ సంచాలకులు

### ఐ.ధర్మారావుకు ఆత్మీయ సత్కారం

**శ్రీకాకుళం, మార్చి 31, మేజర్‌న్యూస్:** జిల్లా చేనేత జౌలు శాఖ కార్యాలయంలో సహాయ సంచాలకులుగా పనిచేసి పదవీ విరమణ పొందిన ఐ.ధర్మారావుకు సహచర ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఆదివారం ఉదయం హొటల్ గ్రాండ్ లో 29 సం. రాలు చేనేత మరియు జౌలు శాఖలో పనిచేసి నేడు పదవీ విరమణ పొందుతున్న ఐ. ధర్మారావు దంపతులకు అధికారులు, సిబ్బంది, చేనేత సంఘాల సభ్యులు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సత్కారం జరిగింది. ఈ సందర్భంగా చేనేత మరియు జౌలు శాఖ రాజమహేంద్రవరం ఆర్.జె.డి ధనుంజయ్ రావు, ఆర్.జె.డి రాజారావు, కాకినాడ సహాయ సంచాలకులు పెద్దిరాజు, విజయనగరం సహాయ సంచాలకులు మురళీ, జిల్లా పౌర సంబంధాల అధికారి బాల మాన్ సింగ్, ఆప్కో జి.ఎమ్ సోమేశ్వర రావు, ఇతర అధికారులు సహెూద్యోగులు వారు సర్వీసులో చేసిన సేవలు గురించి తెలియజేశారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ అనేది సహజమని వారి సర్వీసులో ఉండగా చేసిన సేవలు సహ ఉద్యోగులకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. పదవీ విరమణ పొందుతున్న ఐ.ధర్మారావు మాట్లాడుతూ 1995 సం.లో హైదరాబాద్ లో విధుల్లో చేరడమైనదని. 2018 సంవత్సరంలో అమరావతి పదోన్నతి పై



రావడం జరిగిందని అనంతరం సహాయ సంచాలకులుగా 2022 సంవత్సరంలో పదోన్నతిపై శ్రీకాకుళంలో విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జిల్లాలో సహాయ సంచాలకులుగా విధులు నిర్వహించడం చాలా ఆనందాన్ని కలిగించిందన్నారు. మనం మంచి చేస్తే మనల్ని ఎప్పుడు గుర్తు పెట్టు కుంటారని తెలిపారు. అలాగే నేను చేసిన సర్వీస్ లో నా పై అధికారులు, సహెూద్యోగులు నావిధుల నిర్వహణకు అన్నివిధాల సహాయ సహకారాలు అందజేశారన్నారు. ఈ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో స్నేహితులు, కుటుంబ సభ్యులు చేనేత సంఘాల నాయకులు, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల అధికారులు సిబ్బంది, డిఓలు, ఎడిఓలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కలమటకు చంద్రబాబు పిలుపు

### హుటాహుటిన హైదరాబాద్ పయనం

**కొత్తూరు, మార్చి 31, మేజర్‌న్యూస్:** పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ కు పార్టీ అధినేత చంద్రబాబు నుంచి పిలుపు వచ్చింది. హైదరాబాద్ రావాలని వర్తమానం అందడం తో కలమట, ఆయన అనుచరులుతో ఆదివారం హుటాహుటిన హైదరాబాద్ బయలు దేరివెళారు. నియోజకవర్గం లో గల ఐదు మండలాల నుంచి ముఖ్య నేతలు తరలి వెళ్లారు. కొత్తూరు మండల నుండి చింతాడ కోటేశ్వరరావు, ఆగతముడి అరుణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు పొత్తర కొండ మోహనరావు , కర్లెమ్మ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్ దాసు నాయుడు, టోంపల తిరుపతిరావు కలమట వెంట వెళ్లారు. మామిడి గోవిందరావు కు టిక్కెట్ ఇచ్చిన తర్వాత మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ పార్టీ తిరుగు బాటు చేశారు. రెండు సార్లు మాతల , నివగాం లలో తమ అనుచరులతో సమావేశాలు ఏర్పాటు చేసి టిక్కెట్ పై పునరాలోచించాలని , లేనట్లైతే కార్యకర్తలు అభీష్టం మేరకు ఇండిపెండెంట్ గా పోటీచేస్తానని కలమట ప్రకటించారు. ఆ తర్వాత చంద్రబాబు దూత శ్రీనివాస రెడ్డి వచ్చి కలమట తో చర్చలు జరిపారు. ఐతే కలమట వాదనలు విన్న పరిశీలకుడు మీ వాదనలు చంద్రబాబు కు విన్పిస్తామని, అవసరమైతే హైదరాబాద్ రావల్సిఉంటుందని చెప్పి వెళ్లిపోయారు.ఆ తర్వాత తనకు జరిగిన అన్యాయం పై ప్రజలకు తెలియజేస్తానని నియోజకవర్గంలో ప్రచారం చేపట్టారు. మెలియాపుట్టి యల్ యన్ పేట మండలాలో చేపట్టిన ప్రచారం మంచి స్పందన వచ్చింది.ఈ సమయంలో చంద్రబాబు నుండి వర్తమానం రావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఐతే అభ్యర్థి మార్పు కావాలని కోరుతారా, లేదా సమన్వయం చేస్తారు అన్నది విషయం సర్వత్రా వ్యక్తమౌతోంది.

సూర్య
పార్వతీపురం

# ప్రచార జోరు పెంచిన తెలుగుదేశం పార్టీ

**- నాయకులకు పట్టణంలో జననీరాజనం**

**- అభ్యర్థి విజయ చంద్రకు సాదర స్వాగతం**



**పార్వతీపురం, మార్చి 31, మేజర్‌న్యూస్:** ఎన్నికల సమీపిస్తున్న వేళ పార్వతీపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తన కూటమి పార్టీలైన జనసేన భాజపాలతో కలిసి ఎన్నికల ప్రచార హోరును పెంచింది. రోజులో మూడు పూట్ల నియోజకవర్గం నలుమూలల ముందస్తు ప్రణాళిక ప్రకారం మండలాల్లోనూ మున్సిపాలిటీ పరిధిలో పార్టీ ప్రచారాన్ని కొనసాగిస్తూ ప్రజల మద్దతును కూడగట్టేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేస్తుంది. అందులో భాగంగా ఆదివారం సాయంత్రం పట్టణంలోని నాలుగో వార్డు పరిధిలోని నలువీదులుమూలల సుడిగాలి పర్యటన చేపట్టి ఇంటింటా తెలుగుదేశం పార్టీ అధినాయకులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లో వివరిస్తూ రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ కోటమి అధికారంలోకి వస్తే అన్ని కుటుంబాలకు సమన్యాయం జరుగుతుందని యాడాదిలో మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగాను మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి కల్పిస్తామని అలాగే 45 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు ఏడాదిలో 15 వేల రూపాయలు ఆసరాగా అందిస్తామని ఇంట్లో ఎంతమంది పిల్లలు చదివిన వారి చదువుల నిమిత్తం ఒక్కొక్కరికి 15000 రూపాయలు చొప్పున విద్యా కానుక అందించనున్నట్లు సరాసరిన సంక్షేమ పథకాల రూపంలో ప్రతి ఇంటికి ఏడాదికి లక్ష పైబడి ఆర్థిక విసలపాటు కలిగే విధంగా చర్యలు చేపడతామని మరింత ముఖ్యంగా సంపద సృష్టించడంతో సంక్షేమ పథకాల అమలు చేయడం జరుగుతుందని రాష్ట్రాన్ని దివాలా కోరుతనాన్ని చేర్చిన జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అడుగడుగునా కూటమి నాయకులకు అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికి హారతులు ఇస్తూ తెలుగుదేశం పార్టీ పట్ల నాయకుల తీరు పట్ల తమ అభిమానాన్ని చాటుకు న్నారు. ఇప్పటికే రాష్ట్రంలో అధికార పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మూలం గా నష్టపోయామని మరో మారు అదే తప్పు చేసే పరిస్థితి లేదని ప్రజలంతా తెదేపా నాయకులు చెప్పడంతో ఆనందపడటం నాయకుల వంతయ్యింది. ఆదివారం నాటి కార్యక్రమాన్ని మజ్జి సోదరులు వెంకటేష్ కృష్ణమోహన్ కౌన్సిలర్ సభ్యులు తాతపూడి వెంకటరమణ కోరాడ నారాయణరావు పార్టీ నాయకులు భాను ప్రసాద్ గొట్టాపు వెంకట్ నాయుడు గంటా శ్రీనివాసరావు లతోపాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు శ్రేణులు పాల్గొనగా కార్యక్రమం ఆధ్యాంతం విజయవంతంగా ముగిసింది.

# ఎమ్మెల్యే పుష్పశ్రీవాణిని కలిసిన ఎంపీ అభ్యర్థిని

**- సమిష్టి కృషితో విజయకేతనం సాగిద్దాం**

**- డాక్టర్ శెట్టి తనూజ రాణి**



**పార్వతీపురం, మార్చి 31, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల అందరము కలిసి సమిష్టి కృషితో ముందుకు పోయి మరో మారు రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో అధికారాన్ని చేతికించుకుందామని అరకు పార్లమెంటు వైఎస్ఆర్సిపి అభ్యర్థిని డాక్టర్ శెట్టి తనూజా రాణి పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం గురుపార్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీ వానిని మర్యాదపూర్వకంగా ఆమె స్వగృహంలో కలిసి సంఘీభావాన్ని ప్రకటిస్తూ నియోజకవర్గం నుండి పూర్తి స్థాయిలో ఎంపీ అభ్యర్థిత్వానికి తమ వంతు మద్దతు పలకాలని గౌరవపూర్వకంగా అభ్యర్థించారు. అలాగే ఎన్నికల నాట చేపట్టాల్సిన కార్యాచరణ పై ఇరువురు కాసేపు మాట్లాడి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోల్ మేనేజ్మెంట్ ఇతరత్రా వ్యవహారాలపై కోలంక చర్చించడం జరిగింది. ముందుగా పుష్పశ్రీవాణి ఎంపీ అభ్యర్థి తనుజారాన్ని సాదరంగా స్వాగతించి సత్కరించారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని అందుబాటులో ఉన్న క్యాడర్ను ఆమెకు పరిచయం చేసి రాబోయే ఎన్నికల్లో సంపూర్ణ స్థాయిలో మద్దతు తెలుపుతూ గెలుపుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే తో పాటు వైఎస్ఆర్సిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు అందవరపు కోటేశ్వరరావు ఇతర నాయకులు ఉన్నారు.

# దొంగలే నాయకులుగా.. ప్రజలే దోషులుగా..

**- భాజపాలో సీట్ల సర్దుబాటు అంతా అయోమయం**

**- నిజమైన ఎస్టిలకు పార్టీలో మొండి చెయ్యి**



**పార్వతీపురం, మార్చి 31, మేజర్‌న్యూస్:** అరకు పార్లమెంటు పరిధిలో గత 30 ఏళ్లుగా దొంగలే నాయకులుగా ప్రజలే దోషులుగా మిగిలిపోయారని ఏ పార్టీలో కూడా నిజమైన గిరిజనులకు న్యాయం జరగడం లేదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలుగా పురందేశ్వరి బాధ్యతలు చేపట్టిన నాటినుండి వరుసకు బావ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేయడానికి పనులు చేశారు తప్ప పార్టీలో నాయకులకు న్యాయం చేయలేదని ఆరోపించారు. ఆదివారం సాయంత్రం విలేకరులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి బిజెపి నాయకత్వంపై ఘాటైన విమర్శలు చేశారు. ఆయన మాట్లాడుతూ అరుకు ఎంపీ స్థానానికి కొత్తపల్లి గీతను ప్రకటించడంతోనే నిజమైన గిరిజనులకు అన్యాయం జరిగిందని ప్రకటన దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. ఆమెపై ఆర్థికపరమైన కేసులు ఆరోపణతో పాటు నకిలీ ఎస్టి అన్న కేసులు ఉన్నాయని వాటిపై పూర్తి నిర్ధారణ కాకుండా ఎంపీ టికెట్ ఎలాగా కేటాయించారని ప్రశ్నించారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో మోసపోయి న్యాయం జరుగుతోంది గంపెడు ఆశతో భారతీయ జనతా పార్టీలో చేరితే ఇక్కడ కూడా అదే పరిస్థితి తలెత్తిందని గత 15 నెలలుగా పార్టీని నమ్ముకుని ఉన్న తమలాంటి నిజాయితీగల నాయకులకు గౌరవం దక్కలేదని ఆరోపించారు. పార్టీ అగ్రనేతుల నిర్వాకంతో విసిగిపోయామని భవిష్యత్తులో ఏమి చేయాలో ఆలోచించుకుంటానని అన్నారు. ఆయనతోపాటు ఆదివాసీ సంక్షేమ సంఘం నాయకులు గిరిధర్ గండి మురళీమోహన్రావులు ఉన్నారు.

# చదవడం మాకిష్టం

**- గ్రంథాలయ నిర్వాహకులు మధు సూదనరావు ఆధ్వర్యంలో కార్య క్రమం**

**- అధిక సంఖ్యలో పాల్గొన్న పాఠకులు**



**గరుగుబిల్లి, మార్చి 31, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మి ఆదేశాల మేరకు ఆదివారం చదవ డం మాకిష్టం కార్యక్రమంను నిర్వ హించారు. స్వామి వివేకానంద ప్రవచనములు మరియు ఆయన జీవిత చరిత్ర మొదలగునవి విద్యా ర్థులకు తెలియజేశారు. ఈసందర్భం గా శాఖా గ్రంథాలయం నిర్వాహకు లు నల్ల మధుసూదనరావు మాట్లా డుతూ గ్రంధాలయాల్లో విద్యార్థు లకు ఎంతో ఉపయోగపడే పలు రకాల పుస్తకాలను సిద్ధం చేశామని వీటిని చదువుకోవాలని కోరారు. పోటీ పరీక్షలకు ఉపయో గపడే పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గ్రంథాలయ ములో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించడంతో పాటు విద్యా ర్థులకు చదువుపై ఆసక్తి కలిగించేలా పలుకార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం నిర్వహించిన చదవడం మాకిష్టం కార్యక్రమం లోవిద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారని గ్రంథాలయ నిర్వాహకులు మధుసూద నరావుతెలిపారు. ఈకార్య క్రమంలో పాఠకులు కోట్ల స్వామినాయుడు, రౌతు శ్రీనువాసరావు ,శనపతి శ్రీనివాసరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ నాయకత్వానికి మద్దతు పలకండి

**- ఫ్యాను గుర్తుకు ఓటెయ్యండి**

**- ఎమ్మెల్యే అలజంగి జోగారావు పిలుపు**



**పార్వతీపురం, మార్చి 31, మేజర్‌న్యూస్:** పార్వతీపురం నియోజకవర్గం నలుమూలల అధికార వైఎస్ఆర్సిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు నాయకత్వాన ప్రచార హోరును ముమ్మరం చేసింది. గుడ్ మార్నింగ్ నియోజక వర్గం అంటూ తెల్ల తెల్లవారిగానే మండలాల్లోని పలు గ్రామాల్లో జోగారావు శ్రేణులు ఇంటింటా ప్రచారాన్ని కొనసాగిస్తూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ఇంటి ముంగటికే చేరాలంటే జగన్ ప్రభుత్వానికి మద్దతు పలకాలని పిలుపునిస్తూ ప్రజల ఆశీర్వాదాలను కూడగట్టుకుని ముందుకు వెళ్తున్నారు. అందులో భాగంగా ఆదివారం సాయంత్రం పట్టణంలోని శంఖా వీధి పరిసర ప్రాంతాలలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఇతర నాయకగణం పెద్ద ఎత్తున ప్రచారాన్ని కొనసాగిస్తూ ఇంటింటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులు అమల్లోకి తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను గుర్తుచేసి ఇప్పటికే గత ఐదేళు ్లగా అలుపెరుగని నాయకునిగా అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతూ కొనసాగుతున్న పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అలజంగి జోగారావును మరో మారు ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగన్ ప్రభుత్వానికి మద్దతు పలకాలని నాయకులు కార్యకర్తలు పిలుపునివ్వడంతో ప్రజల నుండి అదే రీతిన స్పందన కనిపించడం నాయకులను సంతృప్తినిచ్చింది. జగనన్న చేయూత విద్యా దేవన విద్యా కానుక ఫీజు రియంబర్స్మెంట్ వసతి దేవన రైతు భరోసా టిట్కో గృహాల కేటాయింపు ఇలా గత ఐదేళ్లలో చేపట్టిన సంక్షేమ పథకాలతో పాటు పెన్షన్లు కళ్యాణమస్తు వంటి వినూత్న కార్యక్రమాలు సైతం గుర్తుచేస్తూ మరో మరో అవకాశాన్ని ఇవ్వాలని వాడడంతో ప్రజల నుండి స్పందన కనిపించి నాయకులను ఆనందానికి గురిచేసింది. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మరో అభ్యర్థిని ప్రకటించిన పవన్ కళ్యాణ్

### విశాఖ దక్షిణం ఎమ్మెల్యే అభ్యర్థిగా వంశీ కృష్ణ



**విశాఖపట్నం, మార్చి 31, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ మరో నియోజకవర్గానికి అభ్యర్థిని ప్రకటించింది. సార్వత్రిక ఎన్నికల్లో విశాఖపట్నం దక్షిణ శాసనసభ స్థానం నుంచి జనసేన అభ్యర్థిగా సీహెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ పేరును పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఖరారు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో పర్యటిస్తున్న పవన్ కళ్యాణ్ ఆదివారం ఉదయం పార్టీ ముఖ్యులతో వివిధ అంశాలపై చర్చించారు. ఈ క్రమంలో విశాఖ దక్షిణ స్థానం అభ్యర్థిగా వంశీకృష్ణ పేరును ఖరారు చేశారు. ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన స్థానాల్లో వారి ప్రచార కార్యక్రమాలు, కూటమిలో భాగంగా పార్టీల మధ్య సమన్వయం తదితర అంశాలు చర్చకు వచ్చాయి.

# అనకాపల్లికి మంచి గుర్తింపును తీసుకువస్తా

## - సీఎం రమేష్.

అనకాపల్లి, మార్చి 31, మేజర్ న్యూస్: తనను గెలిపిస్తే అనకాపల్లికి మంచి గుర్తింపు తీసుకు వస్తానని తెలుగుదేశం జనసేన బిజెపి అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్ అన్నారు. స్థానిక వై ఎం వి ఏ హాల్లో ఆర్యవైశ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. అనకాపల్లి ప్రజలు మంచి నాయకులను ఎన్నుకుంటూ వస్తున్నారన్నారు. అందులో కొణతాల రామకృష్ణ, దాడి వీరభద్రరావు, పీలా గోవింద సత్యనారాయణ, గంటా శ్రీనివాసరావు వంటి వారు ఎన్నికయ్యారు అన్నారు. అనకాపల్లికి మంచి పేరు తీసుకువచ్చారన్నారు. గతంలో వైసీపీ నుండి గెలిచిన గుడివాడ అమర్నాథ్ పరిశ్రమల శాఖ మంత్రిగా ఎన్నికై ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేకపోయారన్నారు. రాష్ట్రాన్ని దివాలా తీయించారన్నారు. వ్యాపారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. అనకాపల్లి యువతకు తగిన ఉద్యోగాలు అవకాశాలు కల్పించేందుకు ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటానన్నారు. మీరు గెలిపిస్తే మీ రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యులు సాంప్రదాయ పద్ధతుల్లో వ్యాపారాలు సాగిస్తారని అటువంటి వారికి తగిన సౌకర్యాలు కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ముందుగా కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు మాజీ మంత్రి



టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ వైశ్యుల సహకారంతోనే మెయిన్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగిందన్నారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, మాజీ శాసనసభ్యులు గోవింద సత్యనారాయణ ప్రసంగించారు. ముందుగా ఆర్యవైశ్యులు తమ సమస్యలను నేతలు దృష్టికి తీసుకువచ్చారు. పలువురు జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధ నాగ జగదీష్, ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, నీల బాబు, ఉగ్గిన రమణమూర్తి, గొంతున శ్రీనివాసరావు, పూసర్ల రాజా, సూరె సతీష్, వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## ఇంటింటికి తెలుగు తమ్ముళ్లు..



**మందస, మార్చి 31, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం మం దస. మండలం గొల్లలపాలెం గ్రామంలో ఇంటింటికి ప్రచారం లో భాగంగా, బాబు సూపర్ 6 బాబు షూరిటీ భవిష్య త్తు గ్యారంటీకి సంబంధిం చిన సూపర్ సిక్స్ పథకా లను వివరిస్తూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గౌతు శిరీషమ్మని ఎమ్మెల్యేగా గెలిపించా లని, శ్రీకాకుళం పార్లమెం ట్ అభ్యర్థి రామ్మోహన్ నాయుడుని ఎంపీగా గెలిపించి తద్వా రా చంద్రబాబునాయుడు గారిని ముఖ్యమం త్రి చేయాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేయడం జరుగుతుం ది.! ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రం మళ్ళీ అభివృ ద్ధి చెందాలన్న, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావా లన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమం త్రి కావాలని తెలిపారు.! ఈ కార్యక్ర మంలో లిదాసరి తాతరావు అందాల రామా రావునర్తు జానికి రావు నర్తు అప్పారావు నర్తు వాసు మామిడి సింహాద్రి నర్తు బీమరావు మరియు నా యకులు,కార్యకర్తలు మరియు లోహ రిబాందా గ్రా మ పంచాయతీ గొల్లలపాలెంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి విజయం రాష్ట్రాభివృద్ధికి చారిత్రాత్మక అవసరం

### - మాజీ మంత్రి ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ



అనకాపల్లి, మార్చి 31, మేజర్ న్యూస్: టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి విజయం రాష్ట్రాభివృద్ధికి చారిత్రాత్మక అవసరమని మాజీ మంత్రి, ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ అన్నారు. అనకాపల్లి పట్టణం జీవీఎంసీ 80వ వార్డులో చిన రామస్వామి కోవెల వద్ద టీడీపీ-జనసేన-బీజేపీ శ్రేణులతో కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమం కూటమి ఎంపి అభ్యర్థి సీఎం రమేష్ కుమారుడు సీఎం రిత్విక్, మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్య నారాయణలతో కలిసి ఆదివారం నిర్వహించారు. పాత 23, 24, 25 మున్సిపల్ వార్డులలో మూడు పార్టీల శ్రేణులతో ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని జగన్ మోహన్ రెడ్డి పాలనలో వ్యవసాయ రంగం పూర్తిగా నిర్వీర్యమైందని అన్నారు. టీడీపీ- జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వంతోనే పోలవరం, ఉత్తరాంధ్రా సుజల స్రవంతి ప్రాజెక్టుల పూర్తీ అవుతాయన్నారు. ఆనకట్టలు మరమ్మత్తులు, పంట కాలువలలో పూడికలు తీయకపోతే నీరు ఎలా ప్రవహిస్తుందని, పంటలు ఎలా పండుతాయని ప్రశ్నించారు. దేశంలోనే కల్తీ మద్యం అమ్ముతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని అన్నారు. వైకాపా పాలనలో రాష్ట్రం గంజాయి పరిశ్రమ కేంద్రంగా మారిందని ఎద్దేవా చేశారు. భావితరాల భవిష్యత్తు కోసం యువత కూటమి పార్టీలకు అండగా ఉండాలని కోరారు. టీడీపీ- జనసేన-బీజేపీ సంయుక్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైకాపా తొలగించిన పేదల పింఛన్లను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు జోగీ నాయుడు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో బీజేపీ నాయకులు సీఎం రిత్విక్, లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ, జోగి నాయుడు, మారిశెట్టి భాస్కర రావు, మళ్ళ శ్రీను, టీడీపి నాయకులు బొడ్డేడ మురళీ, కర్రి మల్లేశ్వర రావు, కాంద్రేగుల రాజు, విల్లురి హరి, కర్రి మహాలక్ష్మి నాయుడు, పీలా శివ నాయుడు తదితరులు పాల్గొన్నారు

## ఆదివాసులకు అండగా కాంగ్రెస్



డుంబ్రిగుడ మేజర్ న్యూస్:- ఆదివాసులకు అండగా కాంగ్రెస్ పార్టీయే ఎప్పుడు అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ఆదివాసి రాష్ట్ర చైర్పర్సన్, అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పి శాంతకుమారి చెప్పారు. మండలంలోని కించుమండ పంచాయతీ కుసుమవలస గ్రామంలో ఆదివారం ఆమె సందర్శించి గిరిజనులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపితో జతకట్టిన టిడిపి,జనసేన, వైసిపిలతో గిరిజనులకు పెద్ద ప్రమాదం పొంచి ఉందని త్వరలో జరగనున్న సారత్రిక ఎన్నికల్లో ఆ పార్టీలకు ఓటు హక్కుతో గిరిజనులు తగిన గుణపాఠం చెప్పాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పి చిన్నస్వామి, భీమారావు, పండన్న, నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'గండీ బాబ్జీని మర్యాదపూర్వకంగా కలసిన వంశీకృష్ణ'



**విశాఖపట్నం, మార్చి 31, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం, జనసే న, బిజెపి ఉమ్మడి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ ఆదివారం టిడిపి జిల్లా కార్యాల యంలో టిడి పి పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన గండి బాబ్జిని మర్యాదపూర్వకంగా కలిసారు. శాలువ కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో ఉమ్మ డి అభ్యర్థుల గెలు పునకు కృషి చేయా లని ఆయా పార్టీల సంబం ధాన్ని మరింత బలోపేతం చేసి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపిం చడానికి అహర్ని శలు శ్రమించాలని అన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కే.కే రాజు...

మాధవ ధార మేజర్ న్యూస్: జీవీఎంసీ 49 వ వార్డు పరిధి మురళి నగర్ మసీదు వద్ద స్థానిక ముస్లిం సోదరులకు ఆదివారం ఇచ్చిన ఇఫ్తార్ విందులో వైసిపి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కే.కే రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముస్లిం ల సంక్షేమానికి పెద్దపీట వేశారని, ఇప్పటివరకు ఏముఖ్యమంత్రి చేయని విధంగా గడిచిన ఐదేళ్లలో మైనారిటీలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు జరిపారని అన్నారు. రంజాన్ ఉపవాస దీక్షలు పురస్కరించుకొని ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, అలాగే రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, 49 వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకర్రావు, రాష్ట్ర మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శి, గాజువాక నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు ఐ. హెచ్ ఫారుఖీ, 53 వ



వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ, వైసిపి సీనియర్ నాయకులు షేక్ బాబ్జి, మసీదు పెద్దలు, చుట్టుపక్కల మసీదుల ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రకృతి వ్యవసాయదారుల సేవా సంఘం ఉగాది పురస్కారాలు



**విశాఖపట్నం, మార్చి 31, మేజర్‌న్యూస్:** గో ఆధారిత ప్రకృతి వ్యవసాయమును ప్రోత్సహించడానికి ఉగాది పురస్కారాలు - 2024 కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ పేర్కొన్నారు. ఈమేరకు ఆది వారం సాయంత్రం శివాజీ పాలెం లోని తమ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి అందరికీ హృదయ పూర్వక ఆహ్వానం పలుకుతున్నారు. భారతీయ విద్యా కేంద్రం, జూనియర్ కాలేజీ , విశాలాక్షి నగర్, విశాఖపట్నంలో 7 ఏప్రిల్ (ఆదివారం) సాయంత్రం 4 గంటల నుండి 6:30 వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ రైతులు, పర్యావరణ ప్రేమికులు, భూమి గురించి పనిచేసే కార్యాకర్తలు, సమాజ శ్రేయోభిలాషులు ఒక వేదిక మీదకు చేర్చాలని ప్రకృతి వ్యవసాయదారుల సేవా సంఘం, విశాఖపట్నం సంకల్పించిందన్నారు. కావున ఉగాది పురస్కారాలు - 2024 కార్యక్రమంనకు ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు అశోక్ కుమార్, మురళీధర్, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు

## పెందుర్తిలో జనసేనలో పార్టీలో చేరిక



విశాఖపట్నం పెందుర్తి.. : విశాఖపట్నం పెందుర్తి నియోజకవర్గంలో పెందుర్తి జనసేన పార్టీ కార్యాలయంలో పంచకర్ల రమేష్ బాబు అనకాపల్లి పార్లమెంటరీ అభ్యర్థి సీఎం రమేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో జాయిన్ అయినా 50 మంది యువకులు..

సీఎం రమేష్ కామెంట్స్..

పెందుర్తి జనసేన నాయకులు నాపై చూపించిన ఆదరణ మరువలేనిది అని సీఎం రమేష్ అన్నారు. అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో ఉన్న టిడిపి జనసేన సీనియర్ నాయకులతో చర్చించి వారి యొక్క సలహాలు సూచనలతో ఎలక్షన్లో ముందుకు వెళ్తాం అని అన్నారు. ఎంతటి సమస్యనైనా సున్నితంగా పరిష్కరించే పంచకర్ల రమేష్ బాబు నాకు దొరకడం అదృష్టం అని ఆనందం వ్యక్తపరిచారు. ంపు జరగబోయే ఎన్నికలలో గాజు గ్లాస్ గుర్తుపై పై ఓటు వేసి పంచకర్ల రమేష్ బాబు అత్యధిక మెజార్టీతో గెలిపించి అలాగే పార్లమెంట్ అభ్యర్థి అయిన నన్ను కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరుతున్నా అని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు తెలిపారు

# 'వాసుపల్లి' ప్రచారాన్ని విజయవంతం చేయండి



**విశాఖపట్నం, మార్చి 31, మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రచారంలో భాగంగా 39 వార్డు లో సోమవారం నుం చి ప్రారంభంకానున్న దక్షి ణ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ చేపట్టనున్న ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలని వైసీపీ మండల(36, 38, 39 వార్డ్సు) పార్టీ అధ్యక్షు రాలు కొల్లి సింహాచలం కార్యకర్తలకు పిలుపుని చ్చారు. ఆదివారం ఉదయం 39వ వార్డు, లక్ష్మీ టాకీస్ జంక్షన్ లో ఉన్న వార్డు వైసీపీ కార్యాల యంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశం ఆమె మాట్లాడారు. సోమవారం, మంగళవారం రెండు రోజులపాటు వార్డులో జరిగే ప్రచార కార్యక్ర మంలో వాసుపల్లి పాల్గొంటారని, ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కా వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎ త్తున ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవుని తర్వాతి స్థానం గురువులకు ఇచ్చే దేశం మనదే



నర్సీపట్నం, మార్చి 31, మేజర్ న్యూస్ : దేవుని తర్వాత అంతటి మహత్తరమైనటువంటి స్థానం గురువులకు ఇచ్చే దేశం భారతదేశమని, అంతటి స్థానం కలిగిన గురువులను ఎప్పుడూ గౌరవించాల్సిన అవసరం ఉందని ఆదికవి నన్నయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ముర్రు ముత్యాల నాయుడు అన్నారు. స్థానిక నలంద ఇంగ్లీష్ మీడియం ఐఐటి కొలంబియా స్కూల్ 22వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిధులు వైస్ ఛాన్సలర్ ముత్యాల నాయుడు, ఎంఈఓ తలుపులు, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు లక్ష్మీకాంత్, పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోపీనాథ్ జ్యోతి ప్రజ్వలన చేసి స్కూల్ వ్యవస్థాపకురాలు నేరెళ్ల సుగుణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్కూల్ చైర్మన్ నేరెళ్ల రాజేష్, కరస్పాండెంట్ సీతా చంద్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. చిన్నపిల్లల నృత్యాలు, జాతీయ నాయకుల వేషధారణలు, ఏకపాత్రాభినయాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెమెంటోలు, ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం ముఖ్య అతిథులను స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, చిన్నపిల్లలతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయని, విద్యతోపాటు ఆటలు కూడా పిల్లల మనోవికాసానికి ఎంతో తోడ్పడతాయన్నారు. నలంద స్కూల్లో అటువంటి విద్యను అందిస్తున్న రాజేష్ సీతా చంద్రిక అభినందనీయం. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ నాయుడు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అనితమ్మ ను సత్కరించిన క్షత్రియ టిడిపి శ్రేణులు...



నక్కపల్లి:(మేజర్ న్యూస్)కూటమి ఉమ్మడి అభ్యర్థి రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ను మండలానికి చెందిన టిడిపి క్షత్రియ నాయకులు శనివారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ అనిత గెలుపుకు తాము అహర్నిలు కష్టపడి పనిచేస్తామన్నారు. ఉమ్మడి అభ్యర్థి అనిత ను దుశ్శాలువాతో సత్కారించారు. వారిలో పాయకరావుపేట నుండి రవివర్మ, సుధా రాజు, , విజయ్ బాబు, రవి,శ్రీనివాస రాజు, వెంపాడు గ్రామ ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు,వేంకటపతి రాజు,బుజ్జి,శివ వర్మ, రామకృష్ణంరాజు, శరత్ వర్మ, పచ్చ మట్ల శ్రీనివాస రాజు , సూరి రాజు, సీతారామరాజు,అనిల్ వర్మ పాల్గొన్నారు అనంతరం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ ని సత్కరించారు.

## మాడుగుల టిడిపి టికెట్ పై అధిష్టానం పునరాలోచించాలి



దేవరాపల్లి, మార్చి 31 మేజర్ న్యూస్ : మాడుగుల నియోజకవర్గం టికెట్ పై టిడిపి అధిష్టానం పునరాలోచించి గెలిచే అభ్యర్థి కి టికెట్ ఇవ్వాలని మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు 800 బైక్ లతో భారీ ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడుకు మద్దతుగా నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా మాడుగుల నియోజకవర్గంలో నిరసిస్తున్న ర్యాలీల పరంపర కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ఆదివారం 800 బైకలతో మాడుగుల మండలంతో ప్రారంభమైన ర్యాలీ మోదకొండమ్మ తల్లి గుడి నుంచి చీడికాడ మండలం మీదుగా దేవరాపల్లి మండలం దేవరాపల్లి టౌన్ నుంచి ఆనందపురం మీదుగా కె. కోటపాడు మండలం కె. కోటపాడు గ్రామం వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో అత్యధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి తప్పుడు ప్రచారాన్ని కట్టబెట్టు

### - బీసీలకు పెద్దపీట వేసింది టీడీపీనే
### : టిడిపి జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి

**విశాఖపట్నం, మార్చి 31, మేజర్‌న్యూస్:** టీడీపీపై జగన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నాడని జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురివింద గింజ కు తన మచ్చ తెలియదన్నట్లు జగన్ వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. టిడిపి డబ్బు ఉన్నవారికే సీట్లు ఇస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరో పించారు. ఉత్తరాంధ్ర నుంచినెల్లూరు వరకు బిసి లకు ఇచ్చామన్నారు. సీఎం జగన్ రాష్ట్రం నలుమూ లల సమన్వయకర్తలు రెడ్డి లను పెట్టుకున్నా రన్నారు. 1982 ఇప్పటి వరకు బిసి నేతల్ని టిడిపి తయారు చేసిందని, ఒక్కప్పుడు వైసీపి లో ఉన్న కొణతాల రామకృష్ణ, దాడి వీరభద్రరావు, జంగా కృష్ణ మూర్తి లాంటి వారు వైసీపీకి లో ఎంత ఇబ్బంది పడ్డారో అందరికీ తెలుసు అని అన్నారు. సీఎం కాక ముందు జగన్ అస్తి విలువ... ఇప్పుడు ఆయన ఆస్థి విలువ ఎంతో అన్నది జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు. విశాఖ లో టిడిపీ నేతలను అక్రమ కేసులు పెట్టి బైండ్ ఓవర్ రాస్తున్నా రన్నారు. బొత్స ఏ మాట్లాడుతున్నారో ఆయనకే తెలి యదని చెప్పారు. లోకేష్ కు జడ్ కేటగిరీ పెడి తే ఉలుక్కు పడుతు న్నారన్నారు. గతంలో లోకేష్ యాత్ర సమయంలో దాడులు చేశారని, జడ్ కేటగి రీ భద్రత అనేది కేంద్రం ఇస్తుందన్నారు.



కేంద్ర నిఘా సంస్థలు నివేదిక ఇచ్చిన ప్రకారం జడ్ కేటగి రీ భద్రత కల్పిస్తారని, ఆమాత్రం కూడ తెలియని వైసీపీ నేతలు ప్రజలకి ఏం మేలు చేస్తారని అన్నారు.

17 సూర్య
విజయనగరం

# సమస్యాత్మక గ్రామాల్లో పటిష్టమైన నిఘా

### ఎస్ ఐ ఆర్ జయంతి

**బాడంగి, మార్చి 31, మేజర్‌న్యూస్:** మండలంలోని 25 పంచాయతీలోనూ సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎస్ఐ ఆర్ జయంతి అన్నారు ఆదివారం ఆమె సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం కోసం ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయడానికి కావలసినటువంటి ఏర్పాట్లు అన్ని ఇప్పటినుండే చేస్తున్నామని ఆమె అన్నారు సమస్యాత్మక అతి సమస్య ఆత్మకమైనటువంటి గ్రామాల్లో పటిష్టమైన టు వంటి నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయా గ్రామాల్లో ఇప్పటికే కేంద్ర పోలీస్ బలగాలతో కలిసి బాడంగి పోలీసులు ఫ్లాగ్ మార్చును ప్రజలతో మమేకమై గ్రామాల్లో గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపామని ఆమె తెలిపారు తను ఉన్న తాధికారులతో కలిసి పోలింగ్ స్టేషన్లను పరిశీలించడం జరిగిందని ఆమె



అన్నారు ఇప్పటికే మండలంలో బైండోవర్ కేసులను నమోదు చేశామని గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాల నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె ఈ సందర్భంగా హెచ్చరించారు ప్రశాంతమైన పల్లెల్లో ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ప్రజలంతా పోలీసు లకు సహకరించాలని ఆమె అన్నారు అన్నదమ్ములు అక్కచెల్లెల్లుగా ఎన్నికల వేళ ఓటు వేసి కలసి మెలిసి అన్నివేళలా అలాగే ఉండాలని పగ ప్రతీకారాలు రాజకీయ కక్షలకు దూరంగా ఉండాలని గొడవలకు వెళ్లి మీ కుటుంబాన్ని మీ జీవితాన్ని సర్వనాశనం చేసుకోవద్దని ఆమె హితవుపలికారు.

## మృతిని కుటుంబాన్ని పరామర్శించిన బేబి నాయన



**తెర్లాం, మార్చి 31, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నెమ లాం గ్రామానికి చెందిన కోనారి వెంకన్న (70) ఆదివారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బేబి నాయన మృతిని భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని మృతిని కుటుంబాన్ని ఓ దార్చారు. గత కొన్ని నెలలుగా అస్వస్థత చికిత్స పొందు తూ మృతి చెంద డం పలువురు తమ నివాళులు అర్పించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం తెలిపిన వారిలో మండల దేశం పార్టీ నాయకులు వేంకటేశ్వర రావు వెంకట నాయుడు గేదెలసత్య నారాయణ వెంకట నాయుడు ఆ మరపు సురేష్ పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ పర్వదిన వేడుకలు

**రామభద్రపురం, మార్చి 31, మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న అన్ని చర్చిల్లో క్రైస్తవ సోదరులు ఘనంగా ఈస్టర్ పర్వదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముఖ్యంగా శతాబ్ద కాల చరిత్ర కలిగిన ఆరికతోట ఏడీఎంఎం బాప్టిస్ట్ చర్చ్ లో సంఘ కాపరి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో యేసయ్య ప్రార్ధనలు,గీతాలు ఆలపిస్తూ బైబిల్ లో పేర్కొన్న వివిధ ప్రబోధనలు, సువార్త చదివి వినిపించారు. ఈస్టర్ దినం అతి పవిత్ర దినమని, సమస్త మానవాళి రక్షణార్థం శిలువలో మరణించిన 3రోజుల పిదప తిరిగి ఈ పవిత్ర దినాన్న మృత్యువును జయించి తిరిగి లేచారని ఆ సందర్భంగా ప్రతీ ఏటా పునారుద్దాన పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. సుమారు 40 రోజులు శ్రమ దినాలుగా ప్రకటించుకొని ఉపవాస దీక్షలు చేస్తూ ఈ రోజున ఆ దీక్షలు విరమిస్తారని తెలిపారు. ఈ ప్రార్థనల్లో ముఖ్య అతిధి మాజీ సర్పంచ్ పెంకి భీమయ్య,ప్రెసిడెంట్ చంద్రశేఖర్,సెక్రెటరీ జార్జ్ ఎబి నైజర్, ట్రెజరర్ ఆదియ్య,గ్రామ సర్పంచ్ పెంకి పుష్పమ్మ,వందలాది మంది ప్రభు భక్తులు పాల్గొన్నారు.

## గ్రామ ముఖ ద్వారంను ప్రారంభించిన ఎమ్మెల్యే శంభంగి



**బొబ్బిలి, మార్చి 31, మేజర్‌న్యూస్:** బొబ్బిలి మండలం చింతాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ ముఖ ద్వారాన్ని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చింతాడ గ్రామానికి చెందిన స్వర్గీయ గేదెల నాయణ, వరలక్ష్మి ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు నిర్మించిన ముఖ ద్వారంను తన చేతులు మీదుగా ప్రారంభం చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ దామోదర్, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలో దోమల నివారణ చర్యలు పరిశీలన

**- గ్రామాల్లో ఫీవర్ సర్వలెన్స్‌పై దృష్టి సారించాలి**
**- సమిష్టి కృషితో మలేరియా అదుపులోకి**



**కురుపాం, మార్చి 31, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో ఫీవర్ సర్వలెన్స్ చేపట్టి మలేరియా, డెంగ్యూ మొదలగు జ్వరాలను సత్వరమే గుర్తించాలని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు స్పష్టం చేశారు. జర్న గ్రామాన్ని శనివారం రాత్రి వైద్య బృందంతో సందర్శించి దోమల నివారణకు సిబ్బంది అక్కడ చేపట్టిన ఫాగింగ్ నిర్వహణను ఆయన పరిశీలించారు.అదే రోజు గ్రామంలో దోమల నివారణ మందు స్ప్రేయింగ్,ఫీవర్ సర్వలెన్స్ చేయడం జరిగింది.జ్వర నిర్ధారణ పరీక్షల నివేదికలను ఆయన పరిశీలించారు.అక్కడ ప్రజలతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు.ఎవరికైనా జ్వరం అనిపిస్తే గ్రామంలో ఉన్న వైద్య సిబ్బందికి వెంటనే తెలియజే యాలన్నారు. దోమ తెరలు వినియోగంపై అవగాహన కల్పించారు.వేసవి రీత్యా శరీరం లో నీటి శాతం తగ్గుతూ వస్తుందని తరచుగా నీరు,ద్రావణాలు తీసుకో వాలని లేకపోతే శరీర ఉష్ణోగ్రతలు పెరుగుతాయని,పిల్లల విషయంలో మరింత శ్రద్ధ చూపాలని వివరించారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు ఫీవర్ సర్వే చేపట్టి జ్వర లక్షణాలున్న వారిని గుర్తించిన వెంటనే నిర్ధారణ పరీక్షలు జరపాలని ఆదేశించారు.సిబ్బంది సమన్వయంతో దోమల నివారణ చర్యలు చేపట్టి, డ్రైడే పాటించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు.సమిష్టి కృషితో జ్వరాలు ప్రబలకుండా నివారించవచ్చని అన్నారు. అనంతరం డాక్టర్ జగన్మోహన్ దుద్దుఖల్లు పిహెచ్సి తనిఖీ చేశారు. ఓపి, ల్యాబ్ రికార్డులు తనిఖీ చేసి జ్వరాలు ఏమేరకు నమోదు అవుతున్నాయి, వాటి నిర్ధారణ పరీక్ష ల నివేదికలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ సూర్యనా రాయణ, సబ్ యూనిట్ అధికారి నారాయణరావు, పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ, ఈఓ సత్యరాజు, ఎంటిఎస్ ఆదినారాయణ, వైద్య సిబ్బంది కావేరి, రోషిని, ధర్మారావు, గోవిందరావు, అంగన్వాడీ సిబ్బంది శోభారాణి,ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

# కూటమి కల్లోలం.. వైకాపాలో ఆనందం

**- మాధవి ప్రచారం కు ముఖం చాటేస్తున్న తెలుగు తమ్ముళ్లు**
**- వైకాపా ప్రచారంలో బడ్డుకొండకు పెరిగిన ఐక్యత రాగం**



**పూసపాటిరేగ, మార్చి 31, మేజర్‌న్యూస్:** నెల్లిమర్ల నియోజకవర్గ రాజకీయాలు అంతు పట్టని చిక్కుముడిగా మారాయి. నెల్లిమర్ల నియోజకవర్గం తెదేపాకు కంచు కాటుక ఉండగా, తెదేపాకు దక్కాల్సిన నియోజకవర్గ టికెట్ ఆ పార్టీకి కాదని కూటమిలో ఉన్న జనసేనకు కేటాయించడంతో తెలుగు తమ్ముళ్లలో నైరాస్యం నెలకొంది. జనసేనకు పట్టులేని ఈ నియోజకవర్గంలో జనసేన తరపున లోకం మాధవికి టికెట్ ను కేటాయించడంతో తెలుగుదేశంలో ఉన్న తెలుగు తమ్ముళ్లలో అంతర్ మదనం మొదలైంది. కూటమిలో ఉన్న జనసేన అభ్యర్థి అయిన లోకం మాధవి గెలుపునకు కష్టించి పని చేయాలంటూ తెదేపా అధిష్టానం నియోజకవర్గంలో ఉన్న సీనియర్ నాయకులకు దిశ నిర్దేశం చేసినప్పటికీ నియోజకవర్గం తెదేపా ఇన్చార్జ్ కుర్రోతు బంగారు రాజు మాత్రం లోకం మాధవి నిర్వహించే ప్రచార పర్వానికి దూరంగా ఉంటున్నారు.. లోకం మాధవికి జనసేన తర్పున నెల్లిమర్ల టికెట్ ఇవ్వడంతో మలి విడతలో అయినా భీమిలి గాని చీపురుపల్లి కానీ అంతకు కాకుంటే విజయనగరం ఎంపీ టికెట్ అయినా వస్తుందని బంగార్రాజు ఆశించారు. ఆ జాబితాలో కూడా బంగారు రాజుకు చోటు దక్కకపోవడంతో కలత చెందిన బంగారు రాజు తన అనుచరులతో కలిసి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని స్వతంత్ర అభ్యర్థిగా నైనా పోటీ చేసేందుకు వెనుకాడడం లేదు. దీనితో కూటమి అభ్యర్థినిగా పోటీ చేస్తున్న లోకం మాధవికి తెదేపా నుంచి మద్దతు అంతంత మాత్రం గానే కనిపిస్తోంది. ఇప్పటికే నియోజకవర్గంలో తెదేపా, జనసేన ప్రచార పర్వానికి నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ కుర్రోతు బంగారు రాజు గాని అతనే అనుచర వర్గం గానీ హాజరు కాకపోవడంతో తెదేపా, జనసేన, భాజాపా ఉమ్మడి అభ్యర్థిని లోకం మాధవికి ఇబ్బందికర పరిస్థితిగా ఏర్పడింది. మరోవైపు వైకాపా అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే అయిన బడ్డు కొండ అప్పలనాయుడు కు మరోసారి టికెట్ కేటాయించడంతో ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇప్పటికే తాను గ్రామాల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నియోజకవర్గంలో ఉన్న గ్రామాలకు వెళ్లి, ప్రచారం చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. వైకాపా లోనే ప్రత్యేక వర్గంగా ఉన్నవారు కూడా మిత్రులుగా చేసుకుంటూ ప్రచారంలో వారిని కూడా కలుపుకొని పోతూ రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఓటర్లను ప్రసన్నం చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. తెదేపా ఇన్చార్జ్ బంగార్రాజుకు టిక్కెట్ కూడా దక్కకపోవడంతో ఓటు బ్యాంకు మరింత తనకే పెరుగుతుందని విజయవకాశాలు కూడా మెండుగా తనకే అనుకూలిస్తాయని బడ్డుకొండ ఒకింత ధీమాను వ్యక్తం చేస్తున్నారు.. తనకు ప్రత్యార్థగా పోటీ చేస్తున్న జనసేన అభ్యర్థిని లోకం మాధవిని కూడా పదునైన విమర్శలు చేస్తూ బడ్డుకొండ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బడ్డుకొండ ఎంపీగా ఉన్న బెల్లాన చంద్రశేఖర్ కూడా సారి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడంతో ఇరువురు కూడా ఇప్పటికే నియోజకవర్గాల్లో పలుమార్లు సుడిగాలి ప్రచారం చేయగా, జనసేన మాత్రం ప్రచారంలో వెనుకబడే ఉందని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అందునా విజయనగరం ఎంపీ టికెట్ను తెదేపాకు చెందిన కలి శెట్టి అప్పలనాయుడుకు తాజాగా కేటాయించడంతో ఇంకా నియోజకవర్గంలో అడుగుపెట్టను పరిస్థితి ఏర్పడింది. ఎంపీ అభ్యర్థి కూడా కొత్త ముఖం కావడంతో ఓటర్లను ఏ విధంగా ప్రసన్నం చేసుకుంటారో వేచి చూడాల్సిందే మరి.

# మరణం పై విజయం.. క్రీస్తు పునరుద్ధానం

## పాస్టర్ జాన్ విక్టర్

**బొబ్బిలి, మార్చి 31, మేజర్‌న్యూస్:** క్రీస్తు మరణాన్ని జయించి లేచాడు. ఓ మరణమా నీ ముల్లెక్కడ? ఓ మరణమా నీ విజయమెక్కడ? అని శాసిస్తూ మరణాన్ని జయించి మృత్యుంజయుడై న రోజే ఈస్టర్ (పునరుద్దాన దినం) పర్వదినం అని సైంట్ ఆంద్రూస్ లూథరన్ చర్చ్ పాస్టర్ రెవ.పి జాన్ విక్టర్ అన్నారు. క్రీస్తు పునరుద్దాన పుణ్య దినమైన ఈస్టర్ ఆదివారాన్ని మహారాణి పేటలో గల లూదరన్ చర్చ్ నందు చర్చ్ ఏ యి ఎల్ సి డెలిగేట్ జె సి రాజు ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. పరిశుద్ధ బైబిల్ వాక్యాలు.పి రాజు, జె సి రాజు, కుసుమ లు పఠించగా క్రైస్తవ విశ్వాసులు ప్రత్యేక గీతాలను ఆలపించారు. పాస్టర్ జాన్ విక్టర్ మాట్లాడుతూ యేసు మరణాన్ని జయించుట ద్వారా దేవునికి అసాధ్యమైనదిఏది ఉండదని రుజువు చేయబడిందని అన్నారు. చర్చ్ డెలిగేట్ జె సి రాజు మాట్లాడుతూ క్రీస్తు పునరుద్దానం వలన మానవాళికి సమాధానం , ధైర్యం, నిరీక్షణ, అనుగ్రహించబడ్డాయని అన్నారు. ప్రతిమానవుడు క్రీస్తు చూపిన ప్రేమ



మార్గంలో పయనిస్తూ నిశ్శహాయులకు, బీదలకు, వేదన, భాదలలో ఉన్నవారికి ప్రేమను చిపించేవారే నిజ క్రైస్తవులని అన్నారు. అనంతరం జె సి రాజు క్రీస్తు పునరుద్దాన పండుగ నేపథ్యంలో హాజరైన సభ్యులకు బహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆల్టర్ నేటివ్ డెలిగేట్ పి వి ఏ మెర్సీ రాజు, డేవిడ్ జె విక్టర్, శేఖర్ సభ్యులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెసు పార్టీలోకి చేరికల పరంపర

### - మేమంతా 'లోకల్'..!
### - మాకు నాన్‌లోకల్ వద్దు..!

**మందస, మార్చి 31, మేజర్‌న్యూస్:** ఒక ప్రక్క రాష్ట్రంలో ఎన్నికలు వేడి జోరుగా సాగుతున్న వేల.. శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గంలో వార్ వన్ సైడ్ అయిపోయే విధంగా యువకులు, పెద్దలు పెద్ద ఎత్తున మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరడం విశేషం. దీనికి కారణం ఆరు దశాబ్దాలుగా ఈ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ గౌతు కుటుంబ పాలనలో అభివృద్ధికి నోచుకోని పరిస్థితులు నుండి ఐదు సంవత్సరాలు తన రాజకీయ కాలంలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మంత్రి డాక్టర్ సీదిరికే మరలా పట్టం కట్టాలని గతంలో కంటే అత్యధిక మెజారిటీతో మంత్రి డాక్టర్ సీదిరిని గెలిపించాలనే లక్ష్యంతో ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ వ్యాపార, వ్యక్తిగత అవసరాలు కోసం రాజకీయం చేసే వారికి అవకాశం ఇచ్చి బంగపడొద్దని తెలుగుదేశం మరియు జనసేన పార్టీలు నుండి యువకులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా వేసుకోవడం జరిగింది. పార్టీ చేరిన సుమారు 50 మందికి పైగా యువకులకు ప్రగతి



భవన్ వద్ద పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి డాక్టర్ సీదిరి.. వీరిలో యలగా వంశీ, జన్ని, దుర్గ, రోకల్లా మహేష్,తమ్మిరెడ్డి శేఖర్,గోకర్ల దుర్యోధన్,డబ్బూరు రంజిత్, జగ్నాధపురం అజయ్, అనల రాజు,జన్ని, ప్రశాంత్, రట్టి దీపక్, తామడ కన్నబాబు తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పసుపురెడ్డి ప్రదీప్ కుమార్, సాలిన నాని, బత్తిన చిరంజీవి, మావుడెల్లి రాజేష్, టేకి రాజేష్, మావుడెల్లి జీవన్,ఉమా శంకర్,పాండవ సాయి, నెయ్యాల కవి, కాగేష్ మరియు తదితరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# షిరిడిసాయి ఆలయంలో ఘనంగా సుదర్శనహెూమంలు

### - ప్రముఖ యజ్ఞ యాగకర్త ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి పర్యవేక్షణలో కార్య క్రమం
### - పాల్గొన్న పలుప్రాంతాలకు చెందిన భక్తులు

**గరుగుబిల్లి, మార్చి 31, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఆదివా రం సుదర్శన హెూమములు కార్యక్రమ మును ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా పలు ప్రాంతా లకు చెందిన భక్తులు పాల్గొని సుదర్శన హెూమములు జరిపించు కున్నారు. ఈమేరకు ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, అభిషే కములు, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సుదర్శన హెూమములు కార్యక్ర మంను వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞ యాగకర్త , అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్



ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో రుత్వికులు సత్తె నరసింహాచార్యులు సుదర్శన హెూమంలు కార్యక్రమమును నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. అదే విధము గా పార్వతీపురం మన్యం జిల్లా నుంచి పలు ప్రాంతాలకు చెందిన భక్తులు హెూమము కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈకా ర్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాద మును అందజేశారు.

# మాడుగుల టికెట్‌పై పునరాలోచించాలని బైక్ ర్యాలీ

**మాడుగుల, మార్చి 31, మేజర్‌న్యూస్:** మాడుగుల నియోజకవర్గం టికెట్ పై పునరాలోచించి గెలిచే అభ్యర్థికి టికెట్ ఇవ్వాలంటూ మాడుగుల నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు 800 బైక్ లతో భారీ ర్యాలీ నిర్వహించారు. మాడుగుల మండలం మోదకొండమ్మ తల్లి గుడి నుంచి చీడికాడ మండలం మీదుగా దేవరాపల్లి మండలం దేవరాపల్లి టౌన్ నుంచి ఆనందపురం మీదుగా కె.కోటపాడు మండలం కె.కోటపాడు గ్రామం వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. గెలిచే అభ్యర్థికే టికెట్ కేటాయించాలని నినాదాలు చేశారు.



# టిడిపిలోకి వలసలు పరంపర



**మందస, మార్చి 31, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం మందస మండలం లోహరిబంద గ్రామం వైసిపి నుంచి టిడిపి లోకి వలసలు పరంపర కొనసాగుతోంది వైసిపి అరాచక పాలన పారదోలేందుకు గతంలో వైసిపి కు ఓటు వేసిన మేము మా ప్రాంతం అభివృద్ధి చెందడం పోవడంతో వైసిపి ని వీడి టిడిపి లోకీ 30 కుటుంబాలు చేరాం. శిరీషమ్మకు అత్యధిక మేజారటి ఇస్తాం అంటూ ప్రతిజ్ఞ పూనారు. వి.రామారావు, వి.గణపతి,తాళ్ళ లక్ష్మణరావు, గొరకల భాస్కరరావు, తాళ్ళ లచ్చయ్య, పందిరి నరిసింహులు, తాళ్ల జానకిరావు , అందాల హేమ రాజు, పిన్నింటి వెంకట్రావు, తలగాణ క్రిష్ణా రావు, బీమా రావు, పాపారావు, క్రిష్ణా రావు, కామరాజు, హేమరాజు,నర్తు క్రిష్ణా రావు, కామరాజు,కూర్మారావు, లక్ష్మి నారాయణ, అప్పారావు, ఈశ్వరరావు, గొరకల గణపతి, నేతాజీ, జగన్ తదితరులు టిడిపి కండువా కప్పికున్నారు. వీరిని దాసరి తాతారావు, అందాల రామారావు, అందాల మోహనరావు, బద్రి కొదండరావు, జోగ జానకి రావు, రాపాక భువనేష్ ,పిన్నింటి జోగారావు, లబ్బ రుద్రయ్య, ముడిమించి నవీన్ ముందుండి నడిపించారు.

# వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామలు



**మందస, మార్చి 31, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం పరిధిలో ఉన్న బొడ్డపాడు గ్రామానికి చెందిన వాలంటీర్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమం చేస్తుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరోసారి రావాలని సీఎం జగనే కావాలని నినాదాలు చేస్తూ రాజీనామాటిసిద్ధమయ్యారు జగనన్న కోసం, మళ్లీ జగనన్నని సిఎం చేయడా నికి పలాస మండలం బొడ్డపాడు వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామ.

# రైల్వే కూలీలకు గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సిరిసహస్ర



**విజయనగరం కలెక్టరేట్, మార్చి 31, మేజర్‌న్యూస్:** విజయనగరం రైల్వే స్టేషన్ లో రైల్వే కూలీలకు లగేజీ తీసుకుని వెళ్ళుటకు ట్రాలీ బండిని తన స్వంతనిధులతో చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్ర (సిరమ్మ) తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలో చిన్న శ్రీను ఆదేశాల మేరకు చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్ర రైల్వే కూలీలను సంద ర్శించి, వారికీ బట్టలు పంపిణీ చేసారు. తరువాత వారితో అల్పాహార విందు చేసి, వారి యొక్క కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. అప్పుడు వారు మాకు లగేజీ తీసుకుని వెళ్ళుటకు ట్రాలీ బండిని కోరారు. గతంలో నేను మీకు ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు వచ్చానని, ఆ హామీని నేరవేరుస్తా నన్నారు. ఆ హామీని నెరవేర్చడం నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. నిజ జీవితం లో రైల్వే కూలీలు ఎంతో కష్టపడి పనిచేసు కుంటున్నారని ఆమె కొనియాడారు. కష్ట పడే తత్వం ఉన్నవారికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. రైల్వే కూలీల కష్టాలపై తమకు అవగాహన ఉందన్నారు. భవిష్యత్ లో ఏ సహాయం కావాలన్నా చిన్న శ్రీను సోల్జర్స్ సంస్థ అండగా ఉంటుందని బరోషా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను స్లోజర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, చిన్నశ్రీను సోల్జర్స్ సభ్యులు జగదీష్, శివ, దక్షిణామూర్తి, హేమంత్, రామ క్రిష్ణ, శ్రీనివాస రాజు, చందక శ్రీనివాసరావు, అశోక్, యడ్ల ప్రసాద్, మోగంటి సాయి, పకీరు, రాము, మంత్రి, రవికిరణ్ అప్పా రావు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా ప్రచారం వైసీపీ



**మందస, మార్చి 31, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజవర్గం పరిధిలో పలాస వజ్ర కొత్తూరు మందస మూడు మండలాల్లో వైసీపీ నాయకులు ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకే ఓటేయమని ఆ అభివృద్ధి చూడండి అంటూ ప్రచారం బ్రాహ్మణతర్లా పంచాయతీ లో డాక్టర్. సీదిరి అప్పలరాజు సైన్యం. ఫ్యాను గుర్తుకు ఓటేయమని ఇంటింటా ప్రచారం. జై జగన్. జై అప్పలరాజు గారు. జై తిలక్ అన్న. ఈ కార్యక్రమంలో. గిన్ని తిరుపతి రెడ్డి ఎంపీటీసీ కంచిబెహరా. గణపతి హరి శంకర్ ఈశ్వర్ ఉంగ సాయి కృష్ణ. పైల చిట్టిబాబు. గోండి మోహన్రావు. దంతం వైకుంఠరావు. బాడాన పుష్ప. తుంగాన రవణమ్మ. కర్ర గంగాధర్ రావు. పొట్టూరు తారక రామారావు. గరికి ధర్మారం. జామి సంతు. కోరాడ నాగరాజు. బాడన నాగరాజు. వడ్డీ హేమలత. పొందర శ్రీను. పైన శ్రీరాములు. బుర్ల శ్రీను. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేటి నుంచి గిజబలో శివాలయం ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభం

## - శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి
## - మూడు రోజులు పాటు పూజా కార్యక్రమాలు నిర్వహణ



**గరుగుబిల్లి, మార్చి 31, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గిజబ గ్రామంలో సోమవారం నుండి బుధవారం వరకు శ్రీకాశీవిశ్వే శ్వరస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవములను ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఒకటవ తేదీన ఉదయం విఘ్నేశ్వరపూజ, పుణ్యా హవాచనం, రక్షాబంధనం, పరిషత్తు పంచగవ్య ప్రాశన, దీక్షాధారణ, యాగశాల ప్రవేశము, అఖండ దీపారాధన, గ్రామ ప్రదక్షణ, జలాధివాసము, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించను న్నారు. అదేవిధంగా 2వతేదీన మండప దేవతార్చనలు, వేద పారాయణం, కుంకుమార్చనలు, సూర్య నమస్కారములు, లక్ష్మీ గణపతి దుర్గ రుద్ర హోమములు, దాన్యాధివా సము, తదితర పూజా కార్యక్ర మాలను నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. మూడవ తేదీన ఉదయం మండప దేవతా అర్చనలు, ప్రతిష్ఠాంగ హోమములు, విగ్నేశ్వర, పార్వతిదేవి సమేత కాశీ విశ్వేశ్వ రస్వామి, వల్లీ దేవసేన సహిత సుబ్రమణ్య స్వామి, నాగబంధ, నవగ్రహ సమేత యంత్రము, శిఖర విగ్రహ ధ్వజ ప్రతిష్ఠాపనలు, మహా పూర్ణాహుతి, తదితర పూజా కార్య క్రమాలను నిర్వహించడం జరుగు తుందన్నారు. ప్రతిష్ట కార్యక్రమం అనంతరం శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి వారి శాంతి కళ్యాణమును అంగ రంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుం దన్నారు. శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవంలు గ్రామ పురోహితులు పులఖండం రాంబాబుశర్మ సంపూర్ణ పర్యవేక్ష ణలో శ్రీపతి దుర్గాప్రసాద్ శర్మ, మణికంఠ శర్మల , ఆధ్వర్యంలో నిర్వ హించడం జరుగుతుందని తెలిపా రు. గ్రామ పంచాయతీ సర్పంచ్ మండల భాగ్యలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు మరడాన సింహాచలం నాయుడు, మాజీ సర్పంచ్ మరడాన కృష్ణమూర్తినాయుడు, మాజీ ఎంపిటిసి సభ్యులు మండల శంకర్రావు, తదితరులు తెలిపారు. అదే విధముగా ప్రతిష్ట మహోత్స వములు ముగింపు రోజు ఆయిన బుధవారం ఆలయ ప్రాంగ ణంలో భారీ అన్న సమారాధన కార్యక్ర మంను నిర్వహించడం జరుగు తుందన్నారు. శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాద ములు స్వీకరించాలని కోరారు.

# యేసు క్రీస్తు సర్వలోక రక్షకుడు

## : డా. ప్రేమనందం



**విజయనగరం కలెక్టరేట్, మార్చి 31, మేజర్‌న్యూస్:** స్థానిక విజయనగ రం పట్టణములో వున్న పాస్టర్ల సహవాసములు, యేసు ప్రేమాలయం చర్చి వారు కలిసి సంయుక్తముగా నిర్వహించిన రన్ ఫర్ జీసస్ మరియు పునరుదధానం చాటేదాం అనే కార్యక్రమమును ఘనముగా నిర్వహించిరని ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు డా.పి.ప్రేమానందం తెలియజేసిరి. పట్టణములో నలుమూలల నుండి క్రైస్తవులు భారీ ఎత్తున కదలి వచ్చి కార్యక్రమంలో పాల్గొనిరి. కార్యక్రమములో ముఖ్య అతిధిగా డిప్యూటీ మేయర్ శ్రీమతి శ్రావని కొలగట్ల పాల్గొని కార్యక్రమంను రాలీ ని క్రీస్తు జెండా ఊపి ప్రారంభించిరి. పలువురు పాస్టర్లు క్రీస్తు పునరుద్ధాన సందేశములు తెలియజేసిరి.డా. చార్లీ టామ్ మాట్లాడుతూ సర్వ మానవాలి పాపముల కొరకు యేసు క్రీస్తు కలువరి సిలువలో తన రక్తమును చిందించి చనిపోయి సమాధి చేయబడి మూడొవ దినమున మృత్యుంజయుడై తిరిగి లేచిన దినమును పూరుద్దాన దినము లేక ఈస్టర్ అని తెలియచేసిరి. యేసు పునరుద్ధాన శక్తీ వలన ప్రతీ మానవునికి శాంతి సమాధానములు మరియు రక్షణ కలుగుచున్నదని తెలియజేసిరి. రాష్ట్రవ్యాప్తంగా ఆరాధన టీ. వీ. యాజమాన్యం నిర్వహించుచున్న రన్ ఫర్ జీసస్ కార్యక్రమము రాష్ట్ర ప్రజలకు మరి ముఖ్యముగా క్రైస్తవ సమాజానికి ఎంతో సంతోషాన్ని నింపుతుందని తెలియజేసిరి.రెవ.రెవ.అభిశక్తి రాజు మాట్లాడుతూ యేసు క్రీస్తు పునరుద్దానుడై తిరిగి లేచేనని చాటిచెప్పడమే రన్ ఫర్ జీసస్ యొక్క ముఖ్య ఉద్దేశ్యము అని ఈ కార్యక్రమమునకు యేసు ప్రేమాలయం సంఘ కాపరి అయిన రెవ. అలజంగి రవి కుమార్ మరియు సంఘ సభ్యులు ఎంతో సంఘీత వినిపించిరి కార్యక్రమంలో రెవ. బి. ఇమ్మానుయేల్, పాస్టర్స్ అశోక్, పాస్టర్ శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రాష్ ప్రోగ్రామ్ ద్వారా మంచినీటి బోర్లు మరమ్మత్తులు

## - 408 మంచినీటి బోరుబావులు మరమ్మతులు
## - ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ గోపి గౌరీ శంకర్రావు వెల్లడి

**గరుగుబిల్లి, మార్చి 31, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయతీల్లో ప్రస్తుతం నిర్వహిస్తున్న క్రాష్ ప్రోగ్రాంను మరో మూడు, నాలుగురోజుల్లో పూర్తి చేయడం జరుగుతుందని మండల గ్రామీణ నీటిపారుదల శాఖ (అర్ డబ్ల్యూ ఎస్) ఏఈ గోపి గౌరీశంక ర్రావు వెల్లడించారు. ఈమేరకు ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత వేసవి కాలంలో గ్రామపంచాయతీల్లో మంచినీటి ఎద్దడిని నివారిం చేందుకు మండల పరిధిలోని 25 గ్రామపంచాయతీల పరిదిలోని ఆయా గ్రామాల్లోని నాలుగు వందల ఎనిమిది మంచినీటి బోరు బావుల ను మరమ్మత్తులు చేపట్టడం జరి గిందన్నారు. బోరు బావులు మరమ్మ తులకు సంబంధించి దాదాపు 9 లక్షల రూపాయలతో అవసరమైన విడిభాగా లను మండల పరిష త్ నిధుల నుంచి కొనుగోలు చేశామన్నా రు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రస్తుత వేసవికాలంలో మంచినీటి సమస్య లేకుండా ఉండేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.



# పాడి పశువుల పట్ల వేసవిలో జాగ్రత్తలు తప్పనిసరి

## - తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించిన పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్

**గరుగుబిల్లి, మార్చి 31, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో రైతులు పాడి పశువులను ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో కాకుండా ఉదయం 9 గంటల్లోపు, సాయంత్రం 5 గంటల తర్వాత వాతావరణం చల్లగా ఉన్నప్పుడు మాత్రమే బయట మేతకు వదలాలని మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ వెల్లడించా రు. మండల పరిధిలోని ఉల్లిభద్ర పశు సంవర్ధకశాఖ కార్యాల యంలో ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈసందర్భముగా ప్రస్తుత వేసవికాలంలో పాడి పశువుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. రోజులో మూడు లేదా నాలుగు పర్యాయాలు చల్లని నీటితో పశువులను కడగాలని పేర్కొ న్నారు. వేసిన దాణాలో మినరల్ మిక్చర్ కలిపిపెట్టడం మంచిదని సూచించారు. అంతేకాకుండా దాణాలో తగినంత ఉప్పుశాతం ఉండేలా చూసుకోవాలని ఉదయం, సాయం త్రం పాలు తీసే అరగంట ముం దు పశువులను చల్లని నీటితో కడిగితే పాల దిగుబడి పెరిగే అవకాశం ఉందని తెలియజేశారు. అదేవిధం గా గొర్రెలు, మేకలకు తీసుకో వాల్సిన జాగ్రత్తలు గురించి పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్ కుమార్ వివరించారు. ప్రస్తుత వేసవిలో గొర్రెలు, మేకలు పెంపకం చేపడుతున్న వారు వాటి సంరక్షణ కోసం పలు జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. బయట పచ్చిక బయళ్లలో ఉదయం, సాయంత్రం చల్లగా ఉన్నప్పుడు మేపుతూ.... మధ్యాహ్నం నీడలో విశ్రాంతి కల్పించాలన్నారు. చూడితో ఉన్న వాటిని, రెండు నెలలలోపు పిల్లలు ఉన్న తల్లులను ఇంటి వద్దే ఉంచి ఆహారం అందించాలని మూగజీవా లకు చల్లని, పరిశుభ్రమైన నీరు అందేలా చూడాలన్నారు. నాటు కోళ్లను పెంచేవారు నిరంతరం గాలి తగిలెలా షెడ్లను ఏర్పాటు చేసు కోవాల్సి ఉందన్నారు. కోళ్ల మీద ఎండ వేడిమి ప్రభావం పడకుండా షెడ్ల మీద తాటి పీచుతో కప్పి తడుపుతూ ఉండాలన్నారు. అలాగే కోళ్లకు బెల్లం నీరు తాగించాలని రోగని రోధక శక్తిని పెంచడానికి విటమిన్లు కలిగిన మిశ్రమాన్ని పెట్టాలని సూచించారు. వ్యాధులు వ్యాపించకుండా ఎప్పటికప్పుడు వ్యాక్సిన్లు వేయించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ సురేష్ కుమా ర్ వివరించారు.



# క్రైస్తవ సోదర సోదరీమణులకు ఈస్టర్ పండగ శుభాకాంక్షలు

**బొబ్బిలి, మార్చి 31, మేజర్‌న్యూస్:** బొబ్బిలి పట్టణంలో గల సిపిఎం చర్చ్ లో ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈస్టర్ వేడుకల్లో బొబ్బిలి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పాల్గొన్నారు. ముందుగా క్రైస్తవ సోదర సోదరీమణులకు ఈస్టర్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చర్చ్ లో ఏసుక్రీస్తుకి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రేమ స్వరూపుడు అని, సహనం శాంతిని పంచిన కరుణమయుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడిగంజి రమేష్ నాయుడు, న్యాయవాది మజ్జి జగన్నాధ రావు తదితర పాస్టర్లు పాల్గొన్నారు.



# వైసీపీ హయాంలో కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎటువంటి మేలు జరగలేదు

## - టికెట్ రానివారికి నచ్చచెప్పే బాధ్యత తీసుకుంటాను
## - కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు



**విజయనగరం బ్యూరో, మార్చి 31, మేజర్‌న్యూస్:** ఎంపీ అభ్యర్థిగా అప్పలనాయుడు ని పార్టీ నిర్ణయం ఆనందంగా ఉందని కేంద్ర మాజీమంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు అన్నారు.ఆదివారం అశోక్ బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పాలనలో కేంద్రం నుండి ఎటువంటి మేలు జరగలేదన్నారు. టీడీపీ పార్టీ అధికారం లో ఉన్నప్పుడు మాత్రం కేంద్రం నుండి పనులు చేయించుకు న్నామని చెప్పారు. అయిన కూడా అనేక హామీలు కేంద్రం నెరవేర్చలేదు అని ఆనాడు నాతో సహా మిగతవారు రాజీనామా చేశామన్నారు. గడిచిన ఐదు ఏళ్ళు వైసిపి ఎంపీలు టైం పాస్ చేశారని విమర్శించారు కేంద్రం మన రాష్ట్రం కి 18 హామీలు ఇచ్చిందని, టీడీపి హయం లో వాటి నిర్మాణం కోసం భూములు సేకరించడం కూడా జరిగిందన్నారు. కానీ గత ఐదు ఏళ్ళు లో వాటిని ముందుకు తీసుకొని వెళ్లలేదన్నారు.కలిశెట్టి అప్పలనాయుడు టీడీపీ పార్టీ లో మంచి సేవ చేశారని, ఆయన సేవలను పార్టీ గుర్తించి ఎంపీ టికెట్ ఇచ్చిందన్నారు. చంద్రబాబు, లోకేష్ ఇచ్చిన అవకాశం అందిపుచ్చుకుని గెలుస్తానన్నారు. ఏడూ నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు అందరిని కలుపుకొని వెళతానన్నారు. ప్రజలు అందరు కూడా తనకి ఓటు వేసి అవకాశం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఎంపీ అయిన తరువాత విజయనగరం జిల్లా అభివృద్ధి కి కృషిచేస్తానని తెలిపారు. చంద్రబాబుని ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. నెల్లిమర్ల జనసేన అభ్యర్థిలోకం మాధవి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించే సమయం ఆసన్నమైందన్నారు. అన్ని వ్యవస్థలును నాశనం చేశారని విమర్శించారు. రాష్ట్రానికి ఏమిచేశారు అనే విషయం వైసిపిలో ఒక నాయకుడు కూడా చెప్పలేరన్నారు. రాష్ట్రంలో యువతను వ్యసనాలు కి బానిసలుగా మారుస్తున్నారన్నారు. ఈ అరాచకాలు అపాలంటే కూటమి అధికారంలోకి రావడం చాలా అవసరమన్నారు. నెల్లిమర్ల నియోజకవర్గం లో గెలిచి పవన్ కళ్యాణ్ కి బహుమతి గా ఇస్తానని ప్రకటించారు.ఈ సమావేశంలో విజయనగరం తెలుగుదేశం జనసేన బి.జె.పి.కూటమి అభ్యర్థి పూసపాటి అదితి గజపతిరాజు, ఐ.వి.పి.రాజు, కొండపల్లి కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లిభద్ర జంక్షన్‌లో వాహన తనిఖీలు

## ఎంపీడీవో సూర్యనారాయణ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు



**గరుగుబిల్లి, మార్చి 31, మేజర్‌న్యూస్:** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని ఉల్లిభద్ర జంక్షన్లో ఆదివారం వాహనాలు తనిఖీ చేశారు. ఈమేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్యనారా యణ ఆధ్వర్యంలో ఎస్ ఎఫ్ టి అధికారులు, పోలీసులు సంయుక్తం గా కారులు, తదితర వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈసంద ర్భంగా ఎంపీడీవో సూర్యనారాయణ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆక్రమమద్యం, నగదు తరలించకుండా ఉండేందుకు వాహన తనిఖీలను ముమ్మరం చేయడం జరిగిందన్నారు. పలు ప్రధాన రహదారుల పరిధిలోని జంక్షన్ లో వాహనాలను తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా నగదు తీసుకు వెళితే అందుకు తగిన ఆధారాలతో తీసుకువెళ్లాల్సి ఉందన్నారు. తగిన ఆధారాలను చూపించిన లేనియెడల ఆడబ్బును సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఎన్నికల కమిషన్ నియమాలు తుచ తప్పకుండా పాటించాలని పేర్కొ న్నారు. ఈపరి శీలనలో ఎఫ్ ఎస్ టి అధికారులు బర్లి గౌరీశంక్రరావు, ఎన్ కులశేఖర్, పోలీస్ కానిస్టేబుల్‌లు కె శంకర రావు, సిహెచ్ ప్రకాష్ కె ఉమామ హేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలు భావితరాలకు అనుసరణీయం

## డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి



**విజయనగరం టౌన్, మార్చి 31, మేజర్‌న్యూస్:** జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలు భావితరాలకు అనుసరణీయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. ఈరోజు ఐ.ఐ.ఎఫ్.ఎల్. మరియు జీతో స్వచ్ఛంద సంస్థ మహిళా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో అహింసా రన్ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.ఎన్.సి.ఎస్. జంక్షన్ వద్దనున్న మహాత్మా గాంధీ విగ్రహం నుండి అహింసా రన్ ప్రారంభమైంది. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి కార్యక్రమాన్ని ప్రారంభించి అహింస జ్యోతిని నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసా మార్గాన్ని అనుసరించి దేశానికి స్వాతంత్రాన్ని తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతిపితగా వెలుగొందుతున్నారని అన్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఆయన పాత్ర కీలకమైనది అని అన్నారు. ఎందరో మహానుభావులు తమ ధన ప్రాణాలను పణంగా పెట్టి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. అటువంటి అహింసా మార్గాన్ని మననం చేసుకుంటూ ఈరోజు జీతో మహిళా విభాగం స్వచ్ఛంద సంస్థ అహింసా రన్ నిర్వహించడం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ అభివృద్ధికి చూపిన వారి మార్గాలను అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణం నుండి కార్పొరేషన్ స్థాయికి ఎదిగిన నగరానికి అభివృద్ధితోపాటు సుందరీకరణకు అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. నాలుగు సంవత్సరాలు పది నెలల్లో తొలి ప్రాధాన్యతగా మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేసామన్నారు. తదనంతరం నగర సుందరీకరణకు ఏర్పాట్లు చేసామన్నారు. దీంతో ప్రస్తుతం నగరమంతా అందంగా తీర్చి తీర్చిదిద్దబడిందని చెప్పారు. ప్రజోపయోగ కార్యక్రమాలు ఏ ఒక్కరు తలపెట్టిన అందుకు తమ వంతు సహకారం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జీతో మహిళా విభాగం చైర్ పర్సన్ రీమా కొఠారి, చీఫ్ సెక్రటరీ హర్షిత సురానా, పాయల్ ,జ్యోతి, మిత్తా తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ.. దోమతెరలను వినియోగించండి

## గిరిజనులకు డి ఎం ఓ విజ్ఞప్తి



**పార్వతీపురం రూరల్/జీఎల్ పురం, మార్చి 31, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో ఫీవర్ సర్వలెన్స్ చేపట్టి మలేరియా,డెంగ్యూ మొదలగు జ్వరాలను సత్వరమే గుర్తించాలని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు స్పష్టం చేశారు. ప్రధానంగా గిరిజనులు మలేరియా బారిన పడకుండా ఉండాలంటే ప్రభుత్వం పంపిణీ చేస్తున్న దోమతెరలను తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన గిరిపుత్రులకు అవగాహన డివిజన్లోని జి ఎల్ పురం మండలం జర్న గ్రామాన్ని శనివారం రాత్రి వైద్య బృందంతో సందర్శించి దోమల నివారణకు సిబ్బంది అక్కడ చేపట్టిన ఫాగింగ్ నిర్వహణను ఆయన పరిశీలించారు. గ్రామంలో దోమల నివారణ మందు స్ప్రేయింగ్,ఫీవర్ సర్వలెన్స్ చేసి,.జ్వర నిర్ధారణ పరీక్షల నివేదికలను పరిశీలించారు.అక్కడ ప్రజలతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు.ఎవరికైనా జ్వరం అనిపిస్తే గ్రామంలో ఉన్న వైద్య సిబ్బందికి వెంటనే తెలియజేయాల నీ,దోమ తెరలు వినియోగంపై అవగాహన కల్పించారు. వేసవి రీత్యా శరీరంలో నీటి శాతం తగ్గుతూ వస్తుందని తరచుగా నీరు,ద్రావణాలు తీసుకోవాలని లేకపోతే శరీర ఉష్ణోగ్రతలు పెరుగుతాయని,పిల్లల విషయంలో మరింత శ్రద్ధ చూపాలని వివరించారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు ఫీవర్ సర్వే చేపట్టి జ్వర లక్షణాలున్న వారిని గుర్తించిన వెంటనే నిర్ధారణ పరీక్షలు జరపాలని ఆదేశించారు. సిబ్బంది సమన్వయంతో దోమల నివారణ చర్యలు చేపట్టి, డ్రైడే పాటించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు.సమిష్టి కృషితో జ్వరాలు ప్రబలకుండా నివారించవచ్చని అన్నారు. అనంతరం దుడ్డుఖల్లు పిహెచ్సి తనిఖీ చేసి. ఓపి,ల్యాబ్ రికార్డులు తనిఖీ చేసి జ్వరాలు ఏమేరకు నమోదు అవుతున్నాయి, వాటి నిర్ధారణ పరీక్షల నివేదికలు పరిశీలించారు. గ్రామంలో అభ్యర్ధన తండాలో రాత్రంతా బస చేసి పరిస్థితిని క్షుణ్ణంగా అధ్యాయనం చేశారు. ఆయనతోపాటు ఏఎంఓ సూర్యనారాయణ, సబ్ యూనిట్ అధికారి నారాయణరావు, పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ, ఈఓ సత్యరాజు, ఎంటిఎస్ ఆదినారాయణ, వైద్య సిబ్బంది కావేరి, రోషిని, ధర్మారావు, గోవిందరావు, అంగన్వాడీ సిబ్బంది శోభారాణి, గ్రామస్తులు ఉన్నారు.

# చేసిన అభివృద్దే గెలిపిస్తుంది..

## పలాస ప్రెస్ మీట్‌లో మంత్రి డాక్టర్ సీదిరి



మందస..... శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం పలాస ప్రగతి భవనంలో మాట్లాడుతూ..ఎలక్షన్ కమిషన్ నుంచి వచ్చిన ప్రత్యేకమైన ఉత్తర్వులు చూసామని,వాలంటీర్లు ఎవరూ ఫించన్లు పంచరాదు..మొబైల్ ఫోన్లను సచివాలయాలకు అందించాలని, వాలంటీర్లు ఎవరూ సేవలు అందించరాదని దాని సారాంశమని మంత్రి అన్నారు. వాలంటీర్లు పై కంప్లైంట్ ఇచ్చింది నిమ్మగడ్డ రమేష్ చౌదరని,ఈ నిమ్మగడ్డ రమేష్ చౌదరి గతంలో రాష్ట్ర ఎన్నికల కమీషనర్ గా ఉండేవారడని, ఉన్నతమైన పథవులో ఉన్నప్పటికీ చంద్రబాబు కోసం మాత్రమే పని చేసాడని మంత్రి తెలిపారు. గతంలో మన రాష్ట్రంలో జరగవలసి ఎన్నికలను సహితం ఆపిన వ్యక్తి ఈ రమేష్ చౌదరని,చంద్రబాబు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తని, గతంలో ఎన్నో ఇబ్బందులు ప్రజలకు పెట్టాడని ఈ విషయం మనందరికీ తెలుసని ఆయన అన్నారు. ఈ రమేష్ చౌదరి రిటైర్ అయిన తరువాత ఒక వ్యవస్థను ఏర్పాటు చేసి చంద్రబాబు కోసం పని చేస్తున్నాడని.. బీసీలకు ఉన్న రిజర్వేషన్ ఉండకూడదని సర్పంచ్ ఎన్నికల్లో బీసీలు పై విషం చిమ్మాడని ఆయన అన్నారు. జన్మభూమి కమిటీ సభ్యులు వద్ద మోకరెల్లి చేతులు కట్టుకునేలా చేసాడని, అధికారం కోసం ఆర్భాటం తప్పా చంద్రబాబు ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని అటువంటప్పుడు చంద్రబాబు కి అధికారం దేనికని మంత్రి ప్రశ్నించారు. విధ్య, వైద్య మరియు పారిశ్రామిక రంగాల్లో మన ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఎన్నో విప్లవాత్మక మార్పులు తుసుకొస్తే.. పద్నాలుగేళ్ల ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చేసిన నీకు చెప్పుకోవడానికి ఏముందని చంద్రబాబుని ప్రశ్నించారు, అవ్వా తాతల ఉసురు నీకు తగులుతుందని, మరో నెల పదిహేను రోజుల్లో ఈ దరిద్రం శాస్వతంగా మన రాష్ట్రంలో రూపుమాపేందుకు ప్రజలందరూ సిద్దం కావాలని మంత్రి డాక్టర్ సీదిరి పిలుపునిచ్చారు.

## భక్తిశ్రద్ధలతో కన్యకా పరమేశ్వరి ప్రతిష్ఠా

# శత జయంతి ఉత్సవాలు



అనకాపల్లి, మార్చి 31, మేజర్ న్యూస్: అనకాపల్లి పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలు ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా శ్రీకాకుళం శ్రీచక్ర శ్రీరాజరాజేశ్వరి దేవి ఆశ్రమ పిఠాధిపతి గురువు తేజోమూర్తుల బాల భాస్కర్ శర్మ హజరుకాగా ఆయనకు ఆలయం మర్యాదలతో పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అమ్మవారికి గురువు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మండపములో లలిత సహస్రనామ స్తోత్రం, శ్రీ చక్రములకు సుమారు 500 మంది మహిళల స్వహస్తములతో శ్రీ చక్రములకు కుంకుమ పూజలను భక్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేసిన లలితా సహస్ర పారాయణము, ఖడ్గమాల సూత్ర పారాయణం ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రతిష్ట శత జయంతి ఉత్సవముల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుఫోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు అండగా వైసీపీ ప్రభుత్వం

## వారి సంక్షేమానికి మరిన్ని పథకాలు

## : వైసీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ

**విశాఖపట్నం, మార్చి 31, మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం విశాఖ ఫిషింగ్ హార్బర్ ను విశాఖ దక్షిణ నియోజక వర్గ వైఎస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి వాసుపల్లి గణేష్, విశాఖ లోక్ సభ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ సందర్శించారు. ఈ నేపథ్యంలో విశాఖ లోక్ సభ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ మాట్లాడుతూ, మత్స్యకారులను వైసీపీ అదుకొంటుందని తెలిపారు. మత్స్యకా రులకు చేయూతనిచ్చేందుకు మరిన్ని సంక్షేమ పథకాలను వైసీపీ అమలు జరుపు తుందని హామీ ఇచ్చారు. ఇక మత్స్యకా రులకు వైసీపీ మొదటి నుంచి అండగా ఉందని పేర్కొన్నారు. అలానే ఫిషింగ్ హార్బర్ లో అమ్మకా నికి పెట్టిన రకరకాల చేపలను పట్టుకొని వాటి వివరాలను అడిగి



తెలుసుకొన్నారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు కూడా పాల్గొన్నారు.

# పట్టణంలో భరత్ కుమార్ దంపతులకు బ్రహ్మారథం

## ప్రచారానికి పూలవర్షంతో స్వాగతం పలికిన కార్యకర్తలు.

అనకాపల్లి, మార్చి 31,మేజర్ న్యూస్: పట్టణంలోని జీవీఎంసీ 80వార్డులో కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ నగర్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో అనకాపల్లి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ వారి సతీమణి నివేదిత పాల్గొన్నారు. ఎక్కడికక్కడ భరత్ కుమార్, నివేదిత దంపతులకు ప్రజలు బ్రహ్మరథం పడుతూ సాగిన ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్తూ మే 13 న జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మల సాల భరత్ కుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని అన్నారు. నేను ప్రచారానికి వెళ్తున్నప్పుడు ప్రజల నుంచి విశేష స్పందన



లభించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివి నరసింహారావు, కంటపల్లె వెంకట్రావు, జి గణేష్, లోకేష్, కేయం నాయుడు, విల్లురి శివసూరి, వేగి త్రినాథ్, కర్రీ రుద్రీ నాయుడు, బుద్ధ శ్రీను, 81 వ వార్డు అంబేద్కర్ నగర్ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ స్థలంలో అక్రమ కట్టడాలు పై పిర్యాదు

జి.మాడుగుల.మార్చి 31,మేజర్ న్యూస్ :మండల కేంద్రంలో ఉన్న ఆర్టీసీ స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను నిలుపుదల చేసి స్థలాన్ని ఆర్టీసీ కు అప్పగించాలని ఆర్టీసీ అధికారులు స్తానిక తహశీల్దార్ కు, పోలీ దీంతో ఈ స్థలంపై స్థానిక కూడా జరిగినట్టు వినికిడి. ఈ విధంగా అమ్మకం జరిగిన స్థలం లో మండల కేంద్ర లో నివాసం ఉంటున్న ఓ దర్జీ కట్టడాలు ప్రారంభించినటు తెలుసుకున్న %ు%ఆర్టిసి అధికారులు తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు.

# దక్షిణంలో దూసుకుపోతున్న వంశీ కృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం, మార్చి 31, మేజర్‌న్యూస్:** దక్షిణ నియోజకవర్గం 29వ వార్డు, రామజోగిపేట, దండుబజార్, పెంటవీధి, బుజింగరావు పేట, ఏరియాలలో తెలుగుదేశం జనసేన, భాజపా (ఉమ్మడి) అభ్యర్థి శ్రీ వంశీ కృష్ణ ఎన్నికల ప్రచారం చేసారు. ఆ ఏరియాల్లో ప్రజల అవసరాలు తెలుసుకున్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ రావాలంటే ఉమ్మడి ప్రభుత్వం రావాలి అన్నారు. ఆ ఏరియా ప్రజలు వంశీ కృష్ణకి బ్రహ్మరధంపట్టారు, అడుగుడుగునా హారతులు పట్టారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కార్యకర్తలు ఉత్సాహంతో ప్రచారం చేసారు. ఈ ప్రచారంలో 29వ వార్డు జనసేన వార్డు అధ్య క్షులు శ్రావణ్, టీడీపీ వార్డు అధ్యక్షులు ఉరికూటి గణేష్, బీజేపీ వార్డు అధ్యక్షులు దుండి త్రినాధ రావు, బీజేపీ నాయకులు అత్తిలి శంకరరావు, రాంకు మార్, జనసేన పార్టీ నాయకులు శివప్ర సాద్ రెడ్డి, టీడీపీ నాయకులు పొడుగు కుమార్, బుచ్చా రామి రెడ్డి, వానపల్లి ఫణి కుమారి, తెలుగుదేశం, జనసేన, బిజెపి, వార్డు అధ్యక్షులు, మహిళా కార్యకర్తలు, అభిమనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఋషికొండ బీచ్‌లో యువకులను కాపాడిన లైఫ్ గార్డులు



విశాఖపట్నం మార్చ్ 31, రుషికొండ సముద్ర తీరంలో మునిగిపోతున్న హైదరాబాదు కు చెందిన ఇద్దరు యువకులను ఆదివారం జీవీఎంసీ లైఫ్ గార్డులు రక్షించి వారి ప్రాణాలను కాపాడారని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. రుషికొండ సముద్ర తీరంలో హైదరాబాదు ప్రాంతానికి చెందిన రాజు వయస్సు 26, సునీల్ కుమార్ వయస్సు 25 సముద్రంలో స్నానాలకు వెళ్లి అలలకు చిక్కుకొని లోపలికి వెళ్ళిపోతు కేకలు పెడుతున్న వారిని జీవీఎంసీ లైఫ్ గార్డులు సతీష్ ,రాజు సకాలంలో స్పందించి వారిని రక్షించి, ఒడ్డుకు చేర్చి వారి ప్రాణాలను కాపాడారని కమిషనర్ తెలిపారు.విశాఖ నగరానికి విచ్చేస్తున్న సందర్శకులు, పర్యాటకులు, నగర ప్రజలు నగరంలో గల సముద్ర తీర ప్రాంతాల్లో సరదాగా స్నానాలు చేసేందుకు వెళ్ళి ప్రాణాలను పోగొట్టుకుంటున్నారన్నారు. జీవీఎంసీ ఏర్పాటుచేసిన లైఫ్ కార్డులు నిత్యం నిఘాతో పరిశీలిస్తూ వారి ప్రాణాలను కాపాడుతున్నారని ఆయన తెలిపారు. బీచ్ అందాలను ఆహ్లాదకరంగా ఆస్వాదించాలని , సముద్ర లోతుల్లోకి వెళ్లి ప్రాణాలను పోగొట్టుకోరాదని కమిషనర్ సందర్శకులకు పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

# ప్రజాశాంతి పార్టీలో భారీగా చేరికలు..



## పార్టీలోకి ఆహ్వానించిన జాతీయ అధ్యక్షులు డాక్టర్ కేఏ పాల్

కంచరపాలెం, మార్చి 31, (ప్రభన్యూస్): విశాఖ అభివృద్ధి, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, నిరుద్యోగ సమస్యలు లేకుండా చేయాలంటే విశాఖపట్నం ఎంపీగా తనని అందరూ గెలిపించాలని డాక్టర్ కె పాల్ అన్నారు. గాజువాక నియోజకవర్గం నుండి భారీగా వచ్చిన కార్యకర్తలు ప్రజాశాంతి పార్టీలో చేరికలు జరిగాయి. వైసిపి బిజెపి జనసేన టిడిపి పార్టీలో నుండి భారీగా చేరికలు ప్రజాశాంతి పార్టీలో జరిగాయని ఆయన తెలియజేశారు. ప్రజాశాంతి పార్టీ జాతీయ అధికార ప్రతినిధి జిలకర రవికుమార్ మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలతో వచ్చి ప్రజాశాంతి పార్టీలో చేరిన కాకినాడ ఈశ్వరరావు అభినందిస్తూనన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కోఆర్డినేటర్ బాబో జీ రావు. భీమిలి నియోజకవర్గ నాయకులు పశ్చిమ నియోజకవర్గం నాయకురాలు ఎం ఝాన్సీ, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# వైసీపీకి మద్దతుగా ప్రజలు నిలవాలి

## డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

**విజయనగరం టౌన్, మార్చి 31, మేజర్‌న్యూస్:** మండలంలోని జమునారాయపురంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఇరు నేతలు తమ ప్రాంతానికి చేరుకోవడంతో స్థానికుల లో ఆనందం వ్యక్తం అయింది. ప్రజలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆనంద ఉత్సాహాల నడుమ వారికి ఘనంగా స్వాగతం పలికారు. పులి వేషాలు, డప్పు వాయిద్యాలతో ఆ ప్రాంతం కోలాహలంగా మారింది. అడుగడుగునా జనం నీరాజనాలు పలికారు. మహిళలు హారతులిచ్చి దీవించారు. సందడి వాతావరణంగా జరిగిన ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వెళ్లి వైసీపీకి మద్దతుగా ప్రజలు నిలవాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి పార్లమెంట్ సభ్యునిగా బెల్లాన చంద్రశేఖర్ ను, శాసనసభ్యుడిగా కోలగట్ల వీరభద్ర స్వామిని గెలిపించాలని కోరారు. అనంతరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర రావు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో సుపరిపాలనగా సాగిందన్నారు. మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను శతశాతం అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. వాలంటరీ, సచివాలయ వ్యవస్థ ద్వారా అవినీతి రహితంగా పూర్తి పారదర్శకంగా అర్హులందరికీ పథకాలను అందించామన్నారు. ఒకటో తేదీ కల్లా వృద్ధులకు పింఛన్లను నేరుగా తెచ్చి అందించామన్నారు. స్థానికంగా కోలగట్ల వీరభద్ర స్వామి గ్రామాభివృద్ధికి



అనేక చర్యలు చేపట్టారన్నారు. అలాగే నగరంలో ఎన్నో ఏళ్లుగా తాగునీటి సమస్య ఉందేదని ఇది గ్రహించిన ఆయన 11 వాటర్ ట్యాంకులు, 585 ఇంటర్ కనెక్షన్లను ఏర్పాటు చేసి రోజు విడిచి రోజు నీటి పంపిణీకి చర్యలు చేపట్టారన్నారు.నగర అందాలను మరింతగా తీర్చిదిద్దారన్నారు. నగర రూపురేఖలను పూర్తిగా మార్చిన ఘనత కోలగట్లకే దక్కుతుందన్నారు. మరోసారి తమకు అవకాశం ఇచ్చినట్లయితే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు, పిఏసిఎస్ అధ్యక్షుడు కెల్ల త్రినాధరావు, కే ఏపీ రాజు,గ్రామ సర్పంచ్ యడ్ల సత్తిరాజు, సువ్వాడ శ్రీను, వైసిపి నాయకులు కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## వాహన డ్రైవర్లుకు శిక్షణ తరగతులు



**పార్వతీపురం రూరల్, మార్చి 31, మేజర్‌న్యూస్:** ప్రజల ఆరోగ్య విషయంలో ప్రభుత్వం చేపడుతున్న 102, 104, 108 వాహనాల డ్రైవర్లకు జిల్లా ఫ్లీట్ మేనేజర్ రామకృష్ణ ఆదివారం స్థానిక ఎన్జీవో హోం లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కు ఎటువంటి ఇబ్బంది లేకుండా వాహనాల కండిషన్ ను ఎప్పటికప్పుడు పరిశీలించి, ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలన్నారు. వాహనాల అన్ని రికార్డులను, ఫిట్ నెస్ ను, వాటి పరిస్థితిని పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి తరలిస్తున్న రోగులకు మంచి సేవలను అందించాలని సూచించారు. వాహనాల పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. 102, 104, 108 సేవల పట్ల సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో 108, 104 జిల్లా మేనేజర్లు మన్మధనాయుడు, దుర్గాప్రసాద్,102, 104, 108 ఆపరేషన్ ఎక్సిక్యూటివ్ లు విజయకుమార్, రాజశేఖర్, మురళీకృష్ణ సిబ్బందిపాల్గొన్నారు.

## కళావతమ్మ మృతి పట్ల సంతాపం

# వ్యక్తం చేసిన బేబీ నాయనా



**బొబ్బిలి, మార్చి 31, మేజర్‌న్యూస్:** తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షులు గౌరవ శ్రీ కింజరాపు అచ్చెంనాయుడు మాతృమూర్తి కళావతమ్మ మృతిపట్ల బేబీ నాయనా ప్రగాఢ సంతాపం తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని చెప్పారు.

# శ్రీముఖలింగంలో హోరెత్తించిన వైసీపీ ప్రచారం

## పార్టీలో మాజీ సర్పంచ్‌తో పాటు 100 కుటుంబాలు చేరికలు

**జలుమూరు, మార్చి 31, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి.మాజీ డిప్యూటీ సీఎం జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట సిట్టింగ్ శాసనసభ్యులు, ధర్మాన కృష్ణ దాస్ ఎన్నికల ప్రచార కార్యక్రమం హోరెత్తించారు. డప్పుల మోతలతో.మహిళలు డాన్స్ లతో.ప్రచార కార్యక్రమాన్ని సరికొత్త ఊపు తెప్పించారు. గ్రామస్తులు దాసన్నకు వెన్నంట నిలవగా. యువత అంతా యువ నాయకులు చినబాబు పెదబాబు లకు తోడు రాగా.ప్రచార కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. శ్రీముఖలింగం వీధుల్లో. ఇంటింటా యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామలింగం నాయుడులకు బ్రహ్మ రథం పట్టారు. నుదుటి తిలకాలు కర్పూర హారతులతో ముంచేత్తారు. మళ్లీ జగనన్నను దాసన్నను గెలిపించుకుంటామ ని. చిరునవ్వులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామలింగం నాయుడు లు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మళ్లీ జగనన్న



ప్రభుత్వాన్నీ తెప్పించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీముఖలింగం మాజీ సర్పంచ్ బసవ యోగేశ్వరరావు తో పాటు 100 కుటుంబాలు తెలుగు దేశం పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వీరందరిని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు కనసు సీతారాం తో పాటు స్థానిక ఎంపీటీసీ కరుకోల హరిప్రసాద్, బసవ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ పై దాడి



**మందస, మార్చి 31, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం మందస మండలం లో ఆర్టీసీలో అవుట్సోర్సింగ్ విధులు నిర్వహిస్తున్న డ్రైవర్ పై దాడి బుదారిసింగ్ గ్రామ సమీపంలో గాడి. దేవరాజుపై దాడి పోలీసులే సివిల్ దుస్తుల్లో వచ్చి దాడి చేశారని బాధితుడి ఆరోపణ ఆరు నెలల క్రితం వైకాపా నుంచి తెదేపా లో చేరిన దేవరాజు వైకాపా నేతల ప్రోద్బలం తోనే పోలీసులు దాడి చేశారని బాధితుడి ఆరోపణ గాయాలు పాలైన వ్యక్తి ని హరిపురం పీహెచ్ కి తరలింపు ఆసుపత్రిలో బాధితుడిని పరామర్శించిన టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగౌతు శిరీష బాధితుడిని ఓదారుస్తూ కంట తడి పెట్టిన తెలుగుదేశం పార్టీ పలాస ఎమ్మెల్యే అభ్యర్థి శిరీష దాడిని తీవ్రంగా ఖండించిన గౌతు శిరీష సురేష్ పాణిగ్రాహి గత నాలుగున్నర ఏళ్లగా టిడిపి నాయకులు పైన కార్యకర్తలను అనేక విధాలుగా ఇబ్బంది గురి చేస్తున్నాడు అన్నారు వైసిపి పార్టీని వీడి టిడిపి పార్టీలో చేరిన వారందరూ పైన సురేష్ పాణిగ్రాహి బెదిరింపులకు పాల్పడు తున్నాడు అన్న శిరీష గతంలో సురేష్ పాణిగ్రహ పై అనేకసార్లు ఫిర్యాదులు చేసినా పోలీసులు పట్టించుకోలేదు అన్నారు వైసిపి పార్టీని వీడి టిడిపిలో చేరిన వారిని ప్రాణాలు తీయడానికైనా సిద్ధపడుతున్నారని ఆరోపించిన గౌత శిరీష ఇప్పటికైనా మా కార్యకర్తలపై దాడులు చేస్తుంటూ వస్తున్నారు అంటే వైసిపి నాయకుడు అయిన వాలు ఓడిపోతామని ఒకే ఒక కారణంతో మా కార్యకర్తలు పై దాడులు చేస్తున్నారు అని తెలిపారు.

# లోకేష్ నుంచి నాగార్జునకు పిలుపు

## పునఃపరిశీలన చేస్తారని నమ్మకం: కిమిడి నాగార్జున

**చీపురుపల్లి, మార్చి 31, మేజర్‌న్యూస్:** అసెంబ్లీ స్థానం తనకే ఇస్తారని ఆశిస్తున్నట్టు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. స్థానిక తన నివాసంలో ఆదివారం కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆఖరి జాబిత ఇచ్చిన తర్వాత చీపురుపల్లిలో నిరాశ నిస్పృహలు వచ్చిన మాట వాస్తవం అన్నారు. జనాల్లో ఇంత ప్రతిస్పందన వచ్చింది అంటే నాలుగు సంవత్సరాల పది నెలలుగా క్షేత్రస్థాయిలో ఎంత కష్టపడ్డానన్నది ఒక నిర్వచనం మాత్రమే అన్నారు. బొత్స సత్యనారాయణ ఉన్న నియోజకవర్గంలో ఏ రకమైన రాజకీయం చేస్తే ప్రజలందరూ మనల్ని అభిమానిస్తారని గుర్తించి దానికి తగ్గట్టుగానే ప్రతి ఇంట్లో నాగార్జున అనే వ్యక్తి అంటే ఏంటనే తెలుసుకునే రాజకీయం చేయడం అనేది జరిగిందన్నారు. మరి ఈ విషయాలన్నీ కూడా ఒక ఎత్తైతే నారా లోకేష్ కార్యాలయం నుంచి ఫోన్ రావడం అనేది జరిగిందని, సమావేశం కోసం అక్కడికి రమ్మని చెప్పడం జరిగిందన్నారు. కార్యకర్తలు, నాయకులు అందరితో కూడా ఇదే విషయం చర్చించడం జరిగిందని, నారా లోకేష్ దగ్గరికి వెళ్లి ఇక్కడున్న వాస్తవ పరిస్థితులు ఏంటి అనేది తెలియజేస్తామన్నారు. అదే విధంగా చీపురుపల్లి సీటు గురించి పునరాలోచించమని చెబుతూ చీపురుపల్లి సీటు తనకే తిరిగి రాబోతుంది



అన్న నమ్మకం కూడా తనలో ఉందన్నారు. ఈ సమావేశంలో నాలుగు మండలాల టీడీపీ నాయకులు రౌతు కాము నాయుడు, పైల బలరాం, తాడ్దే సన్యాసి నాయుడు, దన్నాన రామ చంద్రుడు, సారేపాక సురేష్ బాబు, మండల చంటి, మహంతి రమణ మూర్తి, మహంతి అప్పలనాయుడు, అరతి సాహు, శనపతి శ్రీనివాసరావు, బూటు శ్రీను, సారిక మోహన్, మణికంఠ, నానిరాజు, పిన్నింటి సన్యాసి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# లిల్లీరాణికి ఘనంగా వీడ్కోలు

## - కదలి వచ్చిన ఆశ్రమ పాఠశాలల సిబ్బంది
## - హాజరైన రాష్ట్ర ఎన్ జి ఓ ప్రధాన కార్యదర్శి పురుషోత్తం నాయుడు



**సీతంపేట, మార్చి 31, మేజర్‌న్యూస్:** సీతంపేట ఆశ్రమ ఉన్నత పాఠశాల గ్రేడ్ వన్ ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేసిన అంపిలి లిల్లీరాణి కి ఆదివారం ఘనంగా వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తదుపరి హెచ్ఎంగా భాధ్యతలు చేపట్టిన పి పద్మశ్రీ, డిప్యూటీ మేట్రిన్ పి అమల నేత్రుత్వంలో పాఠశాల సిబ్బంది లిల్లిరాణి, లిల్లీ పుష్పనాదం దంపతులను గజమాలతో సత్కరించారు. ఈ ఏ పి ఎన్ జి ఓ ప్రధాన కార్యదర్శి చౌదరి పురుషోత్తం నాయుడు మాట్లాడుతూ ఉద్యోగ చరమాంకం ముగిసిందని, భార్యా భర్తలు ఇరువురు ఇకపై సమాజ సేవకు మీరు ఉపయోగ పడాలని అయన ఆకాక్షించారు. ఇప్పటికే లిల్లీపుష్పనాదం సమాజ సేవతో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల సమస్య పై స్పందిందిస్తున్నారని నాయుడు లిల్లీ పుష్ప నాదాన్ని కొనియాడారు. ఏపీ ఎన్జి ఓ సంఘం ఎర్పడి 73ఏళ్ల తరువాత జిల్లా కు ప్రధాన కార్య దర్శిగా ఎంపిక కావడం సంతోష కరమైన విషయమని జిల్లా ఎన్ జి ఓ అధ్యక్షులు సాయిరాం అన్నారు. ఎంత కాలం పనిచేసామని కాకుండా ఎందరు హృదయాలు గెలిచామన్నదే ముఖ్యమని రిటైర్డ్ ఆర్డీఓ పి ఎం జి బాబు అన్నారు. పదవీవిరమణ జరిగింది అంటే ఇక ఇక్కడే వలువలు వదిలేయాలని రిటైర్డ్ గ్రూప్ 1అధికారి లిల్లీరాణి సోదరులు సాల్మన్ రాజు అన్నారు. పదవులో ఉన్న గౌరవం రిటైర్డ్ అయ్యాక ఉందన్నారు. సీతంపేట, పార్వతీపురం డిప్యూటీ డైరెక్టర్లు అన్నాదొర, రుక్మానంగదర రావు, ఐడిటి డి ఏ ఏ పీఓ రోసిరెడ్డి మాట్లాడుతు లిల్లీ రాణి ఎన్నో అవార్డులు, ఉన్నంతధికారులు తో గవర్నర్ మెప్పు పొందడం సంతోషకర విషయమని కొనియాడారు. లిల్లీ రాణి, లిల్లీ పుష్ప నాదం బంధు వర్గం తో పాటు, ఉపాధ్యాసంఘ ప్రతినిధులు, అన్ని ఆశ్రమ పాఠశాల హెచ్ ఎం లు, ఉపాధ్యాయ సిబ్బంది, పార్వతీపురం, పాలకొండ ఎన్ జి ఓ అధ్యక్షులు కిషోర్, రంగాచారి, గిరిజన సంఘం ప్రతినిధులు సుబ్బారావు, శేషగిరి, నారాయుడు, సుందర్ రావు, భాస్కర్ రావు, చెంద్రరావు, తదితరులు పాల్గొన్నారు. ఐటిడిఏ ఉద్యోగసంఘ అధ్యక్షులు పీఓ సి సి సతీష్, అనేక సంఘాల ప్రతినిధులు భరత్ కుమార్, మోహన్, ధర్మారరావు, పెద్ద ఎత్తున ఉపాధ్యాయలు హాజరయ్యారు. ఇదంతా పాలకొండ ఎన్ జి ఓ గౌరవ అధ్యక్షులు, లిల్లిరాణి భర్త లిల్లిపుష్ప నాదం చలువని చెప్పక తప్పదు. వచ్చే అతిధిలు అందరికి మేట్రిన్ అమల ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాట్లు చేసారు.

# టీడీపీలో 100 కుటుంబాలు చేరిక



**లక్కవరపుకోట, మార్చి 31, మేజర్‌న్యూస్:** మండలం లోని రెల్లిగైరమ్మపేట గ్రామం నుంచి మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లు నాయుడు మాజీ జెడ్పిటిసి కరెడ్ల ఈశ్వరరావు మాజీ ఎంపీపీ కొల్లి రమణమూర్తి సారథ్యంలో లక్కవరపుకోటలో శృంగవరపుకోట నియోజవర్గ ఉమ్మడి అభ్యర్థి కోళ్ల లలిత కుమారి నివాసం వద్ద నియోజకవర్గ ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి సమక్షంలో వైస్సార్సీపీ నాయకులు తుంపాల అప్పన్నదొర వారి అనుచరవర్గం నుండి 100 కుటుంబాలు 300కి పైగా టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు వీరిలో వరుసగా తుంపాల అప్పన్న (ఎక్స్ వైస్ సర్పంచ్), పినిశెట్టి సత్తిబాబు (వార్డ్ మెంబర్),పోలిపల్లి లక్ష్మి (7వ వార్డ్ మెంబర్),పినిశెట్టి సతీష్,భూపతి చిన్నస్వామి, సత్తిబాబు,అప్పల రాము, భూతయ్య, రామారావు, గన్ను శ్రీనివాసరావు,పైడి బాబు, తుంపాల నరేష్, పిల్ల అప్పన్న దొర, బత్తిని ఏర్ని నాయుడు, ముత్యాల గోవింద, కోన త్రినాధ్, గనివాడ అప్పల రాము,పి.మహేష్,కేర్రు దుర్గా,సన్యాసమ్మ,స్వాతి వారి యొక్క కుటుంబాలు మొత్తం తెలుగుదేశం పార్టీలోకి చేరారు.వారందరిని కోళ్ల లలిత కుమారి మర్యాదపూర్వకంగా టీడీపీ కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్.కోట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత మరియు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల సొమ్మును సొంత కాంట్రాక్టర్లను ఊడ్చిపెట్టిన జగన్ రెడ్డి

## శృంగవరపుకోట నియోజకవర్గ ఉమ్మడి పార్టీ అభ్యర్థి కోళ్ల లలిత కుమారి




**లక్కవరపుకోట, మార్చి 31, మేజర్‌న్యూస్:** రాష్ట్రము లోచ్చి ప్రతీనెలా ఒకటో తేదీనే వృద్దులు వికలాంగులకు వితంతువులకు ఇవ్వవలసిన పెన్షన్ డబ్బులు తమ పార్టీ కి చెందిన సొంత కాంట్రాక్టర్స్ కి ఇచ్చేసి ఇప్పుడు ఈ సి వాలంటీర్స్ ను పెన్సన్ పంపిణీలో పాల్గినకుండా చేయడం వలన పెన్సబ్స్ లేట్ అవు తాయని చెబుతా వైసీపీ నాయకులూ వై ఎస్ జగన్ తప్పించుకునే ప్రయత్నం చేస్తూ నాటకాలు ఆడు తున్నారని న్నారని శృంగవరపుకోట నియోజకవర్గ ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి ఆరోపించారు ఆదివారం ఎల్ కోట లో ఆమె విలేకర్ల సమావేశం లో పాల్గొని మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శిలతో పింఛన్లు పంపిణీ చేయుంచకపోవడానికి నిధుల కొరతే కారణం గాని ఎన్నికల కమిషన్ కాదు అని ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా యుద్ధప్రాతిపదికన పింఛన్ల పంపిణీ చెయ్యాలి అని డిమాండ్ చేశారు టీడీపీ అధికారంలోకి రాగానే ఇంటివద్దకే నెలకు రూ.నాలుగు వేల పింఛన్ అందిస్తోంది అని సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పింఛన్లు ఒకటో తారీఖున వారి ఇంటికి చేర్చేందుకు జగన్ రెడ్డి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు స్ ఒకటో తారీఖున పెన్షన్లకు ఇవ్వాల్సిన డబ్బును జగన్ రెడ్డి తన అనుకూల కాంట్రాక్టర్లకు మొత్తం ఊడ్చి పెట్టాడు అని. దీంతో పింఛన్ల సొమ్ములు ఇచ్చేందుకు సరిపడా మ్ములు ఇవ్వడానికి నేడు ఖజానాలో సరిపడా డబ్బులు లేకుండా పోయాయి.అన్నారు అందుకే జగన్ రెడ్డి తన దుర్మార్గాన్ని కప్పి పెట్టుకోవడానికి ఎన్నికల కమిషన్ పైన నిమ్మగడ్డ రమేష్ కుమార్ పైన ధుస్ప్రచారానికి పాల్పడుతున్నాడు అని దుయ్యబట్టారు వాలంటీర్లను ప్రజాసేవ కార్యక్రమాలకు కాకుండా జగన్ రెడ్డి వారిని వైకాపా కార్యక్రమాలకు వాడుకుంటూ వారి సేవలను దుర్వినియగాం చేసారని, వాలంటీర్లు ఎన్నికల కోడ్ ఉల్లంఘించే విధంగా చేసి వందల మందిని సస్పెన్షన్లకు, వారిపై క్రిమినల్ కేసుల నమోదుకు జగన్ రెడ్డి కారకుడయ్యాడు అని తప్పుబట్టారు వాలంటీర్లకు ప్రజా సేవకులుగా కాక జగన్ రెడ్డి తన పార్టీ కార్యకర్తల్లా పరిచినందుకే ఎన్నికల కమిషన్ వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా పెట్టింది.అన్నారు పింఛన్దారుల పట్ల వైకాపాకు ఏమాత్రం శ్రద్ధ ఉన్న ఖజానాలో ఉన్న డబ్బు కాంట్రాక్టర్లకు దోచి పెట్టేవాడు కాదు.అని పెన్షన్లకు నిధులు కొరత పెట్టేవాడు కాదు.అన్నారు వైకాపా కార్యక్రమంలో పాల్గొనకుండా ప్రజాసేవ మాత్రమే చేసే వాలంటీర్లను రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగిస్తుంది అని పెన్షన్ దారులకు రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం నెలకు 4000 రూపాయల పెన్షన్ ఇంటి వద్దకే పంపిణీ చేస్తుందని చంద్రబాబు గారు హామీ ఇచ్చారు.అని గుర్తుచేశారు ఈ కార్యక్రమంలో వేపాడ మండలం పార్టీ ప్రదాన కార్యదర్శి కొట్యాడ రమణ మూర్తి,కొట్టాన విజయ్ కుమార్, నిరుజోగి అమ్మతల్లి నాయుడు,తదితరులు పాల్గొన్నారు

# పొలాలలోకి దూసుకు పోయిన కారు

## - పట్టించుకోని గేయిల్ ఇండియా సిబ్బంది
## - రహదారి మధ్యలో ఏర్పడిన రంధ్రం



**సంతబొమ్మాళి, మార్చి 22, మేజర్‌న్యూస్:** సంతబో మ్మాళి – బోరుభద్ర రహదారిమధ్యలోపెద్ద గొయ్యి ఏర్పడి వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా గెయిల్ ఇండియా సిబ్బందికి తమకేమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.సంతబొమ్మాళి పాలేశ్వర స్వామి ఆలయం సమీపంలో ప్రధాన రహదారి పై పెద్ద గొయ్యి పడింది. దీనితో ఈ రహదారి వెంబడి వెళ్లే వాహనాలకు ప్రమాదం పొంచి ఉందని పలు మార్లు పత్రికలు హెచ్చరించాయి. చెప్పక తప్పదు.శనివారం రాత్రి బోరుభద్ర నుంచి వస్తున్న ఒక కారు ఈ గొయ్యి ని తప్పించ బోయి పోలలోకి దూసుకు పోయింది. నిత్యం ఈ రహదారి వెంబడి బస్సులు, లారీలు, ఆటోలు తిరుగుతుంటాయి. ఎవరైనా ఆదమరచి వాహనాలు నడిపితే గోతిలో పడాల్సిందే. ఇటీవల గెయిల్ ఇండియా కంపెనీ యాజమాన్యం గ్యాస్ పైప్ లైన్ కోసం కాలువలు తవ్వి వేశారు. ఈ పైప్ లైన్ కోసం ప్రధాన రహదారులు రోడ్లు తవ్వకుండ అండర్ గ్రౌండ్ డ్రిల్లింగ్ జరిపి పైప్ లు చేశారు. అయితే ఈ అండర్ గ్రౌండ్ లో తవ్విన చోట రహదారి కుంగి పోయి పెద్ద గొయ్యి ఏర్పడింది. ప్రస్తుతం దీనిపై చెట్టు కొమ్మలు వేసి ప్రమాదం జరగకుండా కొంతమంది యువకులు తాత్కాలిక చర్యలు చేపట్టారు.ఇంతకు ముందు ఇక్కడ రహదారి కుంగిపోయి రంధ్రం పడితే రహదారులు భవనాలు శాఖ అధికారులు చూచన ల మేరకు గయిల్అ ఇండియా కంపెనీ యాజమాన్యం కాంక్రెట్ తో పూడ్చి వేశారు.మళ్ళీ దానిపక్కనే రోడ్డు మధ్యలో రంధ్రం పడింది ఇది పడి నెల రోజులు అవుతున్న పట్టించు కొనే నాధుడే కరువాయ్యాడని విమర్శలు వినిపిస్తున్నాయి.నిత్యము భారీ వాహనాలు తో నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి పై ప్రమాదం జరగకుండా ఏర్పడిన గుంత ను పూడ్చి వేసి చర్యలు చేపట్టాలని వాహన చోదకులు, స్థానికులు కోరుతున్నారు.

# భారత అంధుల క్రికెట్ జట్టు కెప్టెన్ తొంపాకికి ఘన సన్మానం

**వంగర, మార్చి 31, మేజర్‌న్యూస్:** వంగర మండలంలోని కొప్పరవలస గ్రామానికి చెందిన భారత అంధుల క్రికెట్ జట్టు కెప్టెన్ తొంపాకి దుర్గారావును ఘనంగా సన్మా నించారు.ఆదివారం భారత అంధులు క్రికెట్ జట్టుకు కెప్టెన్ గా ఎంపికైన దుర్గారావు కు తమ స్వగ్రామం అయినటువంటి కొప్పరవలస గ్రామంలో ఆ గ్రామ ప్రభుత్వ ఉద్యోగులు సన్మానించారు.కొప్పరవలస గ్రామ ప్రభుత్వ ఉద్యోగులు స్వాగతం పలుకుతూ వారి తరుపున సాదేం ఉమామహేశ్వరరావు, పట్నం కృష్ణ, గొర్లె ఠాగూర్, తూముల సూర్యారావు లు దుర్గారావు స్వగృహం లో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## దక్షిణ భారత ప్రాంతీయ కేంద్రం అధ్యాపక శిక్షణ

### రిసోర్స్ పర్సన్‌గా సాహితీ వేత్త గౌరినాయుడు



**లక్కవరపుకోట, మార్చి 31, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలో భారతీయ భాషా సంస్థ మరియు దక్షిణ భారత ప్రాంతీయ కేంద్రం సంయుక్తంగా మార్చి 27 నుంచి 30 వరకు నిర్వహించిన ఎడ్యుకేషన్ టూర్ కి కిత్తన్నపేట గ్రామానికి చెందిన యువ సాహితీ వేత్త, రచయిత డాక్టర్ కిలారి గౌరి నాయుడు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించే అరుదైన అవకాశం లభించింది. దక్షిణ భారత ప్రాంతీయ కేంద్రంలో తెలుగు అధ్యాపకశిక్షణ పొందుతున్న ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, బృందానికి రిసోర్స్ పర్సన్ గా ఈయన వ్యవహరించారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో భాషా, సాహిత్య,సాంస్కృతిక, సామాజిక, అంశాల పట్ల గౌరీ నాయుడు అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమం విశాఖప ట్నంలో నిర్వహించారు. దక్షిణ భారత శిక్షణ అధ్యాపక బృం దానికి నాయ కత్వం వహిస్తున్న డాక్టర్ మిరియాల సత్యనారాయణ నేతృ త్వంలోఈ అవ గాహనా కార్యక్రమం జరిగినట్లు ఆదివారం ఎల్ కోటలో విలేకర్లకు గౌరినాయుడు తెలిపారు. రిసోర్స్ పర్సన్ గా తనను ఆహ్వానిం చిన భారతీ య భాషా సంస్థ వారికి గౌరీ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంద ర్భంగా గౌరీ నాయుడు మాట్లాడుతూ భారతీయ భాషలకు సంబం ధించి పరిశోధన, బోధన, పరిరక్షణ, ప్రచురణ వంటి వివిధ విభాగాలలో భారతీయ భాషా సంస్థ విశేష సేవలను అందిస్తున్నట్లు తెలిపారు.

## అనుమతి లేని సొమ్ము స్వాధీనం



**సారవకోట, మార్చి 31, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలం కేంద్రం లో నిన్న సుమారు 10.00 గంటల సమయం లో ఫ్లైయింగ్ స్క్వాడ్ ఇంచార్జి అధికారి సుజాత , సిబ్బం ది ఏం ఆర్ ఓ ఆఫీస్ ఎదురుగా వాహనాలు తనిఖీ చేస్తుండగా అలుదు నుండి సారవకోట వైపుగా పంగ సూర్ననాయుడు తన మోటార్ సైకిల్ పైన వస్తుండగా అతని ని ఆపి అతని తనిఖీ చెయ్యగా ఎటువంటి అనుమ తులుగాని రషీదులు గాని లేకుండా తరలిస్తున్న 5,17,570 రూపాయలును సీజ్ చేసి ఆర్ ఓ, నరసన్నపేట వారికి అప్పగించడమైనది.

## ఉమ్మడి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్‌తో

## రావికతమంలో ఆత్మీయ సమావేశం



**రావికమతం, మార్చి 31, మేజర్‌న్యూస్:** ఉమ్మడి అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ తో చోడవరం నియోజకవర్గం ఓటమి కార్యకర్తల పరి చయ కార్యక్రమం ఏప్రిల్ 2 న నిర్వహించనున్నామని చోడవరం నియోజ వర్గ టిడిపి ఇంచార్జ్ బత్తుల తాతయ్య బాబు, జనసేన ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు తెలిపారు. తిరుమల కళ్యాణ మండపంలో మంగళవారం నిర్వహిం చిన ఈ సమావేశంలో రోలుగుంట రావికమతం బుచ్చయ్యపేట చోడవరం మండలాల టిడిపి, జనసేన బిజెపి, కార్యకర్తలను ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కు పరిచయం చేయనున్నామని తెలిపారు.

# తల్లిని గెలిపించాలని తనయుడు ప్రచారం

**మెలియాపుట్టి, మార్చి 31, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్డి శాంతిని గెలిపించాలని ఆమె తనయుడు రెడ్డి శ్రావణ్ ఆదివారం మెలియాపుట్టి మండలం వసుంధర గ్రామంలో గుడ్ మార్నింగ్ వసుంధర కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులకు మహిళలకు సీఎం అందించిన పథకాల గురించి వివరించారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంచి చేశారని, ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాతపట్నం నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించారన్నారు. మరల ఎమ్మెల్యే రెడ్డి శాంతిని గెలిపించి జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని కోరారు. మార్నింగ్ వాక్ కు వెళ్ళిన యువతతో రెడ్డి శ్రావణ్ కరచాలని చేస్తూ మాట్లాడుతూ మళ్లీ జగన్మోహన్ రెడ్డిని గెలిపిస్తేనే యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని, ఎంపీగా పేరడ తిలక్ ను గెలిపించాలని కోరారు. ఆయనతోపాటు ఆయనతోపాటు గ్రామ సర్పంచ్



సలాన అప్పలనాయుడు, ఎంపీటీసీ ప్రతినిధి ఎస్. చిట్టి, ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్ కుమార్, మండల వైసీపీ కన్వీనర్ పల్లి యోగి, పిఎసిఎస్ అధ్యక్షులు యు. బాలరాజు, నక్క బాబురావు,కోసమాల సర్పంచ్ యు. రవి, పోలాకి జై ముని రావు, భాస్కర్ దాస్ తదితరులు ఉన్నారు.

# కోటియా పరిధిలో ఉన్న గిరి పుత్రులకు న్యాయం చేయండి

### ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర



**సాలూరు, మార్చి 31, మేజర్‌న్యూస్:** సాలూరు మండలం గంజాయి భద్ర పగులు చెన్నూరు పట్టు చిన్నూరు కొదమ పంచాయ తీలు పరిధిలో ఉన్న గిరి పుత్రులకు న్యాయం చేయాలని ఉపముఖ్యమంత్రి రాజన్న దొర తెలిపారు ఆదివారం ఉదయం తన నివాస గృహం వద్ద పత్రిక విలేకరులతో మాట్లాడుతూ కోటిగా పరిధిలో 21 గ్రామాలు ఉన్నాయని అన్నారు సాలూరు మండలం పరిధిలో గంజాయి భద్ర సర్పంచ్ వైయస్సార్ పార్టీ నుండి సర్పంచిగా విజయం సాధించారని ఆంధ్ర రాష్ట్రంలో మూడు పంచాయతీలు ఉన్నాయని అన్నారు గిరిజనులకు రేషన్ కార్డులు ఆధార్ కార్డులు ఓటు హక్కు ఆంధ్ర ప్రభుత్వం కల్పించిందని అన్నారు మూడు పంచాయతీలు సర్పంచులు ఆంధ్ర నుండి ఎన్నికై సాలూరు మండల్ పరిషత్ సర్వ సభ సమావేశంలో హాజరవుతున్నారని అన్నారు పెన్షన్లు ఇల్లు ఉపాధి హామీ పథకం పనులు గిరిజనులకు సాలూరు మండల పరిషత్ కార్యాలయం నుండి ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని అన్నారు కోటియా పరిధిలో సాలూరు మండల గిరిజనులు సాగు చేస్తున్న భూములకు అటవీ హక్కులు చట్టం ద్వారా పట్టాలు మంజూరు చేశారని తెలిపారు గిరిజనులకు అన్ని హక్కులు ఆంధ్ర ప్రభుత్వం కల్పించిందని అన్నారు ఒడిస్సా అధికారులు దౌర్జన్యంగా మైనింగ్ తవ్వకాలకు అనుమతులు ఇచ్చారని అన్నారు సుప్రీంకోర్టులో ఆంధ్ర ఒరిస్సా ప్రభుత్వాలు కేసు వేయడం జరిగిందని అన్నారు స్టేటస్కో సుప్రీంకోర్టు ఇవ్వడం జరిగిందని అన్నారు 21 గ్రామాల్లో విలువైన మాంగనీస్ గనులు ఉన్న కారణంగా ఒడిస్సా ప్రభుత్వం ఆంధ్ర ప్రభుత్వం గిరిజనులకు ప్రభుత్వ పథకాలు మంజూరు చేస్తున్నారు ఆంధ్రప్రదేశ్ మన్యం విజయనగరం జిల్లా కలెక్టర్లు స్పందించి గిరిజనులకు న్యాయం చేయాలని ఉపముఖ్యమంత్రి రాజన్న దొర తెలిపారు.

# ఆనప కుటుంబానికి లక్ష ఆర్థిక సాయం

**సీతంపేట, మార్చి 31, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా హిరమండలం పోలీసు స్టేషన్ నుండి పార్వతీపురం మన్యం జిల్లా లోని పాలకొండ పోలీసు స్టేషన్ లో అటాచ్మెంట్ బేసిస్ లో పనిచేయుచూ అనారోగ్యంతో తేదీ: 20.03.2024 న మరణించిన హెచ్ సి 1298 సవర ఆనప గారి కుటుంబ సభ్యులను ఈ రోజు ఉదయం సీతంపేట మండలం కుడ్డపల్లి గ్రామంలో పరామర్శించి... గౌరవ శ్రీకాకుళం జిల్లా ఎస్ పి శ్రీమతి జి అర్ .రాధిక, ఐ పి ఎస్ మేడం గారి ఆదేశాల మేరకు అతని భార్య లక్ష్మికి శ్రీకాకుళం జిల్లా పోలీసు అసోసియేషన్ తరపున డెత్ రిలీఫ్ ఫండ్ నుండి తక్షణ సహాయంగా ఒక లక్ష రూపాయల చెక్ ని అందజేస్తున్న జిల్లా అసోసియేషన్ అధ్యక్ష, కోశాధికార్లు అర్ రామ కృష్ణం నాయుడు, కె భుజంగరావు, రాష్ట్ర అసోసియేషన్ సహాయ కార్యదర్శి కె. రాధాకృష్ణ



మరియు పాలకొండ డి ఎస్ పి కార్యాలయం నుండి వి రాజారావు, కె .శ్రీనివాసరావు, రమణ సీతంపేట ఎస్ ఐ జగదీష్ నాయుడు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఇద్దరు ఉపాధ్యాయులపై సస్పెండ్ వేటు

### డీ ఈ ఓ వేంకటేశ్వర రావు



**శ్రీకాకుళం, మార్చి 31, మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఇద్దరు ఉపాధ్యాయులు సస్పెండ్ చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖాధికారి వేంకటేశ్వర రావు తెలిపారు. పలాస మండలం, పెద్దంచల గ్రామం జెడ్పి హెచ్ స్కూల్ ఎస్.జి.టి ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న బెహరా మాధవరావు రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నట్లు పేపర్లో వచ్చినందున ఫిర్యాదు రావడంతో విచారణ చేపట్టిన పలాస రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో భరత్ నాయక్ దాన్ని ధ్రువీకరించారు. అలాగే సారవ కోట మండలం మొగుపురం ఎంపి.పి.ఎస్ స్కూల్ విధులు నిర్వహిస్తున్న చౌదరి లక్ష్మీనారాయణ వాట్సాప్లో ఎన్నికల ప్రచారం చేసినట్లు మండలం విద్యాశాఖాధికారి ధ్రువీకరించడంతో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినట్లు స్పష్టం కావడంతో ఇరువురికి సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి పేర్కొన్నారు.

## మోడల్ స్కూల్లో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం



**రావికమతం, మార్చి 31, మేజర్‌న్యూస్:** మండలంలో మరుపక మోడ ల్ స్కూల్లో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నామని ప్రిన్సిపల్ కే సత్య సునీల్ తెలిపారు. ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 10వ తరగతి ఉత్తీర్ణులు అయిన వారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.మే నెల 22 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

## పుస్తక పఠనంతోనే విజ్ఞానం పెరుగుతుంది



**తెర్లాం, మార్చి 31, మేజర్‌న్యూస్:** గ్రంథాలయానికి వెళ్లి పుస్తక పఠనం చేయాలని అప్పుడే మనిషికి విజ్ఞానం పెరుగుతుంది అని గ్రంథాలయ అధికారి సి హెచ్ కృష్ణ మూర్తి అన్నారు. ఆదివారం స్థానిక గ్రంథాలయంలో చదవడం మా కిష్టం అన్న కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం లో బాలమిత్ర కథలు పంచ తంత్ర కథలు పేదరాశి పెద్దమ్మ కథ అల్లూరి సీతారామరాజు వీర నాయకుని చరి త్ర వంటి పలు రకాల పుస్తకాలు ద్వారా జ్ఞాన బోధనలు తెలియజేశారు. అలాగే పలు అంశాల పై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆయనతో పాటు విద్యార్థులు యువత పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థి ప్రతిభ



**పాతపట్నం, మార్చి 31, మేజర్‌న్యూస్:** స్థానిక పాతపట్నం ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థి బి సాయి మోహిత్ ఈ రోజు విడుదల చేసిన నవోదయ ప్రవేశ పరీక్షలో సెలక్ట్ కావడం జరిగింది దీనికి పాఠశాలలో అందిస్తున్న ఫౌండేషన్ ప్రోగ్రామ్ తో పాటు నవోదయ శిక్షణ ఎంతగానో ఉపయో గపడింది అని స్కూల్ ప్రిన్సిపల్ వెంకటరమణ తెలిపారు..దీనిలో భాగంగా విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న ఎలమంచిలి మున్సిపల్ చైర్పర్సన్ రమకుమారి



**విశాఖపట్నం, మార్చి 31 మేజర్‌న్యూస్:** బేతేలు చర్చ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఈస్టర్ వేడుకల్లో వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ సోదరి ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ శ్రీమతి పీల రమకుమారి పాల్గొన్నారు. ఏసు మార్గం అందరికీ అనుసరణీయమని అందరూ శాంతి మార్గంలో నడవాలని ఆమె అభిప్రాయపడ్డారు. గుడ్ ఫ్రైడే తర్వాత మూడు రోజుల తర్వాత దేవుడు సజీవుడై లేస్తాడని క్రైస్తవులు విశ్వసిస్తారని ఆమె అన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు ఆమె ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అదేవిధంగా విద్యార్థులతో ఆమె కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి పశ్చిమ నియోజకవర్గం కో అబ్జర్వర్ పీల ఉమా రాణి , వార్డ్ కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, బేతేలు చర్చ్ సభ్యులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సాలూరు అభివృద్ధికి మరో అవకాశాన్ని ఇవ్వండి

### - సీఎం జగన్ సంక్షేమం, అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్
### - మంత్రి పీడిక రాజన్న దొర



**సాలూరు, మార్చి 31, మేజర్‌న్యూస్:** గత రెండు దశాబ్దాలుగా సాలూరు నియోజకవర్గం ప్రజలు తనపై అత్యంత నమ్మకంతో ఎమ్మెల్యేగా గెలిపిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడ్డారని తన వంతుగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ఎటువంటి ఆరోపణలకు కుటీల రాజకీయాలకు కుతంత్రాలకు అతీతంగా తమ పరభేదం లేకుండా కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ వచ్చానని నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు అండదండలతో ఇప్పటికీ మీ ప్రతినిధిగా ముందు ఉంటానని మరో మారు రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మద్దతు తెలిపి అభివృద్ధికి బాటలు వేయాలని సాలూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి మంత్రి పీడిక రాజన్న దొర అభ్యర్థించారు. ఆదివారం రాత్రి పట్టణంలోని 17వ వార్డులో సుడిగాలి పర్యటన చేపట్టి ఇంటింటా వెళ్లి గత ఐదేళ్లలో సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని పేరుపేరునా వివరిస్తూ ప్రజల ఆశీర్వాదాన్ని కోరడం కనిపించింది. రాబోయే ఎన్నికల్లో కూడా సీఎం జగన్ నాయకత్వానికి మద్దతు పలుకుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విన్నవించారు. జగన్ పాలనతోనే పరిపాలన వికేంద్రీకరణ ప్రజల వద్దకే సు పరిపాలన అందుబాటులోకి వచ్చిందని మరిన్ని ఏళ్లు సంక్షేమ పథకాలు అభివృద్ధి అమలు కావాలంటే జగన్ సీఎంగా రావాలని కోరారు. మాజీ చైర్ పర్సన్ ప్రతినిధి మాధవరావు ఆధ్వర్యంలో పలు కుటుంబాలు వైసీపీలో చేరిక మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రతినిధి మాధవరావు ఆధ్వర్యంలో లారీ అసోసియేషన్ నాకు చెందిన దాదాపు 100 కుటుంబాలు ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే పీడిక రాజన్న ద్వారా సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారందరికీ ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానిస్తూ రాష్ట్ర అభివృద్ధికి సంక్షేమానికి కారకులు అయినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లవేళలా శ్రేణులకు అందుబాటులో ఉండి సమాన రీతిలో న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. పట్టణంలో పెద్ద ఎత్తున జరిగిన ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు గిరిజ సూరిబాబు గిరిజ దీపిక 16 వార్డ్ కౌన్సిలర్ రాపాక మాధవరావు చైర్పర్సన్ మాజీ పువ్వల ఈశ్వరమ్మ అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు వైఎస్ఆర్సిపి పట్టణ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అచ్చెన్నాయుడుకి మాతృ వియోగం



**కోటబొమ్మాళి, మార్చి 31, మేజర్‌న్యూస్:** తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు మాతృ మూర్తి, పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు నాన్నమ్మ అయిన, కింజరాపు కళావత మ్మ ఆదివారం మధ్యాన్నం తుదిశ్వాస విడిచారు. ఈమె గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మధ్యాహ్నం తనువు చాలించారు. ఈమెకు నలుగురు కుమారులు కాగా వారిలో పెద్ద కుమారుడు ఎర్ర న్నాయుడు రెండవకుమారుడు హరివరప్రసాద్ మూడవ కుమారుడు పోలీస్ అధికారి ప్రభాకర్ చిన్న కుమారుడు అచ్చెనాయుడు. ఎర్ర నాయుడు అచ్చం నాయుడు రాజకీయ భవిష్యత్తుకు తలమా నికమయ్యారు. ఆమె వచ్చిన వారితో వినయంగా పలకరిస్తూ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఏర్పాటు చేసుకున్నారు. ఆ మరణ వార్త విన్న నియోజకవర్గ ప్రజలు ప్రగాఢ సానుభూతిని కింజరాపు కుటుంబానికి తెలియజేయుటకు తొండపితదాలకే వస్తున్నారు. సోమవారం ఉదయం అంత్యక్రియలు జరుపుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలియజేసారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు నాయకులు టీడీపీ శ్రేణులు సానుభూతి తెలియజేశారు.

# చంద్రబాబుపై తిరుగుబాటుకు వాలంటీర్లను సిద్ధం చేయండి

### చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



**రావికమతం, మార్చి 31, మేజర్‌న్యూస్:** అవ్వ తాతలకు సేవ చేసే భాగ్యానికి దూరం చేసిన వాలంటీర్లు ను చంద్రబాబుపై తిరుగుబాటుకు సిద్ధం చేయాలని చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. రోలుగుంట మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన వైఎస్ఆర్సిపి విస్తృత సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అవ్వ తాతలకు ఇంటి వద్దకే పెన్షన్లు ఇస్తూ, వారి కేటాయించిన 50 ఇళ్ల లో అన్ని వర్గాలకు అవసరమైన సేవలందిస్తున్న వాలంటీర్లపై ఎన్నికల కమిషన్ కు చంద్రబాబు ఫిర్యాదు చేశారన్నారు. అధికార పార్టీ కార్యకర్తలుగా వాలంటీర్లు పనిచేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నందున పెన్షన్ పంపిణీకి వాలంటీర్లను దూరంగా ఉండాలని ఉత్తర్వులు జారీ అయ్యాయన్నారు. వాలంటీర్ల మీద పడిన నిందను నిజం చేస్తూ జగన్మోహన్ రెడ్డి గెలుపుకు సైనికుల ఉపయోగించుకోవాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు.

# రేగ గ్రామంలో వలంటీర్ ఇల్లు దగ్ధం



**అరకులోయ, మార్చి 31, మేజర్‌న్యూస్:** మండలంలోని బొండం పంచాయతీ, రేగ గ్రామం వలంటీర్ పాంగి.చిట్టిబాబు నివాసగృహం ఆదివా రం అగ్నికి ఆహుతి అయింది. ప్రమాదవశాత్తు వేకువజామున వలంటీర్ ఇంటికి నిప్పు అంటుకోవడంతో ఇంట్లో ఉన్న తిండి గింజలు, దుస్తులు ఇతర సరుకులు కాలిపోయి బూడిదయ్యాయి. మంటల ధాటికి ఖరీదైన వంట పాత్రలు సైతం దెబ్బతిన్నాయి. దీంతో బాధిత కుటుంబీకులు ఆందోళన వ్యక్తం చేశారు. నిద్రలో ఉన్న కుటుంబ సభ్యులు మేల్కొనేలోపు సర్వం నాశనమైంది. రేగ గ్రామస్తులు మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం కనిపించలేదు. అగ్ని ప్రమాదం జరగడానికి గల కారణాలు తెలియక పోయినప్పటికీ ఈ సంఘటనతో వలంటీర్ కుటుంబం కట్టుబట్టలతో వీధిన పడే పరిస్థితి ఏర్పడింది.

# ప్రభుత్వ సంక్షేమమే ప్రజా తీర్పు

## యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్య

**పోలాకి, మార్చి 31, మేజర్‌న్యూస్:** ప్రజలకు ఇచ్చిన మాటపై నిలబడిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని యువ నాయకులు బీసీ సెల్ జోనల్ ఇన్చార్జి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య అన్నారు. ఆదివారం జదూరు పిరివాడ పంచాయతీలలో వైసిపి పార్టీ శ్రేణులతో కృష్ణ చైతన్య పుర వీధిలో ఎన్నికల ప్రచారం చేసారు. ప్రతి ఇంటింటా ప్రజా ప్రతినిధులతో ధర్మాన కుటుంబీకులుకు దారి పొడవునా మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. కుంకుమ తిలకం దిద్ది మంగళ హారతులతో గడపగడపకు చైతన్యకు జేజేలు పలికారు. ఆ ప్రాంత వాసులను ఆప్యాయతతో పలకరించి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు మరోసారి గుర్తుంచుకొని ఓటు వేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ నరసన్నపేట వైసిపి అభ్యర్థి ధర్మాన కృష్ణ దాస్ కు మరియు ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమానికి జిల్లా డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు ఎంపిపి ప్రతినిధి ముద్దాడ బైరాగినాయుడు మార్కెట్ కమిటీ చైర్మన్ దుంపల భాస్కరరావు



యువ నాయకులు ధర్మాన రామలింగంనాయుడు వైస్ ఎంపిపి కోట అప్పారావు తాతారావు స్థానిక సర్పంచులు గొల్లంగి అసిరి తాత దంత వెంకటరమణ వైసిపి పార్టీ శ్రేణులు కనితి కృష్ణారావు చింతాడ ఉమా చింతు రాఘవరావు కనితి సత్తిబాబు పాసిన రమణ సర్పంచులు ఎంపిటిసి లు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అరకు నియోజకవర్గ కేంద్రంలో నామినేషన్లు స్వీకరించాలి

## గిరిజన నాయకుల డిమాండ్

**అరకులోయ, మార్చి 31, మేజర్‌న్యూస్:** అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ,పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంలో నామినేషన్లు స్వీకరించాలని కాంగ్రెస్, తెలుగుదేశం, జనసేన, బిజెపి, సిపిఎం, సిపిఐ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీల నాయకులు,కార్యకర్తలు డిమాండ్ చేశారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ఎమ్మెల్యేగా పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్ల పత్రాలు స్వీకరించాలని రాజకీయ పార్టీల గిరిజన నాయకులు, కార్యకర్తలు అంటున్నారు. అని పాడేరులో నామినేషన్లు స్వీకరించే సంఘటనతో తేలిపోతుందన్నారు. తెలిసి చేశారో తెలియక చేశారో.. తప్పని తెలిసినా తప్పక చేసారో తెలియదు కానీ ఇది ఒక వ్యూహాత్మక తప్పిదమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం, జనసేన, జాతీయ కాంగ్రెస్, బిజెపి, సిపిఎం, సిపిఐ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, పార్టీల అభిమానులు చెబుతున్నారు. ఎన్నికల నియమ నిబంధనలు ఉల్లంఘించి పాడేరు ఐటీడీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని వెంటనే అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రానికి తరలించి ఇక్కడే అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించేలా తగు చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారులకు వారు విజ్ఞప్తి చేశారు. అరకులోయ సమస్యాత్మక ప్రాంతం కాదని, ప్రశాంతమైన వాతావరణంతో కూడుకుని ఉండే అరకులోయలో నామినేషన్ల స్వీకరణ




కార్యక్రమం చేపట్టేందుకు అధికారులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారో ప్రజలకు అధికారులు స్పష్టం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. పాడేరులో నామినేషన్ల స్వీకరణ చేపడతారన్న విషయం తెలియక మిన్నకుండిన తాము ఇక ఊరుకునేది లేదంటున్నారు. గత పద్ధతి ప్రకారం అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ,పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను అధికారులు చేపట్టకపోతే అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలంతా సంఘటితమై ఉద్యమిస్తామని పలు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు హెచ్చరించారు. ఈ విషయంపై రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఉన్నతాధికారులకు, రాష్ట్ర గవర్నర్ కు, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎన్నికల అధికారి హోదాలో ఉన్న జిల్లా కలెక్టర్ ఎం.విజయసునీతకు ఫిర్యాదు చేయనున్నట్టు గిరిజన నాయకులు, కార్యకర్తలు తెలిపారు.

# స్వామి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పలువురు వైసీపీలో చేరుతున్నారు

## పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్

**విజయనగరం టౌన్, మార్చి 31, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న ప్రజారంజక పాలనకు, స్థానికంగా శాసనసభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పలువురు వైసీపీలో చేరుతున్నారని పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. ఈరోజు జమ్ము నారాయణపురం లో తెలుగుదేశం, జనసేన పార్టీకి చెందిన 60 కుటుంబాలు వైఎస్ఆర్ తీర్థాన్ని పుచ్చుకున్నాయి. వారందరికీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ పార్టీ కండువాలను వేసి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్థానిక వైసీపీ నాయకుడు కూర్మారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి కోలగట్ల వీరభద్ర స్వామి నేతృత్వంలో ఈ ఐదేళ్లలో కొనసాగింది అన్నారు. గ్రామాలు ప్రగతి బాట వైపు పయనిస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని గ్రామాలలో సచివాలయాలు, ఆరోగ్య కేంద్రాలు, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి గ్రామ స్వరాజ్య పాలనకు తెరతీసారన్నారు. కోలగట్ల వీరభద్ర స్వామి గ్రామాలలో మౌలిక సదుపాయాలను కల్పించి ప్రజలకు సౌకర్యవంతమైన సేవలను అందించారన్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీలో విసిగి వేసారిన అనేకమంది ఈరోజు వైసీపీ వైపు చూస్తున్నారన్నారు.



ఇందులో భాగంగానే ఈరోజు 60 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరాయని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నడిపేన శ్రీనివాసరావు, కెల్ల త్రినాధరావు, సువ్వాడ శ్రీను, పెనుమత్స రమణ రాజు, కర్రోతు అప్పలరాజు, పాండ్రంకి అప్పలనాయుడు, ఆబోతుల సూరిబాబు, సీపాన వెంకటరావు, పాపునాయుడు, గడదేసి ఎల్లం, గండబోయిన ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.

# నగర ప్రజలకు, విద్యార్థులకు ఉపయుక్తంగా మైదానాలు

## దాతల సహకారంతో అభివృద్ధి-వర్సిటీ ఆస్థులు అన్యాక్రాంతం కాకుండా పటిష్ట రక్షణ-అసత్య ఆరోపణలను ఖండిస్తున్నాము







విశాఖపట్నం, మార్చి 31 మేజర్‌న్యూస్: ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థులకు, నగర ప్రజలకు ఉపయుక్తంగా ఏయూలో క్రీడా మైదానాలను అభివృద్ధి చేయడం జరుగుతోందని ఏయూ ఇంజనీరింగ్ విభాగం డీన్ ఆచార్య కె.శ్రీనివాస రావు, యూనివర్సిటీ ఇంజనీర్స్ ఆర్.శంకర రావు, డి.రాజ శేఖర రాజులు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. వర్సిటీలో దశాబ్దాలుగా అసాంఘిక శక్తులకు అడ్డాగా ఉన్న తుప్పలుతో కూడిన స్థలాన్ని నగరప్రజలకు ఉపయుక్తంగా మైదానంగా దాతల సహకారంతో గతంలో తీర్చిదిద్దామన్నారు. దీనిని మరింత అభివృద్ధి చేసి పూర్తిస్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో క్రీడల నిర్వహణకు ఉపయుక్తంగా మైదానాన్ని అభివృద్ధి చేసే దిశగా గతకొంత కాలంగా పనిచేస్తున్నామన్నారు.అదే విధంగా ఏయూ భూములు అనేకం గతంలో అన్యాక్రాంతం కావడం జరిగిందని, వీటిని పరిరక్షించుకుని, సంరక్షించే చర్యలు సైతం పూర్తిస్థాయిలో చేపడుతున్నామన్నారు. ఏయూపై అసత్య, నిరాధార ఆరోపణలు కొందరు చేస్తున్నారు, ఇది ఎంతమాత్రం సమంజసం కాదన్నారు.విశ్వవిద్యాలయం మైదానాల అభివృద్ధి చేయడానికి అన్ని అనుమతులు ఉన్నాయన్నారు. భవిష్యత్తులో ఇక్కడ అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యాధునిక వసతులతో కూడిన క్రీడా సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు.గతంలో హాస్టల్స్‌కి భూగర్భ పారిశుధ్యవ్యవస్థ లేదు. దీనితో హాస్టల్స్ నుంచి వచ్చే వ్యర్థ జలాలు మైదానంలో ఒక కుంటలో చేరేవి. దీనితో అక్కడ దోమలు వ్యాప్తి చెందడం, విద్యార్థులకు తరచూ జ్వరాలు రావడం జరిగేది. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతీ హాస్టల్‌కి అండ్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి విద్యార్థుల ఆరోగ్య అవసరాల దృష్ట్యా మురుకునీటి కుంటను తొలగించడం జరిగిందిఏయూ భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రహరీ గోడల నిర్మాణం పూర్తిస్తాయిలో చేపడుతున్నాము. దీనికి అవసరమైన రాయిని దాతల సహకారంతో సమకూర్చుకోవడం జరుగుతోంది. వర్సిటీపై ఆర్థిక భారం పడకుండా దాతలు సహకరించి నిర్మాణానికి అవసరమైన రాయిని అందిస్తున్నారు. భవిష్యత్తులో ఏయూలో భవనాలు, ప్రహరీ గోడల నిర్మాణానికి ఉపయుక్తమైన రాయిని సేకరించి ఉంచడం జరుగుతోంది. దీనిని తప్పుపట్టడం, ఏయూను డంపింగ్ యార్డ్‌గా మార్చేసారంటూ వ్యాఖ్యలు చేయడం సరికాదు.

విద్యార్థులకు ఉపయుక్తంగా....

విద్యార్థుల అవసరాలకు ఉపయుక్తంగా క్రీడా మైదానాలు అభివృద్ధి చేస్తున్నాము. సాయంత్రం వేళల్లో వందలాది మంది నగర వాసులు ఇక్కడ వాకింగ్ చేయడానికి వస్తున్నారు. వారికోసం ప్రత్యేంకగా వాకింగ్ ట్రాక్ సైతం ఏర్పాటు చేస్తున్నాము. ఊర్జా మైదానంలో వర్షాకాలంలో నేలకోత జరగకుండా రక్షణ గోడ నిర్మాణం చేస్తున్నాము. ప్రజలకు ఉపయుక్తంగా నిలుస్తున్న కార్యక్రమాలను తప్పుపట్టడం మానుకోవాలి. కొంతమంది తమ వ్యక్తిగత కారణాలతో, ఇతరుల నుంచి అనుచిత లబ్ధికి ఆశిస్తూ ఏయూపై బుదరజల్లే ప్రయత్నం చేస్తున్నారనే సందేహం కలుగుతోంది. గతంలో ప్రధానమంత్రి సభ, సంక్రాంతి సంబరాలు, ఇన్వెస్టర్స్‌సమిట్, జి 20 సదస్సు, కబడ్డీ వంటి క్రీడా పోటీలు ఈ మైదానాలలో జరిగాయి. వీటిని పెద్దసంఖ్యలో విశాఖ ప్రజలు వీక్షించారు. నగరానికి ఎంతో ఉపయుక్తంగా ఈ మైదానాలు నిలుస్తున్నాయి.

ఆర్.శంకర రావు, చీఫ్ ఇంజనీర్, ఏయూ

అన్ని అనుమతులు ఉన్నాయి....

వర్సిటీ మైదానాల అభివృద్ధి చేయడానికి అవసరమైన అనుమతులు ఉన్నాయి. మైదానాలను దాతల సహకారంతో, వర్సిటీపై ఎటువంటి ఆర్థిక భారం లేకుండా ఉపయుక్తంగా తీర్చిదిద్దడం జరుగుతోంది.శతాబ్ది వేడుకలకు చేరువవుతున్న వేళ అంతర్జాతీయ వసతులతో క్రీడా సదుపాయాల కల్పన జరుపుతున్నాము. దీనిపై అనవసర రాద్ధాంతం చేయడం సరికాదు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి ఉపయోగపడే కార్యక్రమాలకు అందరూ సహకారం అందించాలి.

ఆచార్య కె.శ్రీనివాస రావు, డీన్ ఇంజనీరింగ్ వర్క్స్, ఏయూ

వర్సిటీ పరిక్షణకు ఉపయోగిస్తాము..ప్రస్తుతం మట్టిని మైదానాలను మరింత అభివృద్ధి చేయడానికి వినియోగిస్తాము. అదే విధంగా ఎంతో విలువైన రాయిని వర్సిటీ భవనాల నిర్మాణంలో, భూముల పరిరక్షణకు ప్రహారీ గోడల నిర్మాణానికి ఉపయోగిస్తాము. దాతలు వర్సిటీకి ఉపయుక్తంగా నిలచే సహాయాన్ని అందిస్తున్నారు.హాస్టల్స్ చుట్టూ రక్షణ గోడలను ఈ రాయితో పటిష్టంగా నిర్మించడం సాధ్యపడుతోంది. దీనిని వక్రీకరించడం, ప్రజలు తప్పుదోవ పట్టించే విధంగా ఏయూ గురించి మాట్లాడటం మానుకోవాలి